సంస్థాపకులు
కీ॥శే॥ వి. వి. రాఘవయ్య

మేనేజింగ్ ఎడిటర్
శ్రీమతి వి. లీలావతి
రాఘవయ్య

జూన్ 1981

సంపుటి 19 విషయసూచిక సంచిక 5

ఈ నెల నవలానుబంధం

చీమ మనుషులు

రచన : కె. చిరంజీవి

ముఖచిత్రం : రాజ్యలక్ష్మి

జ్యోతి, 1-8-4/1/1 చిక్కడపల్లి, హైదరాబాదు 500 020
సంవత్సర చందా (ప్రత్యేక సంచికతో సహా) రు. 50



ఆరోగ్యం, మజా, జోరూ తోడు జోడుగా!

బోర్న్‌విటా తీసుకోండి...మనస్సులో ఉల్లాసం మరియు ముఖములో సంతోషపు వెలుగులు నింపుకోండి. మీ కుటుంబానికి రుచికరమైన బోర్న్‌విటా యివ్వండి. బోర్న్‌విటాలో ప్రకృతిలోని మంచి లక్షణాలుగల కోకో, మాల్ట్ పాలు, పంచదార సమృద్ధిగా వున్నాయి. దీన్ని తయారు చేసింది, 100 సంవత్సరాలకు పైగా ఆరోగ్య పానీయాలు తయారు చేయడంలో ప్రత్యేకత గణించిన క్యాడ్‌బరీవారు.



ఇప్పుడు!
ఎంతో పొదుపు
పూర్తిగా ఒక రూపాయి పొదుపు
రీఫిల్ ప్యాక్ కొన్నప్పుడు

క్యాడ్‌బరీస్
బోర్న్‌విటా

దీన్లోని మంచి లక్షణాలన్నీ మీకోసం

OBM 6450 TL

JUNE '81

కొన్ని సరదాలూ కాలక్షేపాలూ


తొలిమాట

రాష్ట్రం మొత్తంమీద హాట్‌హాట్‌గా వాతావరణం ప్రాణాలు తీస్తోంది. దీనికి తోడు రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాలు జరిపింది. కొంత కాలందేవం అయింది ప్రభుత్వం పాలిస్తున్నట్టు మనకీ, మనల్ని పాలిస్తున్నట్టు ప్రభుత్వానికీ గుర్తొచ్చే సమయం-"చిలక పలుకులు పలికే శాసనసభ్యులు రాజకీయ నాయకులు" అనీ—బానే గడిచింది.

తెలుగు మహాసభలనే ధన వ్యయ సరదాలు ఈసారి కౌలాలంపూర్‌లో తీర్చుకున్నామని మీకు తెలుసు. ఎప్పుడూ వేదికలమీద చూసేవారిని సుదూరంగా తీసికెళ్ళారు మలేషియాకి-కారణాంతరాలవల్ల మద్రాస్‌లో చిక్కడిపోయిన కళాకారులు ఎలాగో తిరిగొచ్చారు! ఇక్కడికీ వారిలో కొందర్ని అమెరికా పంపుతామని ప్రభుత్వం బుజ్జగిస్తోంది. హైదరాబాద్‌లోనే ఆ పండగలు ఏర్పాటు చేస్తే కొంచెం ఖర్చు కలిసిరాదూ? పైగా ఎందరో నూతన కళాకారులకి ఓ అవకాశం వస్తుందిగదా ఇక్కడే ఏర్పాటు చేస్తే. ఈ గడిచిన గాళీ అవకతవక పండగల లెక్కపత్రాలు మనం అడగం-మనం మంచి తెలుగువాళ్ళం-చప్పట్లు చరుస్తాం అదేదో జన్మహక్కయినట్టు-ఏ సభ అయినా సరే!

❊ ❊ ❊ ❊

లోపల పేజీల్లో మంచి కథలతోబాటు మీరెదురుచూసే యండమూరి కనిపిస్తారు.



దాస్‌బాబుగారి 'జపాన్ దర్శనం' చదువుతున్నంతసేపూ మేము జపాన్‌లో ఉన్నట్లుగానే ఫీల్ అయ్యాము అంటే ఏమాత్రం అతిశయోక్తి కాదు. ప్రతి విషయం కళ్ళకు కట్టినట్లుగా విపులీకరించారు. వి. రాజారామమోహనరావుగారి "జీవనస్పర్శ" హైలైట్ అని చెప్పటానికి వెనుకాడము. నిజంగా ఓవ్యక్తిమీద ఉన్నతమైన అభిప్రాయం పెట్టుకొన్నప్పుడు—ఆ వ్యక్తి ఎంతో నీచమైన ఆలోచనలతో ఉన్నాడని తెలిస్తే వాళ్ళపట్ల మనకు అనువణువునా అసహ్యం, జుగుప్స ఏర్పడుతుందని సత్యం ఎంతో చక్కగా విపులీకరించారు—

యస్. పురుషోత్తమ్‌దాసు.
పాలకొల్లు

దాస్‌బాబుగారి "జపాన్ దర్శనం" కళ్ళకు కట్టినట్లుగా ఉంది. చక్కటి అంశాన్ని అందించిన మీకు, ఆయనకు నా ధన్యవాదాలు. "జ్యోతి" కథల పోటీలో ప్రత్యేక బహుమతి పొందిన రెండు కథలు బాగున్నాయి.

కె. వి. జి. ప్రభాకర్.
విజయనగరం

'ఏప్రిల్' సంచికలో ప్రత్యేక బహుమతి పొందినకథ "ఐలవ్‌యూ" జాలితో ప్రేమించినట్లు నటించే వాళ్ళకు ఓ చక్కని సందేశం అందజేసింది. నవలాను బంధం "పొంగేటి సంద్రాన"—తెలిసీ, తెలియని మనస్సులో, వచ్చీరాని వయస్సులో ఎదుటి వారి మనస్సు తెలుసుకోకుండా ప్రేమలో పడి భవిష్యత్తును బజారుపాలు చేసుకొని, జీవితంలో ప్రకాశించలేని ప్రకాశంలాంటి వాళ్ళకు ఓ విమర్శనాత్మకమైన సందేశం! రచయిత పి. శ్రీనివాసశాస్త్రిగారికి నాహృదయ పూర్వకమైన అభినందనలు తెలియ జేస్తున్నాను.

బి. మల్లి
చింతలపూడి


మే జ్యోతి ముఖచిత్రం బాగుంది. మల్లాదిగారి 'భయంకర సంఘటన' బాగుంది' 'సౌభాగ్యలత' సీరియల్ ఇంటరెస్టింగానేఉంది. యండమూరిగారిసీరియల్ కొరకు ఎదురు చూస్తున్నాం.

అప్పన రజనీ. సుధ
వాల్తేరు

ప్రత్యేక బహుమతి పొందిన వి. రాజా రామమోహనరావుగారి 'జీవనస్పర్శ' బాగుంది. మన జీవితములో నాగరిక మనుగడ అతివేగంగా పరుగెడుతున్న ఈ కాలంలో నేటి మానవుడి పతనస్థాయి, నైతిక విలువలస్థాయిని చూసి చూడకున్నట్టుగా ఉంటున్నాడు. సావిత్రికి కడుపు నిండినదన్న విషయాన్ని గుర్తుంచుకున్న కర్తను (గుడ్డివాణ్ణి) వదిలి గతాన్ని

మరచి పోతుంది. ఇలాంటి కథలు మునుపు ఎన్నో వచ్చినా నేటికీ ఈ కథ వెరైటీ. ప్రచురించిన మీకు (రచయిత వి.రా.రా మోహనరావుగారికి అభినందనలు)

ఇకపోతే, దాస్ బాబుగారి "జపాన్ దర్శనం" అత్యంత ఆసక్తి దాయకంగా వున్న వ్యాసం. దాస్ బాబుగారు రామాయణాన్ని మూడుముక్కలో చెప్పినట్టు క్లుప్తంగా వివరించారు. అయినా అసంపూర్తిగా రాసారనే అనుకుంటున్నాను.



ఇటీవల 'కళాభారతి' ఆధ్వర్యంలో రచయిత శ్రీ పాలగుమ్మి పద్మరాజుకి సన్మానం జరిగింది. ప్రముఖ దర్శకులు శ్రీ దాసరి నారాయణరావు అధ్యక్షతన శ్రీ పద్మరాజుని సత్కరించారు. శ్రీ ఐ.జె. రావు ప్రసంగించారు. శ్రీ ఎమ్. ఎన్. రామమోహనరావు. శ్రీ ఆర్. ఆర్. నాధం, శ్రీ రమణయ్య రాజా పద్మరాజు గారిని సత్కరించారు. అనంతరం శ్రీ పద్మరాజు సభకి కృతజ్ఞతలు తెలిపారు. ముళ్ళపూడి మురళీకృష్ణ వీణాకచేరితో సభ ముగిసింది.

ఇలాంటి క్రొత్తక్రొత్త శీర్షికలను ముందు ముందు ప్రవేశపెట్టగలరని ఆశిస్తున్నాను.

కందికట్టు శ్రీధరి
దుక్కిపాటి నాగమణి

'మే' జ్యోతిలో చేతవెన్నముద్ద (వాకాటి) 'మెగువారా'ను గురించి వ్రాసిన వ్యాసంచాలా ఉద్రేక పూరితంగా వుంది.

టి. వరాలబాబు
గెద్దనాపల్లి

సభలు సమావేశాలు

భారత స్త్రీ హోదాపై సదస్సు

సామాజిక శాస్త్ర పరిశోధనా సంస్థ దక్షిణ ప్రాంత శాఖ, ఉస్మానియా విశ్వ విద్యాలయంలోని వయోజన విద్యా కేంద్రం, ఉస్మానియా రాజకీయ శాస్త్ర సామాజికవిభాగాల సహకారంతో హైద్రాబాద్‌లోని మహిళాభ్యుదయసంస్థ "భారత స్త్రీ హోదా-కొన్ని సమస్యలు, రానున్న పరిణామాలు" అనే అంశంపై సదస్సు జరిపింది. పలువురు ప్రముఖులు ఈ సదస్సులో పాల్గొన్నారు.

సామాజిక శాస్త్ర పరిశోధనా సంస్థ దక్షిణ ప్రాంత డిప్యూటీ డైరెక్టర్ శ్రీ పి. సత్యనారాయణ స్వాగతం పలికారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీమతి కె. అమరేశ్వరిగారు సదస్సుని ప్రారంభిస్తూ వరకట్నాన్ని రూపుమాపే కృషిలో యువతులు అవసరమైతే అవివాహితులుగా వుండడానికైనా వెనుదీయకూడదని అన్నారు.

అధ్యక్షోపన్యాసంలో శ్రీ నార్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాజ్యాంగాలలో వున్న సమానహక్కులని అమలులోకి తెచ్చుకోవాలని చెప్పారు. ప్రేమలేని పెళ్ళికన్న విడాకులే మేలని స్పష్టీకరించారు. సామాజిక అసమానత్వం పోతేగాని రాజకీయ సమానత్వం రాదనే డా. అంబేద్కర్ సూక్తిని గుర్తుచేశారు.

ఈ మొదటి సదస్సుకు వచ్చినవారికి ఎఫ్. డి. వకీల్ కృతజ్ఞతలు తెలిపారు.

రెండవ సమావేశంలో శ్రీ ఎం. వి. రామ్మూర్తి మాట్లాడుతూ స్త్రీల పరమైన చట్టాలలో విశ్వ మానవ హక్కులు ప్రాతిపదికగల ఒకే శాసనం అవసరం అన్నారు. సంఘపేరుతో స్త్రీలు ఎదుర్కొనే చిక్కులని వివరిస్తూ, సంఘసేవలో పేరుప్రఖ్యాతులను ఆశించరాదని చెప్పారు శ్రీమతి మల్లాది వెంకటసుబ్బమ్మ. శ్రీమతి వి. కోమల కొందరు రచయిత్రులలో అశాస్త్రీయ దృక్పథం ఏ విధంగా అపకారం చేస్తాయో వివరించారు. శ్రీమతి వినోద తమ ప్రసంగంలో రవీంద్రనాథ్‌టాగూర్ తన గ్రంథంలో స్వేచ్ఛను గురించి స్త్రీ భయపడుతుందని రాయడం శోచనీయమన్నారు డా॥ రమ, డా॥ హరిగోపాల్. డా॥ సరస్వతీరావు డా॥ మురళీమోహన్, వి. శోభ, డా॥ శివలింగప్రసాద్, ఐలయ్య ప్రసంగించారు. విద్యాశాఖ అధిపతి శ్రీ ఈశ్వరరెడ్డి తుదిపలుకులతో, వాసిరెడ్డి కాశీరత్నం వందన సమర్పణతో సదస్సు ముగిసింది.

పెట్టుబడే - లాభమూ

— కంఠంనేని రాధాకృష్ణమూర్తి

"పెట్టుబడిని ప్రేమించమన్నా!" అన్నాడు కొండస్వామి.

కొండస్వామి ఎవరని అడక్కండి, ఆయన సిద్ధాంత మేమిటన్నది అడగండి చెబుతాను.

మీ నాన్నో, మా నాన్న మనకింత డబ్బు సంపాదించి పెట్టి పోయాడనుకోండి. అప్పుడా డబ్బును మదుపుగా పెట్టి మనం మరింత డబ్బును సంపాదించ వచ్చు. అందుకు మనకు బ్రెయిన్ అవసరంలేదు. శ్రమ పడాల్సిన పనిలేదు. కావాల్సిందల్లా డబ్బు మాత్రమే. ఆ డబ్బే యీ బ్రెయినునూ, ఈ శ్రమనూ ఇత్యాదుల్లాంటి వాటిని కొని, ఖర్చు పెడుతుంది. మన పనల్లా ఆ వచ్చే డబ్బును జమ చేస్తూ పోతుండటం. పైగా యీ తమాషాను చేస్తూ, చూస్తూ మీకు మీరు ఆనందిస్తూనూ వుండొచ్చు. ఇదీ కొండస్వామి సిద్ధాంతం. ఉదాహరణకు మీరు సినిమా తీయొచ్చు. తీసి, ప్రేక్షకుల అభిరుచుల్ని పొల్యూట్ చెయ్యొచ్చు. చేసి, వాళ్ళ అభిరుచుల కనుగుణంగానే సినిమా తీస్తున్నామంటూ దబాయించ వచ్చు. ఎంత వినోదంగా వుంటుందీ ఆట! మనకు నష్టమనేదేమీ లేదు, అంతా లాభమే. డబ్బుకి డబ్బులూ వస్తుంటాయి, ఆనందానికి ఆనందాన్నీ జుర్రుకోవచ్చు. అట్లాగే మీరో పత్రిక పెట్టవచ్చు. పెట్టి, మేధావి వర్గంగా అనుకోబడే రచయితల చేత నానా బఫూన్ చేష్టలూ చేయించవచ్చు-వాళ్ళ రచనల్లోనూ, వాస్తవ జీవితంలోనూ కూడా. పేరుకు పేరూ వస్తుంది, వాళ్ళను వెర్రి వెంగళాయిల్ని చేస్తున్నందుకు మీ ఇన్ఫీరియర్ 'ఇగో'కి సంతృప్తీ లభిస్తుంది. ఇట్లా ఏ రంగంలోనైనా సరే మీకు లాభమే ఎదురవుతుంది. ఎంత బాగుందండీ యీ ఆట! అందుకే గావును అంతా కొండస్వామి సిద్ధాంతాల కెగబడుతుంటారు, డబ్బులే వుండవుగాని....

డబ్బులున్న వాళ్ళల్లో తురంగారావు ఒకడు, అతనికో బట్టల షాపుంది. ఆ షాపు కౌంటర్ వద్ద కూర్చునే మనిషి తురంగరావే. అక్కడ అతను తప్ప మరొకళ్ళు కూర్చోరు సామాన్యంగా. చాకుల్లాంటి కుర్రాళ్ళిద్దరూ, చురుకైన మరో కుర్రదీ అక్కడి సేల్స్ వ్యవహారాలు చూస్తుంటారు. కుర్ర వాళ్ళిద్దరూ చీరల సెక్షన్ చూస్తుంటే, కుర్రదేమో షర్టింగ్, సూటింగుల సెక్షన్లని చూస్తుంది. దీన్ని బట్టి తురంగరావు తెలివిని ఊహించుకోవచ్చు....

ఆ కుర్రదాని పేరు వనజ.

వనజ పొడుగ్గా వుంటుంది. కాస్త సన్న మనిపించినా పమిట మాత్రం..........

ఆమె ముక్కు పొడుగ్గా రామచిలకలా చివర వంపు తిరిగి వుంటుంది వుటాలు కొంచెంగా కట్ అవుతూ. ఆమె కళ్ళు మామూలుగా వుంటాయి పెద్ద ఆకర్షణేమీ లేకుండా.

అట్లాంటి ఆమె సేల్స్‌గాళ్‌గా చేరాల్సి వచ్చింది కుటుంబ పరిస్థితులు కారణంగా. తండ్రీ, తల్లీ, ఇద్దరు చెల్లెళ్ళూ, ఒక తమ్ము

ణ్ణి పోషించాలామె. వాళ్ళ చదువుల్తోపాటు అంత పెద్ద పరివారంతో. ఆ మాత్రం సంపాదనతో ఆమె చేయి నోటి వద్దకు పోవటమే గగనంగా వుండేది. అట్లాంటిది ఆమెను ఉత్సాహంగా వుండమన్నా, వచ్చే పోయే వారితో నవ్వుతూ వ్యవహరించమన్నా అది కొంత కఠినమైన ఉత్తర్వు క్రిందనే వస్తుంది. కాని వ్యాపార, వ్యవహారాల్లో యిట్లాంటి మానవతా సూత్రాలకి స్థానం లేదు.

షాపులో చేరిన కొత్తలో ఆమె కొంత డల్‌గా వుండేది. కస్టమర్స్‌తో టిమిడ్‌గా మాట్లాడేది. ఇది చూసి తురంగరావు ఒకసారి ఆమెను హెచ్చరించాడు.

"చూడమ్మాయ్, నువ్వట్లా వుంటే కుదరదు. కాస్త ఉత్సాహంగా వుండాలి. నీకు యిష్టమున్నా లేకపోయినా కస్టమర్స్‌తో నవ్వుతూ మాట్లాడుతుండు. అలా కుదరదంటావా నేను మరొకళ్ళను చూసుకోవాల్సి వుంటుంది."

అది విని గుటక మింగింది వనజ. మర్నాటి నుంచీ నవ్వుతూ వుండటానికి ప్రయత్నించింది, ఇంటి పరిస్థితుల్ని అబ్లివియన్‌లోకి నెట్టుకుంటూ....

కనకరాజు అనీ ఆ టవున్లో ఒక 'డాన్ జువాన్' వుంటున్నాడు. అతనికి కొంత ఆస్తి, కొందరు అనుచరులు, కొండంత పెడ్డకీర్తి వున్నాయి. వీటన్నింటినీ మించి స్త్రీ వ్యసనం వుంది. సామాన్యంగా కోరుకున్న ఆడదాన్ని ఏ ప్రయత్నం ద్వారనైనాగాని పొందే దాకా నిద్రపోడు. మనిషి కూడా ఆడవాళ్ళకు అనంగీకారంగా ఏమీ వుండడు అట్లాంటి కనకరాజు దృష్టి ఓ శుభముహూర్తాన వనజ మీద పడింది.

ఆ రోజు అతను తనకు షర్టుపీసు తీసుకుందామని షాపులోకి ప్రవేశించాడు. ఆ తాను, ఈ తానూ కెలికించాక ఆఖరికి పువ్వుల డిజైను గల ఒక గుడ్డను చూపిస్తూ యథాలాపంగా అన్నాడతను.

"ఈ షర్టింగ్ నాకెట్లా వుంటుందంటారు?"

"బ్యూటిఫుల్!" యాంత్రికంగా అన్నది తను.

ఆ ఒక్క మాట తన జీవితంలో ఎంత పెద్ద మలుపుకు దారితీయబోతోందో ఆమె ఎరుగదు. 'బ్యూటిఫుల్!'-ఆ పదం ఆ రాత్రల్లా కనకరాజును హాంట్ చేసింది. అతని పట్ల ఆ మాత్రం కాంప్లిమెంటరీగా అంతకుమునుపు ఎవరూ అని ఉండలేదని కాదు. అన్నారు కొందరు స్త్రీలు. అయితే అందులో తనపట్ల భయమూ, తత్సంబంధితమైన కృత్రిమత మాత్రమే కనిపించాయతనికి. కాని ఇవాళ ఈ యువతి ఎంత సహజంగా అన్నది! (ఒక డ్యూటీఫుల్ డేమ్‌గా మాత్రమే ఆమె ఆ పదాన్ని వాడిందన్నది అతనికి పొరపాటునైనా తట్టలేదు) నిజానికి వనజ పెద్దగా అందమైనది కాదు. కాని ఆమెలోని ఏ లక్షణమో కనకరాజులో వ్యామోహాన్ని రేపింది. బహుశా అంతకుముందు అతనికి తటస్థపడ్డ చాలా మంది ఆడవాళ్ళలో కనిపించని నిర్మాల్యమేమో ఆమెలో అతనికి కనిపించి ఉండొచ్చు....

రెండు మూడు రోజుల తర్వాత కనకరాజు మళ్ళీ తురంగరావు షాపుకు వెళ్ళాడు.

"హల్లో స్వీటీ, బాగున్నావా?" అన్నాడు.

అతని సంబోధన శృతి మించిందని అర్థం చేసుకుంది వనజ.

"నా పేరు స్వీటీ కాదు" అన్నది కోపంగా.

"స్వీటీ కాకపోతే బ్యూటీ!" నవ్వాడు కనకరాజు.

"మర్యాదగా మాట్లాడండి."

"మర్యాదగా కాక నేనేమన్నా అమర్యాదగా మాట్లాడుతున్నానా? ఏమండీ ప్రొప్రయిటరుగారూ మీరే చెప్పండి, ఈమె ఇట్లా మాట్లాడుతుందేమిటి?"

తురంగారావు కొంచెం ఇవతలకు వచ్చాడు.



వనజా, ఏమిటా దుడుకుతనం! కస్ట
మర్సుతో మాట్లాడే తీరు అదేనా...సారీ

సార్, మీకేం కావాలో చెప్పండి...."
"మొన్న ఈమె సెలక్టు చేసి పెట్టిన

జ్యోతి

పర్టు చాలా బాగుందన్నారండీ నా మిత్రు లు. అందుకని ఈమె సెలక్షన్‌లో మరో ముక్క తీసుకుందామని వచ్చాను. ఈమే మో యిట్లా మాట్లాడుతోంది...."

"లేదు లేదు, అదేమీ పట్టించుకోకండి," తురంగారావు అన్నాడు. "బట్టల విషయం లో ఈమెకు చాలా మంచి టేస్టుంది. చూపిం చు వనజా యీ సార్‌కేం కావాలో...."

నిస్పృహాయంగా వనజ ఒక్కో తానునీ అత నికి చూపించ సాగింది.

ఎనభై రూపాయలు గిరాకీ చేసిపోయా డు కనకరాజు.

"మొత్తక్షణ అతనికి నేనేమీ సెలెక్టు చేసి పెట్టలేదండీ," అతనువెళ్ళి పోయాక తురంగా రావుతో అన్నదామె.

"ఆ సంగతి నాకు తెల్సు వనజా," తురంగరావు అన్నాడు. "మేము సేల్స్‌గర ల్స్‌ని ఎందుకు పెట్టుకుంటామంటావు? వాస్తవం చెప్పాలంటే కస్టమర్స్‌ని ఆక ర్షించటానికీ, తద్వారా వ్యాపారం వృద్ధి చెందించుకోవటానికీ—"

"కాని అతను చూడండి, ఎట్లా మాట్లాడు తున్నాడో నాతో...."

"ఏమంత అసభ్యంగా మాట్లాడాడని వనజా, నీకు నీవు అనవసరంగా భుజాలు తడుముకుంటున్నావుగానీ!?"

"అది కాదండీ," కళ్ళ నీళ్ళ పర్యంత మవుతూ అన్నది వనజ. "ఈ చనువుని పుర స్కరించుకుని అతను బజారులో ఏమన్నా అసభ్యంగా ప్రవర్తించితే...."

"అది నీ వ్యక్తిగత విషయం," నిష్క ర్షగా చెప్పాడు తురంగరావు. "ఇక్కడ ఈ షాపులో వున్నంతలో నీపట్ల ఎవరన్నా అసభ్యంగానో, అనాగరికంగానో ప్రవర్తిస్తే అందుకు పూచీ నేను తీసుకుంటాను. బయటి వ్యవహారాలు నాకనవసరం. ఇది నాకు వ్యాపారమూ, నీకు ఉద్యోగమూ. ఇక్కడ మన ఇష్టా ఇష్టాలకీ, వ్యక్తిగత బలహీన లకీ తావు లేదు. యాంత్రికంగా మన పనుల్ని మనం చేసుకుపోవాలి."

ఆ రాత్రి ఇంట్లో అంతా నిద్రపోయాక దుప్పటి ముసుగులో కుళ్ళి కుళ్ళి ఏడ్చింది వనజ. తన నిస్సహాయత్వానికీ, ఆర్థిక అస మర్థతకీ ఆమెకు చాలా చాలా కోపం మొచ్చింది. ఆ కోపంతో కాసేపు ఉద్యో గాన్ని వదిలేసు కుందామనుకుంది కూడా. కాని అది ఆమె చేతుల్లో లేదు. ఆమే పరిస్థి తుల చేతుల్లో వుంది....

ఆ తర్వాత కనకరాజు తరచుగా ఆ షాపుకి వస్తూ, పోతుండటం సాగించాడు. మిత్రులకు బట్టలు సెలక్షన్ చేసి పెట్టాలనే నెపంతోనో లేక తనే బట్టలు కొనాలనే కారణంతోనో, ఈ రకంగా—

ఒక్కో రోజు కనకరాజు తిన్నగా చీరల సెక్షన్ వేపు పోయేవాడు.

"కొంచెం ఆమెను పిలుస్తారా?" వనజ వేపు చూపించుతూ అనేవాడు.

"ఆయనకేవో కావాలంట చూపించు వనజా!" అంటాడు తురంగరావు.

వనజ ఆవేపు నడుస్తుంది.

"ఈ చీర మా ఆవిడకు నూటవుతుందం టారా?"

మీ ఆవిడెట్లా ఉంటుందో నాకు తెలి యదు"

"మీలాగే ఉంటుంది. కాకపోతే కొంచెం రంగు తక్కువ"

కాస్త ఖరీదైన రకాల్లో ఒక చీరను చూపుతుంది వనజ.

"బహుశా ఇది బాగుండొచ్చు" అం టుంది.

(తురంగరావు ఆమెకలా ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాడు, డర్టీ జాబ్!!)

"మీకు నచ్చిందంటారా?" అంటాడతను.


"మహాబాగా! ఎందుకంటే ఈ బోర్డర్ చూడండి...."

"అయితే ప్యాక్ చేసెయ్యండి"

"మరి దీనిమీదకు మ్యాచింగ్ బ్లవుజ్ పీస్ తీసుకోరూ?"

"ష్యూర్, ష్యూర్-"

వగైరా వగైరా....



పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్

ఇప్పుడు
20 గ్రాం. 40 గ్రాముల
రెండు నాజూకయిన
ట్యూబ్‌లలో పాండ్స్
వ్యానిషింగ్ క్రీమ్ *

బయటకు సన్నగా కనిపిస్తే లోపల తక్కువ క్రీమ్ వున్నట్లు అర్థంకాదు. 70 గ్రాం. 40 గ్రాం. 20 గ్రాం సైజ్‌లలో జాడీలు వస్తున్నాయి. అందమైన అట్టపెట్టెలో వస్తున్న ఈ జాడీలు విరగవు మరియు తేలికయినవి.

మీ చర్మాన్ని ఎప్పుడు మృదువుగానూ, సున్నగానూ, తాజాగాను వుంచేటట్లు పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్ అందించే వాగ్దానం. అది ఎప్పుడు కాపాడుతున్నది.



* కొన్ని ప్రదేశాలలో మాత్రమే లభిస్తుంది.

పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్

HTM-PIL-2474

"హాస్య కథల పోటీ"

"జ్యోతి హాస్య కథల పోటీ కి మాకు కథలు చేరవలసిన ఆఖరు తేదీ 'జూన్ 15' వరకు పొడిగించాము.

-జ్యోతి

ఒక్కోసారి వనజకు సందేహ మొచ్చేది, నిజంగా అవసరమయ్యే అతనా బట్టల్ని తీసుకుంటున్నాడా అని. కాని ఆమెకు అనవసరం. ఆమె షాపు వ్యాపారం వృద్ధి చెందటానికి సహకరించటం—ఫలితంగా అయిదో పదో జీతం పెంచబడుతుంది.

(అయిదో పదో! బా.......ఎంత పెద్ద మొత్తముండీ! అర్థుకామె కష్టపడుతోందో నష్టపడుతోందో ఏమైనా ఉందా? ఉంది ఉంది. చూడండి ముందు ముందు....)

కనకరాజు వచ్చినప్పుడల్లా షాపులోని మిగతా కుర్రవాళ్ళు తనవేపు అదోలా చూడటమూ, కళ్ళతో తమలో తాము సైగలు చేసుకోవటమూ వనజ గమనించక పోలేదు. కాని ఆమె చేయగలిగింది ఏమీ లేదు. అలాగే మొహంమీదికి నవ్వును పులుముకుని తన ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తిస్తుండేది. ఆమె ఇబ్బంది అలా ఉంటే తురంగరావేమో సంతోషాన్ని ఫీలవుతుండేవాడు. సేల్స్‌గాళ్‌ని పెట్టుకున్నందుకు ఫలితం దక్కుతోంది గదాని.

వనజకు కొన్ని మంచి అలవాట్లున్నాయి. అట్లాంటివాటిల్లో ఒకటి-ఆదివారాలు సాయంసమయాల్లో కాసేపు గార్డెన్‌కు పోయి ఓ మూల కూర్చుని చీకటి పడేదాకా కాలక్షేపం చేసి రావటం. సాధారణంగా అట్లాంటి సమయాల్లో మనుష్యులు కాస్త ఉల్లాసంగా ఉంటుంటారు. కాని వనజకా అవకాశం లేదు. తన భవిష్య జీవితం ఏతకంగా గడవబోతోందా అన్నది బేరీజు వేసుకో ప్రయత్నిస్తుందామె అట్లాంటప్పుడు....ఒరోజు అలాంటి సమయంలో ఆ బాపతు పరధ్యానంలో ఉన్నప్పుడు దగ్గరలో స్కూటర్ ఆగిన చప్పుడు వినిపించిందామెకు.

"హల్లో!"

ఎదురుగా కనకరాజు.

క్రీమ్‌గా.

"మీరిలా ఆదివారాలు ఇక్కడకు వస్తుంటారని నాకు నిన్ననే తెలిసిందండీ," ఆమెకు దగ్గరలో కూర్చుంటూ అన్నాడు.

గజగజమని వణికిందామె. కాని బయట పడలేదు.

సంభాషణ ప్రారంభించాడు కనకరాజు.

ఆ తర్వాత రెగ్యులర్‌గా అతడామెను అక్కడ కలవటం మొదలెట్టాడు. మొదట్లో ఆమె ఇబ్బందిగానూ అసహనంగానూ ఫీలయింది గాని తర్వా తర్వాత ఇంటరెస్టింగానే అనిపించిందామెకు. ఎడారిమీద నీటి జల్లు!

ఒకరోజు అతనామెకు ఒక ప్యాకెట్టును బహూకరించబోయాడు.

"ఏమిటది?"

"నువ్వే చూడు!"

(చాలా త్వరలోనే అతనామెను 'నువ్వు'

అనటం మొదలెట్టాడు.)

విప్పదీసి చూసిందామె. అంతకుముందు తమ షాపులో కొన్న ఖరీదైన చీర! ప్లస్ మ్యాచింగ్ బ్లవుజు. ఒక్క క్షణం ఆమె మనసు పురివిప్పి నాట్యం చేయబోయింది. ఆ వెంటనే కృంగిపోయిందామె.

"క్షమించండి, ఇట్లాంటివి నేను తీసుకోను"

"ఎందుకని?"

"నా జీతం ఎంతని? ఇంత ఖరీదైనవి నేను కొనగలనని మేన్టేన్ చేయగలనని జనం అనుకోగలరంటారా??"

"సారీ వనజా, నేనవేమీ ఆలోచించలేదు. నిజానికి నేనీచీర కొన్నది నా భార్య కోసమనీ కాదు, నాకు భార్య ఉండీ కాదు. నీకోసమే కొన్నాను. నువు దీన్ని స్వీకరించలేకపోవటం నా దురదృష్టం. త్వరలోనే నీ పరిస్థితులు మారతాయని ఆశిస్తున్నాను.

కదిలిపోయిందామె ఆ రోజు మానసికంగా.

ఆ మరు ఆదివారం అతనామెకో వుంగరాన్ని ప్రెజెంట్ చేసాడు. ఆమె తిరస్కరించబోయింది గాని కుదర లేదు. ఉంగరాన్ని స్వీకరించక తప్పలేదామెకు.

అందరూ కాదుగాని, ఇరుకు పరిస్థితుల గుప్పిళ్ళలో చిక్కుకున్న ఆడవాళ్ళుచాలా మంది పైనవు ముద్దలాంటి వాళ్ళు. వాళ్ళను కరగించి మనకే షేపులో కావాలంటే ఆ షేపులోకి మల్చుకో వచ్చు. ఈ సంగతి కనకరాజుకు బాగా తెలుసు. అతనా విద్యలో బాగా ఆరితేరన వాడు. ఎవరితో ఎలా డీల్ చేయాలో వాళ్ళతో సరిగ్గా అట్లాగే డీల్ చేస్తాడు.

వనజా, వనజా! మరి నువ్వు?

ఆమె చాలా అమాయకురాలు, కాక బలహీనురాలు. కనకరాజు గురించి అంతా అట్లా అంటారేమిటి? అంతటి రౌడీ కావా లంటే తనను బజారులో అల్లరి పెట్టి ఏమి చేయాలనుకుంటే అది చేయలేడా యింతకు ముందు కొందరని చేసినట్లు!? మరి తనతో అంత సాఫ్‌గా ప్రవర్తిస్తున్నాడు?? పరివర్తన చెందాడేమో. జీవితంలో యిక సెటిల్ కాదల్చుకున్నాడు గావును. అందుకు తనను ఎన్నుకుని వుంటాడు....

(తెలుగు సాహిత్యమా, తెలుగు కన్నెలమీద నీ ప్రభావానికి ఏమని పొడగవలె నిన్ను??!)

ఆ తర్వాత మామూలే. సినిమాలు, సినిమాలు—అతనితో ఆమె—ఆమె వెంట అతను—చిత్రకారైలో కుక్కలు— ఏ మూలో, ఎక్కడో, ఎప్పుడో — శరీరాల దేముంది, ఎవరెడీ బ్యాటరీలు—ఎన్నాళ్ళని ఆమె మాత్రం ప్రకృతి నెదిరించి బ్రతకగలదు—డింగ్—డింగ్—డింగ్.

ఫలితం?

విత్తు మొలిచింది. జూనియర్ కనకరాజు ఆమె కడుపులో రూపు దిద్దుకుంటున్నాడు. అక్కణ్ణించీ ప్రారంభమైంది అసలు గొడవంతా—

ఆమె కాస్త ఆలస్యంగా గ్రహించింది. గ్రహించాక అతనితో చెప్పింది. మొదట్లో అతను వినీ విననట్లు చేసాడు. వినక తప్పదని తెలిసాక ఎంత దుర్మార్గంగా అన్నాడని!

"నీ కడుపులో వున్నది నా అంశేనని రుజువేమిటి? నీకు నా ఒక్కడితోనే సంబంధమున్నదని నమ్మకమేమిటి?? నా దగ్గర నాటకాలేయకు...."

(దేముడు లేడండీ. ఉంటే అప్పటి కప్పుడు భూమి బ్రద్దలై అతణ్ణి అక్కడికక్కడ పాతిపెట్టేసి ఉండును....)

జ్యోతి

ఆ తర్వాత కనకరాజెవరో, ఆమె ఎవ్వరో! కనకరాజు ఆమెకసలు అందకుండా పోయాడు....

వనజా—మరి నువ్వేమిచేయదల్చుకున్నా వమ్మా??

ఏం చేస్తుంది?

తురంగరావును కల్సి-ఇంటివద్ద-అంతా చెప్పుకుని-భోరుమని ఏడ్చి....

ఏడిస్తే ఎవడికి జాలి?!

"చూడు వనజా," తురంగరావ్ సెడ్! "నిన్నేదో షాపులో అందరితో నవ్వుతూ ఉండమన్నానేగాని ఆ నవ్వు నలా బజార్లో కంటిన్యూ చేయమనీ, ఆ తర్వాత ఇంకా ఇంకా చేతల్దాకా పొమ్మనీ నేను చెప్పలేదు. ఇది నీ స్వయంకృతాపరాధం. నేను చేయగల్గిందేమీ లేదు. కనకరాజులాంటి గూండాలతో నేను తగాదాలకు దిగలేను...."

(ఆమె ఏమన్నా మనిషా లేక మెషీనా? డ్యూటీలో అయినా గాని ఒకసారి ఒక మనిషితో నవ్వుతూ మాట్లాడినాక తిరిగి బయట ఎక్కడన్నా తటస్థపడితే అతన్తో ఎరగనట్లు ప్రవర్తించటం ఈ సభ్య సమాజంలో ఎలా సాధ్యమవుతుంది?! తురంగరావూ, నీ కూతుళ్ళను ఇళ్ళల్లో దాచుకుంటున్నావు కాబట్టి ఇలా అంటున్నావుగాని వాళ్ళనికూడా ఇట్లాంటి సిట్యుయేషన్స్‌లో పెట్టి చూడు నీ మనస్సుకి ఎంత క్షోభ కలుగుతుందో తెలుస్తుంది!)

అతని సమాధానం వినగానే వనజకు గంగవెర్రు లెత్తాయి. ఎవరిమీదో ఆశ పెట్టుకోవటంవల్ల లాభం లేదని అర్థం చేసుకుంది. ఆదరాబాదరా డాక్టర్ని కలిసింది. ఎబార్షనుకూ సమయం మించిపోయిందట. ఆపరేషనే గతి. ఆపరేషనంటే డబ్బుల్తో పని. మరి డబ్బులు??

యతుడివై పోయినావు కనకరాజా!!

ఈలోపు కడుపు పెరిగి-ముందు ముందుకు ఉరికి-

('భగవంతుడా; కపటమూ, కనటమూ అనే ప్రక్రియల్ని ప్రవేశపెట్టి ఆడటానికి ఎన్ని కష్టాలు తెచ్చిపెట్టావు నా తండ్రీ!)

"నువ్వింక రెస్టు తీసుకోవటం మంచిది వనజా"-తురంగరావు ఉవాచ!

ఇప్పుడతని షాపులో వనజ స్థానంలో కత్తిలాంటి మరో పిల్ల-

ఇప్పుడు వనజ ఏంచెయ్యాలి? ఏ నుయ్యో గొయ్యో చూసుకోవాలా? అలా చేయటానికి చాలా సాహసం కావాలి. తెగింపు కావాలి. జీవితంపట్ల విరక్తి ఉండాలి. ఎవరితోనూ మానసిక అనుబంధాలు ఉండరాదు. ఆమెకి క్వాలిఫికేషన్సు అన్నీ ఉన్నాయా??

ఇక పోతే రెండోది-అవివాహిత తల్లిగా పరిస్థితుల్ని ఎదుర్కోవటం. రాబందులూ గుంటనక్కలతో నిండి ఉన్న ఈ సమాజంలో అదంత తేలికైన విషయం కాదు. అనుక్షణమూ చిత్రహింసల ననుభవించాలి. ఆ చిత్రహింసలు ఏమిటన్నది స్వయంగా అనుభవించినవాళ్ళకే తెలుస్తుందికాని కాగితంమీద రాస్తేను, వేదికలమీద వాగితేను అర్థం కాదు.

ఇంతా చేసి చెప్పవచ్చేదేమిటంటే-

పెట్టుబడి గురించి! పెట్టుబడి అనేది చాలా ఆనందదాయకమైన, సుఖప్రదమైన ఒక వింతయిన ఆట-ఆ ఆటలో మీకన్నీ లాభాలే లాభాలు! అందులో సాటి మనుషుల ధనప్రాణాలనుంచీ వాళ్ళ మానాభిమానాలదాకా మీకు పావులుగా ఉపయోగపడుతుంటాయి. లాభాలు మీకూ, నష్టాలు ఎదుటివాళ్ళకూ. అందుకు చిన్న ఉదాహరణ వనజ! అంతే.... ★

యండమూరి వీరేంద్రనాధ్ అనగానే మానవాతీత శక్తుల గురించి అనేకం గుర్తుకు రావటం-వాటిని గురించి ఆయన్నడగడం విచారకరం....

వీరేంద్రనాధ్ ఏది రచించినా, కథావస్తువుని గురించి నిశితంగా పరిశోధించనిదే ఆయన రాయరు. కొత్తదనం ఆయన మతం-అలాటి రచనల్లో మొట్టమొదటిది "యుగాంతం" ప్రచురించడానికి జ్యోతి సాహసించింది. ఫలితంగా పాఠకుల నుండి విశేషాదరణ లభించింది.

ఆమధ్య ఓ సాయంత్రం జ్యోతి వీరేంద్రనాధ్ ని కలిసింది— ఈసారి జ్యోతి పాఠకుల కోసం—డబ్బు, స్టాక్ ఎక్స్చేంజ్, గోల్డ్ బాండ్లు, మనుషులు, మోసాలు, వాటికింద హరించుపోయే సామాన్యులు—ఇంకా థ్రిల్, విజ్ఞానం, సస్పెన్స్ (కొంచెం రొమేన్స్ కూడా) కలిసి వుండేలా ఒక నవల రాయమని కోరింది జ్యోతి.

అన్నీ కలపగా—అదే మీరెదురుచూసే

"డబ్బు టు ది పవర్ ఆఫ్ డబ్బు"

యండమూరి వీరేంద్రనాధ్ 'డెలిబరేట్' గా అందిస్తున్న ఎక్స్ప్లోజివ్ సీరియల్

పక్క పేజీలో చూడండి....

"స్వామీ! ఉద్వృతంతే మనదగ్గిర నాలుగు వర్హాలున్నాయి. రామాపురంలో ఒక భోజనం ఖరీదే వరహా. ఈ లెక్కన మనకి రెండుపూటల భోజనం-ఆ తరువాత ఉపవాసం" అని వాపోయేడు శిష్యుడు.

గురుశిష్యు లిద్దరూ అడవి దాటి రామాపురం ఊరి పొలిమేరల్లోకి ప్రవేశిస్తున్నారు.

"మెదడు అనే డబ్బు సంపాదించే యంత్రం మనదగ్గిరున్నంతవరకూ భయపడే అవసరం లేదు శిష్యా"

లక్ష్మాపురంలో కూడా అలానే అన్నారు స్వామీ. కానీ అక్కడ ప్రజలు మనల్ని చావగొట్టబోయేరు. చావు తప్పి కన్ను లొట్టబోయేం"

అక్కడి ప్రజలు మూర్ఖులు నాయనా. రాజభటులు వచ్చేవరకూ ఆగకుండా చట్టాన్ని తమ చేతిలోకి తీసుకున్నారు. మనమీద మూక ఉమ్మడిగా దండెత్తారు"

"కానీ మనం చేసింది అన్యాయం స్వామి"

"అన్యాయం వేరు, చట్టం వేరు శిష్యా. న్యాయస్థానంవరకూ వెళ్ళివుంటే మనం చేసిన అన్యాయాన్ని కూడా చట్టపరిధిలో న్యాయంగా నిరూపించి వుండేవాణ్ణి. ఈ లోపులోనే ప్రజలు మన కీళ్ళు విరవాలనుకోటం వారి తొందరపాటును సూచిస్తూంది"

ఈ లోపులో రామాపురం వచ్చింది. ఆ వూళ్ళో ఇద్దరే వ్యాపారస్థులు. లింగిశెట్టి, సుబ్బారాయుడు. అమాయకమైన ప్రజలకి చేబదుళ్ళు ఇచ్చేవాళ్ళు.

గురుశిష్యులిద్దరూ ముందు లింగిశెట్టి దగ్గిరకి వెళ్ళారు. "ఈ వూరికి కొత్తగా వచ్చేం. పురప్రముఖులైన మీతో పరిచయం కావటం మా అదృష్టం. ఈ పరిచయాన్ని మరింత బలంగా చేసుకోవటంకోసం ఈ రోజు మిమ్మల్ని విందుకు ఆహ్వానిస్తున్నాం" అన్నాడు గురువు. అది వింటూ శిష్యుడు విస్తుబోయేడు. 'తినడానికి తవుడు లేదు నోటికి పంచదార' అన్న నానుడి గుర్తొచ్చింది.

లింగిశెట్టి తటపటాయించటం చూసి "విందుకు సుబ్బారాయుడు కూడా వస్తున్నారు" అన్నాడు గురువు. దాంతో లింగిశెట్టి మరి సంశయించకుండా వప్పుకున్నాడు.

ఊరికి వచ్చినవాళ్ళు సుబ్బారాయుడి పంచ చేరటం అతడి కిష్టం లేదు. ఈ వచ్చిన వాళ్ళు ఎలాటివాళ్ళో తెలియకుండా ముందే అనుమానించడం దేనికీ-అందుకే సరే అన్నాడు.

అయిదు నక్షత్రాల పూటకూళ్ళ ఇంటిలో విందు పూర్తయింది. మనసులో ఏడుస్తూ జేబులో వున్న నాలుగు వరహాలూ సమర్పించుకున్నాడు శిష్యుడు.

....

ఆ సాయంత్రం గురుశిష్యులు ఇద్దరూ మళ్ళీ లింగిశెట్టి దగ్గిరకు వెళ్ళారు. మాటా మంచీ మాట్లాడి "ఓ నాలుగు వరహాలు చేబదులు ఇవ్వు నాయనా" అన్నాడు గురువు. లింగిశెట్టి తటపటాయించేడు. అది గమనించి "పోన్లే బాబూ. మేము సుబ్బారాయుడు దగ్గిరే చేబదులు తీసుకుంటాములే. అతడైతే నాలుగు వరహాలకోసం పత్రం కూడా తీసుకోడు. అలా అని చెప్పి నీతో సంబంధ బాంధవ్యాలు పాడుచేసుకోవడం కూడా మా కిష్టం లేదు బిడ్డా. ఈ రోజు సాయంత్రం కూడా నువ్వు విందుకు మాతో కలిసి రావాలి. తప్పక రావాలి సుమా"

లింగిశెట్టిలోని వ్యాపారస్తుడు తొందర తొందరగా ఆలోచించేడు. వీళ్ళడుగుతున్నది పెద్దమొత్తం కాదు. నాలుగు వరహాలు. ఆ నాలుగు వరహాలూ తన కళ్ళ ముందే పొద్దున ఖర్చుపెట్టారాయె. మళ్ళీ ఇంకో విందుకు పిలుస్తున్నారు కూడానూ.... ఇందులో ఏదైనా మోసం వుందా-అలాటిది ఏదైనా వుంటే తను పట్టుకోలేకపోతాడా. అప్పుడే చూసుకోవచ్చు. ఎడిమిడి వరహాలు ఖర్చుపెట్టబోతున్నవాడికి నాలుగు వరహాలు

ఇవ్వటంలో నష్టం లేదు.

....

ఆ సాయంత్రం అయిదు నక్షత్రాల పూటకూళ్ళ ఇంటిలో విందు బ్రహ్మాండంగా వుంది.

మరుసటిరోజు పొద్దున్నే గురుశిష్యులు సుబ్బారాయుడి దగ్గిరకి వెళ్ళారు. ఎనిమిది వరహాలు అప్పు అడిగి, ఆ పూట కూడా విందుకు రమ్మన్నారు. మూడు పూటలా విందిస్తున్నవాళ్ళకి ఎనిమిది వరహాలు అప్పు ఇవ్వటానికి సుబ్బారాయుడు సంశయించలేదు.

మళ్ళీ నలుగురూ కలిసి అయిదు నక్షత్రాల పూటకూళ్ళ ఇంటిలో విందారగించేరు. శిష్యుడే డబ్బిచ్చాడు. విందు పూర్తయిన గంటకి, గురుశిష్యు లిద్దరూ రామాపురం నుంచి తిమ్మాపురం వెళ్ళే దార్లో వున్నారు.

"విందు భోజనం ఎలా వుంది శిష్యా"

"బ్రహ్మాండంగా వుంది స్వామీ"

"మూడుపూటలా భోజనం దొరికిందిగా బిడ్డా"

"దొరికింది స్వామీ"

"నీ నాలుగు వరహాలూ నీకున్నాయ్‌గా నాయనా"

"ఉన్నాయ్ స్వా...." అనబోతూ చప్పున ఆగిపోయేడు శిష్యుడు ఏదో అర్థమయినట్టు.

గురువుగారు నవ్వేరు. ఒక్క నవ్వుతో శిష్యుడికి మొత్తం లౌకిక సారాన్ని బోధించేరు.

వాళ్ళడబ్బు తిరిగి వాళ్ళకి ఇవ్వాలంటుంది న్యాయం! పత్రం లేదు కాబట్టి ఇవ్వనక్కర్లేదంటుంది చట్టం. ఇలా న్యాయానికీ చట్టానికీ మధ్య వున్న లొసుగుల్తో తెలివైనవాడు ఆడుకుంటూ డబ్బు సంపాదిస్తాడు"

"కానీ లక్ష్మాపురంలో ప్రజలు మనని-" అంటూన్న శిష్యుడి మాటల్ని మధ్యలో ఖండించేరు గురువుగారు.

"తెలివైనవాడు తన భద్రతకోసం సృష్టించుకున్న ఈ వ్యవస్థలో తామేలా మోసపోతున్నదీ తెలుసుకొని ప్రజలు ఒక్కోసారి ఉప్పెనలా విరుచుకుపడ్తారు. దాన్నే విప్లవం అంటారు. కానీ మనకేం పర్లేదు నాయనా. మన ప్రజలు సహనమూర్తులు. ఈ వ్యవస్థని గౌరవిస్తూనే వుంటారు"

"ఈ వ్యవస్థలో డబ్బు సంపాదించటం అంత సులభమా స్వామీ-"

"దీంట్లో రెండు రకాలు నాయనా. మర్డర్లు చేసీ, ఆడవాళ్ళతో వ్యాపారం చేసీ, స్మగ్లింగ్ చేసి-ఇలా చట్టవిరుద్ధంగా డబ్బు సంపాదించేది ఒకరకం. ప్రతిక్షణం పోలీసులకి, చట్టానికీ భయపడుతూ బ్రతకటం. అలా కాకుండా, చట్టం లొసుగుల్నీ, మనిషి బలహీనతల్నీ ఆధారం చేసుకొని డబ్బు సంపాదించటం రెండో రకం.

శిష్యా! ఇప్పటివరకూ అన్నీ మొదటి రకం కథలే వచ్చేయి. తిమ్మాపురం వెళ్ళేవరకూ శ్రమ తెలియకుండా వుండడంకోసం నీకు రెండోరకం కథ చెబుతాను విను. ఈ కథలో నాయకుడైన గాంధీ చివర్లో గెల్చాడా ఓడాడా అన్న విషయం నువ్వు సరిగ్గా చెప్పగల్గితే, నీ శిష్యరికం పూర్తయినట్లే. ఈ ప్రపంచంలో ఎక్కడైనా నువ్వు నెగ్గుకుపోతావ్. ఒక స్థితి దాటిన తరువాత డబ్బే డబ్బును సంపాదిస్తుంది అన్న విషయం చెప్పే కథ కాబట్టి, ఈ కథ పేరు-

డబ్బు టు ది పవర్ ఆఫ్ డబ్బు

యండమూరి వీరేంద్రనాథ్

సీరియల్

డబ్బు
డబ్బు

రాత్రి పదకొండు కావొస్తుంది!

కిళ్ళీబడ్డీలో మసకదీపం మినుక్కు మినుక్కుమని వెలుగుతూంది. వీధి దీపాలులేవు.

ఆయాసంతో గాంధీ రొప్పుతున్నాడు. ఊపిరి పీల్చుకోవటం కోసం ఒక క్షణం ఆగి చుట్టూ చూసేడు. రోడ్డుమీద జనసంచారంలేదు. దూరంగా రైల్వే స్టేషన్ తాలూకు టవర్ కనబడ్తూంది. దాన్ని చూడగానే అతడిమొహం వికసించింది. చప్పున అటుపరుగెత్తాడు.

రెండు నిముషాల్లో అక్కడికి చేరుకున్నాడు.

ఒకే ఒక ఆటోవుంది.

దాని రాడ్ పట్టుకుని వగరుస్తూ "వస్తావా" అని అడిగేడు.

నిద్ర మత్తులోంచి డ్రైవర్ తలెత్తి "ఎక్కడికి" అన్నాడు విసుగ్గా.

"మెడికల్ షాప్ వెదకాలి"

అతడు కూర్చున్నాక ఆటో కదిలింది. క్షణందాటి క్షణం అవుతూంటే అతడు దిగుల్తోనూ భయంతోనూ కృంగి పోతున్నాడు. అయిదు నిముషాలు గడిచేయి. తెరిచివున్న మెడికల్ షాప్ కనపడగానే అతడు తేలిగ్గా వూపిరి పీల్చుకున్నాడు.

ఆటో ఆగింది.

అతడోక్షణం ఆలోచించేడు. ఉన్న డబ్బుల్తో మందులు కొని, తిరిగి ఆటోలోనే వెళ్ళాలంటే కష్టం కావచ్చు. మందులకి ఎంత అవుతుందో తెలీదు.

అతడు వంగి మీటర్ చూశాడు.

మూడు రూపాయలయింది.

బాగా నలిగిపోయిన నోట్లు—చెమటతో తడిసినవి మూడు తీసి ఇచ్చేడు—మిగిలిన డబ్బు మందులకి సరిపోతుందా అనుకుంటూ....

పల్లెటూరి వాణ్ణి చూసినట్టు ఆటోవాడు అతణ్ని చూసి "పదకొండు దాటితే ఒక్కటిన్నర రెట్లు ఛార్జీ—ముందు రాసుంది చదువుకోలేదా" అన్నాడు హేళనగా.

గాంధీ అతడివైపు అయోమయంగా చూస్తూ మరో రూపాయిన్నర తీసి ఇవ్వబోయేడు.

అప్పుడు వినబడ్డాయి చర్చి గంటలు పదకొండు.

అతడి చెయ్యి మధ్యలో ఆగిపోయింది.

అతడి సంశయాన్ని గమనించినట్టూ డ్రైవర్ నవ్వి "ఆ గడియారం ఆలస్యంగా నడుస్తుంది సాబ్" అన్నాడు.

తనకి డబ్బు ఎంత అవసరమో, పైసా పైసా ఎంత జాగ్రత్తగా ఖర్చు పెట్టాలో అతడికి చెబ్దామనుకున్నాడు కానీ—దానివల్ల ఫలితం వుండదని తెలుసు. పైగా టైము .... !

గాంధీ ఇచ్చిన డబ్బు లెఖ్ఖచూసుకొని డ్రైవర్ మళ్ళీ చెయ్యిసాచి "ఇంకో రూపాయిన్నర" అన్నాడు.

గాంధీ విస్తుపోయి "ఎందుకు" అన్నాడు.

"స్టేషన్లో పార్కింగ్ టాక్స్ రూపాయి"

గాంధీ మొహం కసితోనూ, కోపంతోనూ ఎర్రబడింది. "నువ్వు.... నువ్వు పార్కింగ్ ప్లేస్లో లేవు" అన్నాడు ఆవేశంతో.

"ఉన్నాను."

"లేవు."

"ఉన్నాను."

అతడు నిస్సహాయంగా చుట్టూ చూసేడు. ఎలా ఈ సమస్యకి పరిష్కారం? ఒకవైపు టైమ్ ముందుకు జరిగిపోతూంది. అతడు రూపాయితీసి ఇవ్వబోతూంటే "రూపాయి కాదు, రూపాయిన్నర" అన్నాడు.

గాంధీ పళ్ళు బిగించి "అదిదేనికి" అన్నాడు.

"రాత్రి పదకొండయితే సగంచార్జీ కదా"

అతడు పిడికిలిబిగించి కొట్టిన దెబ్బగానీ ఆడ్రైవర్కి తగిలివుంటే రెండు మూడు పల్టీలు కొట్టి వుండేవాడు—కానీ సగంలోకి లేచిన చేతిని బలవంతంగా కిందికి దింపుకున్నాడు గాంధీ. ఈసమయంలో గొడవ పనికిరాదని.

అతడు చప్పున ఆటోఎక్కి కూర్చుని "పద" అన్నాడు. డ్రైవర్ కొద్దిపాటి విస్మయంతో "ఎక్కడికి" అని అడిగేడు.

"స్టేషన్లో పార్కింగ్కి చార్జీ రూపాయికాదు. ఆ విషయం పోలీసు స్టేషన్లో చెప్పించటానికి".

"అర్ధరూపాయి కోసం స్టేషన్కి ఎందుకు సాబ్ దిగండి—దిగండి" అని అతణ్ణి దింపి ఆటోవాడు వెళ్ళిపోయేడు.

విషయం చాలా బాధాకరమైంది. అయినా ఆటోవాడి తెలివికీ సమయ స్ఫూర్తికీ వాణ్ణి అభినందించాలి. మెడికల్షాప్కి తను అంత అర్ధరాత్రి వచ్చాడూ అంటే ఎవరికో చాలా ప్రమాదంగా వుందన్నమాట. అటువంటివాడు వాదనల్తోనూ, మధ్యవర్తిత్వం కోసమూ చూడడు. ఈ విషయం తెలుసుకున్న ఆటోవాడు తన బలహీనతమీద ఆడుకున్నాడు టైమ్ పదకొండు అవలేదూ అన్న విషయంమీదే తను పోలీసుల ప్రసక్తి తెచ్చివుంటే రెండున్నర ఆదా అయి వుండేది. మనిషికీ మనిషికీ మధ్య జరిగే ఈ ట్రాన్సాక్షన్లో తన అజాగ్రత్తవల్ల రెండున్నర నష్టం.

షట్టర్ మూసెయ్యబోతున్న షాపువాడు లోపలికొచ్చిన గాంధీని చూసి "ఏంకావాలి" అని అడిగేడు. గాంధీ చీటీ ఇచ్చేడు ఒక కాప్సూల్స్, అరడజను మాత్రలూ, రెండు ఇంజక్షన్లూ.



ప్రత్యేక
బహుమతి
25 పై తగ్గింపు

ఇదిగో!
పెప్పర్‌మెంట్ రుచి కలిగిన ఒక చాక్‌లెట్ బిస్కట్

క్రంచ్

కరకర తినే చక్కని తినుబండారం

భారతదేశంలో ఈ రకం రెండు రుచుల తియ్యని తినుబండారం ఇదే మొదటిసారి—చాక్‌లెట్ మరియు మింట్ కలసినది, మృదువయినది, రుచికరమైనది, ఎక్కువ చాక్‌లెట్ క్రీమ్‌తో వున్నది—గోధుమవన్నెగల కరకరలాడే రెండు అందమైన బిస్కట్ల మధ్యవున్న పెప్పర్‌మెంట్ రుచిగల చాక్‌లెట్. ఇటువంటి దానిని మీరు యింతవరకు ఎప్పుడు రుచి చూడలేదు. ఇప్పుడే ఒక్క ప్యాకెట్ బిస్కట్ తీసుకోండి. కరకర నములుతూ తినండి, క్రంచ్... క్రంచ్...క్రంచ్...



క్రంచ్ కరకర తినే చక్కని తినుబండారం

ట్రూ బిస్కట్లు తయారుచేసేవారు అందచేస్తున్న సరిక్రొత్త తినుబండారం

HTM-AFL-2345

షాపువాడు తీసిపెడ్తూంటే వాటిమీదున్న ధరల్ని నోటితోనే లెఖ్ఖకట్టేడు.

ఇరవై ఎనిమిదయింది.

తన దగ్గిరున్నది ఇరవై ఆరు చిల్లర. మూడుమాత్రలు తిరిగిఇచ్చేస్తే సరిపోతుంది.

అతడు ఏదో అనబోయేంతలో షాపువాడు పెన్సిల్‌తో లెఖ్ఖవేసి, "ముప్ఫైమూడు రూపాయలు" అన్నాడు. అతడు లెఖ్ఖతప్పు వేసేదేమో అనుకొని "ఎలా" అని అడిగేడు గాంధీ.

నిర్లక్ష్యంగా కాగితాన్ని ముందుకు తోసేడు షాపువాడు. అక్కడ ధరలకీ మందువేసిన ధరలకీ సంబంధంలేదు. ఆభావం అతడి మొహంలో చదివి, చూపుడువేలితో "లోకల్ టాక్సెస్ ఎక్స్ట్రా" అన్న ఎర్రటి అక్షరాల్ని చూపించేడు షాపువాడు — మాట్లాటవలసింది ఏమీ లేనట్టూ.

"ఇరవై ఎనిమిది రూపాయలకీ, అయిదురూపాయలు ఎక్స్ట్రానా"

"అంతేకదా" అన్నట్టూ తలూపేడు షాపువాడు.

"సెంట్రల్ సేల్స్ టాక్సూ, స్టేట్ టాక్సులూ పన్నెండు శాతం వేసుకున్నా అంత అవదే. నీ ఇన్‌కంటాక్సూ, వెల్త్‌టాక్సూ కూడా కలుపుకున్నావా" కోపం హేళనా మిళితమైన స్వరంతో అడిగేడు గాంధీ.

"తీసుకుంటే తీసుకోండి. లేకపోతేలేదు" మందులు వెనక్కి తీసుకోబోతూ అన్నాడు షాపువాడు.

తీసుకోవాలి.

ఇక్కడ వాదనల ప్రసక్తిలేదు. బిల్ అడిగినా ఇవ్వడు. అది డాక్యుమెంటరీ ప్రూఫ్‌గా మారుతుంది కాబట్టి - చట్టం షాపువాణ్ని ఏం చెయ్యలేదు. ఈ అర్ధరాత్రి పదకొండు గంటల సమయాన ఈ షాపువాడు దారుణమైన మోసం చేస్తున్నాడు. తమ పక్కనే ఈ మోసం జరుగుతున్నా ఎవరూ పట్టుకోవటంలేదు. పట్టించుకోవటంలేదు. చాలామంది చాలావాటిని పట్టించుకోరు. బంజరు భూముల్ని రాత్రికిరాత్రి ఎవరైనా ఆక్రమించుకున్నా... సినిమా టిక్కెట్టుని తమ పక్కనే బ్లాక్‌లో అమ్ముతున్నా....

అవసరంమీద బిజినెస్ చేసేడు ఆటోవాడు.


పట్టించుకోక పోవటంమీద బిజినెస్ చేస్తున్నాడు షాపువాడు.

గాంధీ తలూపి, మాత్రలు తిరిగి ఇచ్చేస్తూ "ఇవి తీసుకుంటాను" అని ఇంజెక్షన్లూ, కాప్సూలూ తీసుకున్నాడు. ఇరవై ఏడున్నర అయింది. ఇంక అర్ధరూపాయి మిగిలింది.

దాంతో తిరిగి వెళ్ళటానికి కనీసం రిక్షా కూడా రాదు.

అతడు పరుగెత్తసాగాడు.

ఆస్పత్రి చేరుకోటానికి పావు గంట పట్టింది.



ఎత్తయిన చెట్లు, చీకట్లో జడలు విరబోసుకున్న దెయ్యాల్లా వున్నాయి. మధ్యలో తెల్లటి భవనం పెద్ద సమాధిలా వుంది. స్మశానంలోలా పిచ్చి మొక్కలు ఆ కాంపౌండ్‌లోనూ పెరిగినయ్.

గాంధీ ఆస్పత్రిలోకి ప్రవేశించేడు.

అప్పుడు పన్నెండయింది.

2

శవంకేసి కన్నార్ప కుండా చూస్తూ నిలబడ్డాడు అతడు-నిర్లిప్తత అన్నిటి కన్నా గొప్ప స్థితి—అనిర్వచనీయమైంది.

నర్సు దగ్గరకొచ్చి సారీ చెప్పి వెళ్ళి పోయింది.

వార్డులో రోగులందరూ నిద్రపోతున్నారు. తమ గదిలోనే ఒక ప్రాణం అప్పుడే పోయినట్టు వాళ్ళకి తెలీదు. మెలకువ వచ్చి ఒక రోగి మాత్రం అడ్డుగా వున్న కర్టెన్ వంక భయం భయంగా చూసేడు. ఆ కర్టెన్ వెనుకున్న మంచం మీదే శవం వుంది.

బంధువుల్లేరు. ఏడుపుల్లేవు.

గాంధీ వచ్చి బైట వరండాలో నిలబడ్డాడు.

చుట్టూ చీకటి అతడిని ఆప్యాయంగా పలకరించింది. తనతో స్నేహం కలప మన్నట్టు, అందరూ బతికి వున్నప్పుడు—అందరూ పోయేక—ఎప్పుడూ తను ఒంటరే.... అతడి ఆలోచన్లని తెగ్గొడుతూ వెనుక అలికిడి వినిపించింది.

హెడ్ నర్సు వచ్చింది. "శవాన్ని తీసుకుపోవచ్చు. ఇదిగో రిపోర్టు."

అతడు దాన్ని అందుకోలేదు.

"శవాన్ని తీసుకుపోయేటప్పుడు అందరికీ డబ్బు లివ్వాలా"

ఇంత సూటి ప్రశ్నకి వెంటనే నర్సు జవాబు చెప్పలేకపోయింది. "....సాధారణంగా రోగి కోలుకుని వెళ్ళిపోతూంటే యిస్తారు. చనిపోతే వాళ్ళ బాధల్లో వాళ్ళుంటారు కాబట్టి యివ్వరు."

"శవాన్ని రేపొద్దున్న వచ్చి తీసుకెళ్తాను"

నర్సు యిబ్బందిగా చూసింది అతడివైపు. ఆమెకి యాభై ఏళ్ళుంటాయి. అన్నేళ్ళ అనుభవంలో అలా అన్న మొదటి వ్యక్తి అతడు. శవాన్ని తీరిగ్గా తీసుకెళ్తానన్న వాడు.

ఆమె భావాన్ని అతడు గ్రహించేడు. 'రిక్షాలో తీసుకెళ్దామన్నా డబ్బులు లేవు' అందామనుకున్నాడు. కానీ అనలేదు. నర్సు చేతిలో కాగితాన్ని మడుస్తూ, "సరే అయితే—రేపొద్దున్న మార్చురీకి వచ్చి తీసుకెళ్ళండి. అప్పుడైతే కొన్ని ఫార్మాలటీస్ వుంటాయి. మీరుగానీ రాకపోతే అనాథ శవం కింద మున్సిపాలిటీ వాళ్ళు మిగతా పన్లు చేయవలసి వస్తుంది."

అతడి దవడ కండరం బిగుసుకొంది. తన మొహంలో భావాలు మసక చీకట్లో కనపడకుండా జాగ్రత్తపడి, "రేపొద్దున్నే వస్తాను" అన్నాడు. ఆమె కదలబోతూ ఆగి, "ఇంతకీ ఎవరావిడ" అంది శవం వున్న వైపు చూస్తూ.

"నా తల్లి"

షాక్ తగిలినట్టు నర్సు స్థాణువై అతడి మొహంలోకి చూసింది. గరుగ్గా మారుతున్న పాల బుగ్గల మొహంలో ఏ భావమూ లేదు. ఆమె ఏదో అనబోయి మళ్ళీ మానుకొని, వెళ్ళిపోయింది. నర్సుగా ముప్పై ఏళ్ళపైగా అనుభవం ఆమెకి వుంటే వుండొచ్చుగానీ, స్ప్లిట్ పర్సనాలిటీస్ గురించి ఆమెకి అంతగా తెలీదు.. అతడికీ అతడి తల్లికీ పెద్దగా సంబంధాలు లేవు. తండ్రి పోయేక కూడా వారు దగ్గిరవలేదు. కారణం అనూహ్యం. బుచ్చిబాబు చివరకు మిగిలేది కాదు. అతడు తన పరిధి లోంచి బైటకు రావటానికి ఎప్పుడూ ప్రయత్నించలేదు. చదువే చదువు. ఆప్యాయతల గురించి తెలీదు.

....

....గాంధీ మెట్లు దిగబోతూ వుంటే వెనుకే వార్డ్ బాయ్ వచ్చాడు.

"శవాన్ని రేపొద్దున్న తీసుకెళ్తారా"

"అవును"

"ఎవరిది శవం"

"నా తల్లిది"

"మార్చురీ ఎలా వుంటుందో చూసేరా ఎప్పుడైనా"



PEE
1981
CHANDRA

"లేదు. ఇంకా బ్రతికే వున్నాను."

"ఇక్కడ మార్చురీల సంగతి మీకు తెలీదు. శవాన్ని యిష్టం వచ్చినట్టు పడేస్తారు. ఎలుకలు వీర విహారం చేస్తాయి. పొద్దున్న వచ్చేసరికి శవం చెవీ, చిటికిన వేలూ లేకపోయినా ఆశ్చర్యపోనక్కర్లేదు. వాటి గురించి పట్టించుకొనే నాథుడే లేడు. కోల్డ్ స్టోరేజీ పని చెయ్యటం లేదు. పేరుకి మాత్రం మార్చురీ."

గాంధీ మాట్లాడలేదు.

"శవాన్ని ఎత్తులో పెడ్తాను. బొద్దింకలు రాకుండా మందు జల్లుతాను. మిగతా శవాలకి దూరంగా వుంచుతాను."

గాంధీ అతడి వైపు కన్నార్పకుండా చూసేడు. సూటూ, బూటూ వేసుకుంటే 'టాటా' అయ్యే వాడు. కోటేసుకుంటే 'బిర్లా' అయ్యే వాడు. రెండూ లేక వార్డ్‌బాయ్‌గా మిగిలిపోయేడు.

"....అన్నీ నిజంగా చేస్తాను సార్...."

"ఎంత కావాలి"

"మీ యిష్టం సార్. పదో... పరకో—"

"సరే అయితే—రేపొద్దున్న వచ్చి యిస్తాను."

వార్డ్‌బాయ్ తటపటాయించి "రేపు మీరు రాకపోతే" అన్నాడు.

ఛెళ్లున చెంపచి కొట్టయింది. 'ఓరి మూర్ఖుడా— అది నా తల్లిరా' అనబోయి ఆగేడు గాంధీ. టాటా బిర్లాలు పరాయి వాడి సెంటిమెంటు విలువల్ని బిజినెస్‌లో గుర్తించరు. గుర్తిస్తే వార్డ్‌బాయ్‌గా మారతారు.

అతడేదో అనబోతూ వుంటే ఏదో వాహనం వస్తున్న శబ్దమయింది.

ముందో చవర్లెట్ వచ్చింది. దాని వెనుకో ప్లీమత్, వెనుకే రెండు అంబాసిడర్లు.

చవర్లెట్‌లో రాజారామమోహనరావ్ దిగేరు. ఆయన వయసు యాభై. ఆయన కోటు వెల్వెట్. సిల్హౌట్‌లో ఆయన విగ్రహం గంభీరంగా వుంది.

వెనుక ప్లీమత్ ఆగి ఆగగానే డోర్ తీసుకొని ఓ అమ్మాయి క్రిందికి దూకింది. పరుగెత్తుకుంటూ ముందు కారు దగ్గిర కొచ్చి డోర్ తెరవబోయింది.


రాజారామమోహన్‌రావ్ ఆమెని వారిస్తూ "పర్లేదమ్మా హారికా! మమ్మీకేం పర్లేదు" అంటున్నారు.

ఈ లోపులో వెనుక అంబాసిడర్‌లోంచి కార్డియాలజిస్ట్ ఎమ్మెస్ రావ్ దిగేరు. దాని వెనుక అంబాసిడర్ లోంచి డాక్టర్ శ్రీపతి ఎఫ్ఫార్సీయస్ దిగేరు.

ఆస్పత్రి నిద్ర లేచింది.

భార్యకి కొద్దిగా గుండెనొప్పి వస్తే రాత్రి ఒంటి గంటకి వూళ్ళో కెల్లా పెద్ద కార్డియాలిస్ట్‌నీ, ప్రముఖ డాక్టర్‌నీ తన వెంటే ఆస్పత్రికి తీసుకురాగలిగిన రాజారామమోహనరావ్‌ని చూసి మరి ఆస్పత్రి అప్పటికప్పుడు నిద్రలేవక ఛస్తుందా.

పేషెంట్‌ని లోపలికి తీసుకు వెళ్ళటానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. హౌస్ సర్జెన్లు హడావుడిగా తిరుగుతున్నారు.



చవర్లెట్ పక్కనే ఒంటరిగా, బేలగా నిలబడి వుంది హారిక.

గాంధీ మెదడులో ఏదో మెరిసింది.

తన తల్లి శవాన్ని భద్రపర్చటం కోసం నిజంగా పదిహేను రూపాయలు సంపాదించటం అంత కష్టమా.

తల్లి సెంటి మెంటుతో సినిమా తీసి లక్షలు సంపాదిస్తాడు ఒక నిర్మాత, తల్లీ, బిడ్డా చిత్రాన్ని వేలకు అమ్ముతాడు ఓ చిత్రకారుడు.

సెంటి మెంటు ఖరీదు ఖరీదైన వాళ్ళకే తెలుస్తుంది.

అతడు ఆమె వైపు చూసేడు.

ఆ పదహారేళ్ళ అమ్మాయి తల్లిని వాళ్లు లోపలికి తీసుకెళ్ళటాన్ని నిస్సహాయంగా చూస్తూ నిలబడి వుంది.

గాంధీ వార్డ్‌బాయ్ వైపు చూసి "ఇలారా" అన్నాడు. అతడు దగ్గిరకు రాగానే "నీకు కావల్సింది పదిహేనే కదా" అంటూ చవర్లెట్ వైపు చూసేడు.

సగం తెరిచిన డోర్ మీద తల ఆన్చి, కళ్ళు మూసుకొని వుంది హారిక.

ఏం చెయ్యాల్సిందీ వార్డ్‌బాయ్‌కి చెప్పాడు గాంధీ.

జీవితంలో మొట్ట మొదటిసారి, తల్లి శవాన్ని బొద్దింకల బారి నుంచి కాపాడటం కోసం—పదిహేను రూపాయలు సంపాదించటం కోసం—చట్టం పరిధిలో అతడు తన తెలివి తేటల్ని ఉపయోగించబోతున్నాడు.

అయితే ఏ అమ్మాయి మీద తన తెలివి తేటలు ఉపయోగించబోతున్నాడో ఆ అమ్మాయి, కేంబ్రిడ్జి స్కూలింగ్ పూర్తయిందనీ, లెక్కలు ఆమె వేళ్ళ చివర, సైకాలజీ పుస్తకాలు ఆమె వేళ్ళ మధ్యా వేలాడుతూ వుంటాయని అతనికి తేలీదు.

(సశేషం)



శ్రీమతి ఇందిరాగాంధి
భారత ప్రధాని




డా॥ దాతొసేరిమహతిర్ మహమెద్
తాత్కాలిక మలేషియా ప్రధానమంత్రి

ద్వితీయ ప్రపంచ తెలుగు మహాసభలు
1981 ఏప్రిల్ 14 నుండి 18 వరకు కౌలాలంపూర్
మలేషియాలో

మా తెలుగు తల్లికి మల్లెపూదండ

1981 ఏప్రిల్ 14 తెలుగు జాతి చరిత్రలో సువర్ణాక్షరాలతో వ్రాయదగిన రోజు. ప్రతి తెలుగువ్యక్తి కి గర్వించదగిన రోజు. ప్రాచీన వైభవంతో సుసంపన్నమైన తెలుగు సంస్కృతి సాంప్రదాయాలు ప్రపంచం నలు దిశలా వెలుగులను విరజిమ్ముతూ తెలుగు ప్రజల కీర్తిబావుటాను ఎగురవేస్తున్నాయి. దేశభాషలందు తెలుగు లెస్స అన్న సూక్తిని ఋజువు చేస్తున్నాయి.

ధైర్యసాహసాలను పుణికి పుచ్చుకున్న తెలుగు ప్రజలు అలనాడు సాహసంతో సముద్రాలను జయించారు. విదేశాలలో తమ ప్రజ్ఞాప్రాభవాలను విజ్ఞాన చంద్రికలను వెదజల్లారు. తెలుగుతల్లి యశస్సును ఇనుమడింపజేశారు. ఇది తెలుగుజాతికి అప్పుడూ, ఇప్పుడూ ఎప్పుడూ గర్వకారణమే. ఆనాటి శాతవాహన రాజుల, కాకతీయ చక్రవర్తుల, విజయనగర ప్రభువుల వైభవం పునరావృత్తమైనంత సంరంభంతో 1975లో ప్రథమ ప్రపంచ తెలుగు మహాసభలు హైదరాబాదు నగరంలో జరిగాయి. దేశ విదేశాలలోని తెలుగు ప్రజల ప్రతినిధులు చాలామంది ఆ మహాసభలో పాల్గొన్నారు. మళ్ళీ ఆరేళ్ళతర్వాత నేడు తెలుగు దుందుభి మరోసారి దిగంతాలవరకు మార్మోగుతున్నది.



శ్రీ టి. అంజయ్య
ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్




శ్రీ భాట్టం శ్రీరామమూర్తి
సాంస్కృతిక వ్యవహారాలశాఖ మంత్రి

ప్రథమ ప్రపంచ తెలుగు మహాసభలతో స్ఫూర్తిని, ఉత్తేజాన్ని పొందిన విదేశాలోని తెలుగు ప్రజలు తమ సంస్కృతి పునరుజ్జీవానికి పాటుపడుతూ విదేశాలో సైతం ప్రపంచ తెలుగు మహాసభలు జరుపుకోడానికి ఎంతో ఉత్సాహంతో ముందుకు రావడం ప్రతి తెలుగు పౌరునికి ఆనందం కలిగిస్తున్నది.

మన రాష్ట్రం నుంచి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్న మన ప్రియతమ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ ఆశీస్సులు ఈ రెండవ ప్రపంచ తెలుగు మహాసభలకు లభించడం మన అదృష్టం. తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం.జి. రామచంద్రన్, పాండిచేరి ముఖ్యమంత్రి శ్రీ డి. రామచంద్రన్ ఈ తెలుగు మహాసభలలో పాల్గొనడం భారతదేశ ప్రజల సహోదర భావానికి, భారతజాతి సమైక్యతకు చిహ్నం! మలేషియా తాత్కాలిక ప్రధానమంత్రి డా. దాతోసేరి మహతిర్ మొహమెద్ ఎంతో ఆసక్తితో ప్రత్యేక శ్రద్ధతో ఈ మహాసభకు హాజరుకావడం తెలుగు ప్రజలకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తున్నది. విశ్వమంతా ఒకే కుటుంబం అనే సూక్తికి ఇది నిదర్శనం. కౌలాలంపూర్‌లో జరుగుతున్న రెండవ ప్రపంచ తెలుగు మహాసభలు తెలుగు ప్రజల హృదయాలు మరింత ప్రగాఢంగా పెనవేసుకుపోవడానికి దోహదం చేస్తాయి.

తెలుగు తల్లికి జే జే లు
తెలుగు సంస్కృతికి జే జే లు

సమాచార, పౌరసంబంధశాఖ : ఆంధ్రప్రదేశ్



పాపం, రాఘవయ్యగారు మృత్యు ముఖ ద్వారం వద్ద పడున్నాడు, ఆరునెల్ల నుండి. ఆ ద్వారం రెక్కలు సహం మటుకే తెరుచుకుని—మాబుగా — అలావుండి పోయినై, యీ ఆరునెల్ల నుండి. ఆ రెక్కలు సాంతం తెరుచుకున్న సెకండ్లమీద పాపం, రాఘవయ్యగారు పరలోకాల కెళ్ళిపోతాడు; పరలోకాలంటే ఒకటి స్వర్గం, రెండోది నరకం.

రాఘవయ్యగారు ఒక వేళ చస్తే (యింకా జీవం వున్నవాణ్ణి కాస్తా— పాపం!) ఆయన స్వర్గానికెళతాడా ఆనే అంశంపై తర్కాలు కూడా (బహిరంగంగా కాదనుకోండి) కొందరు చేసివున్నారు.

కాని, రాఘవయ్యగారు చచ్చి, చచ్చినట్టు నరకాని కెళ్ళేది ఖాయం అయినా ఆయనక్కడ నరకోద్యోగులకు లంచాలు పెట్టి "స్వర్గానికి బదిలీ" చేయించుకోగలడని కొందరు తుచ్ఛులు ఒక ప్రచారం లేవదీశారనే వార్తలు కొందరి చెవిన పడినై కూడా.

వైద్య శాస్త్రరీత్యా రాఘవయ్యగారు ఆరునెల్ల కిందటే "చచ్చిన వాడికింద జమ" అని ఆయనకు వైద్యం చేస్తున్న ఆ ప్రఖ్యాత డాక్టరు స్పెషలిస్టులు (తమలో తామే సుమండీ!) నిర్ణయించారు. ఒకవేళ తాము నిజంగా ఆరునెల్ల కిందటే రాఘవయ్యగారికి "ఆశలేదు" అని బహిరంగంగా చెప్పివుంటే కొంప మునిగి వుండేది! నలుగురినోటా తమ వైద్యశాస్త్ర నిర్ణయం తప్పుడురకమని ప్రచారమై తమ ప్రాక్టీసు నోట గడ్డిమెత్తే వారు— యింకా నయం.

అయితే ఆ చచ్చినవాడు యిన్నాళ్ళూ ఏ అగోచర శక్తుల రక్షణలోనో యింకా బతుకుతూ నిక్షేపంగా ఆ పట్టె మంచంలో పడుండే తన వ్యాపార కార్య కలాపాలు ఎలా చక చక చేసుకు పోతున్నాడో— యీ నాటికీ అంతు పట్టక మెలికలు తిరిగిపోతున్నారు, ఆ ప్రముఖ డాక్టరు.

రాఘవయ్యగారు కొందరి చేత లక్షాధికారిగానూ, యింకొందరి చేత కోటీశ్వరుడుగానూ గుర్తించబడివుండిన వాడై వుంటంతో ఆయన రోగస్థితి గతుల్ని గురించి అనేక వాకబులూ, చర్చలూ సిద్ధాంతీకరణలూ కోలాహలంగా ప్రకటనలవుతూ వుండటం, అంత అసహజమేంకాదు.

"పాపం రాఘవయ్యగారు ఎట్లా వున్నాడో ఏమో మరి. మనకు నేరుగా తెలిసొచ్చవదాము, ఎట్ట చస్తాం!" అన్నారు వీధి జనంలో ఒకరు.

"మరిపాపం, ఆర్నెల్ల కిందటే కింద పెట్టారన్నారు, ఆయనింకా బతికున్నాడన్న మాట!" యింకోరన్నారు.

"నోరు ముయ్యరా ఎదవా! ఎవరన్నా యింటే నీ పొళ్ళు రాలిపోను! ఆయన లచ్చాదికారి! పుస్తెంమా అంటూ కొన్ని వేలమంది పనోరు ఆయన సేతిమీద బతుకుతుండారు!" అన్నారు మరొకరు.

"ఆయనకి పెద్ద వ్యాపారాలున్నాయ్! నలుగురికి పెట్టి తిన్నాకే నాలుగు రాళ్ళు మిగల్చుకుంటాడు. మరందరికీ అట్టాటి పనులు చేతకాదే?" అదృష్టవంతుణ్ణి చెరచాలేము, దురదృష్టవంతుణ్ణి బాగువరచాలేము!" అన్నాడింకో సౌమ్యుడు.

"అక్కర్లేదు, మీరాయనకు పన్లు చేయడం మానేస్తే ఆయనా నెత్తిని తట్టతో వచ్చి మీ కూలిజనంలో చేర్తాడు!" అన్నాడో కాకీనిక్కరు మనిషి.

"అదేంజరిగేది కాదు లేవయ్యా! యిట్టనే ముందో రెండుసార్లు పనికెళ్ళం బిగతీసేతలికి కొత్తోరిని తెప్పిచ్చి మావన్లు చేయించుకుండారు! కాదుగూడ్దని సబలు పెట్టేతలికి కీళ్ళు యిరగబొడ్సి కొట్లో పారూన్నకారు! యిగనంతే, యవారం సప్పబడింది." ఒక శ్రామికుడన్నాడు.

"ఒరేయ్, దేనికిరా ఆ సచ్చే ఆయన్ని గురించి ఎల్లబోసుకుంటారు! ఆయన బాగా బతికుండప్పుడు అదేదో సివర్దాకా ఎలగ

పెట్టక పోయినారంట్రా ?" అనో తల నెరిసిన మనిషన్నాడు.

"సత్తన్నాడు సత్తన్నాడని యీళ్ళు వోళ్ళు పారేసుకుంటా వుండారేగాని, ఆ రాగవయ్యగారి యాపార యవారాలన్నీ ముంగలకన్నా బాగానే ఆ మంచంమీద పొడుకునే సెక్రం తిప్పతుంటాడంటగా ?" అన్నాడింకో ఆచూకీలు తీసే మనిషి.

"ఓ పక్క ఏ రోజుకారోజు ఆడాకచేర్లు ఆయనగార్ని సూసి తెల్ల మొగాలేత్తుండా రంటారు, యింకో పక్క యాపార యవారాలు మాబాగా నడుపుతా వుండా రంటారు — యిదంతా ఏదో తికమకగా వుండదే ?" అన్నాడింకో ఆచూకీదారు.

"డబ్బు సంచిలొచ్చి వోళ్ళో కూకోటం రుసిమరిగినోడు తను సత్తానని తెలవగానే ఆ సంచుల్ని యిక్కాత్తె గట్టిగా వాటేసు కుంటాడు !" అన్నాడో మనిషి.

"వెనక భీష్మాచార్యులవారికి ఓవరం వుండేదిట, తను యిష్టప్రకారంచావడానికి! మన రాఘయ్యగారికి అలాంటి శక్తు లున్నాయ్యంటే నేనాశ్చర్య పడను!" అన్నాడోస్కూలు మాష్టరు.

"ఏమి యీకలికాలం ! రాఘవయ్య గార్ని ఎవరింత పల్లెత్తుమాట అన్నా వార నోళ్ళు పురుగులుపడిపోతయ్ ! ఆయన పుణ్యాత్ముడు ! ఆ మహాతల్లి బెజవాడ కనకదుర్గకు మొక్కారా, ఆ తల్లి ద్వార బంధానికి బంగారంపూత పూయించటం ఎవరెరగరూ ? తిరపతి కొండదార్లో నాలుగు చలివేంద్రాలు కట్టించింది ఎరగం ? ఎగువ తిరపతి మీద ధర్మశాలకూడా కట్టించారే ? రమణాశ్రమానికీ అరవిందాశ్రమానికీ కొన్ని వేలు దానం చేయలేదా ? శ్రీరామ నవమి ఉత్సవాలకు ఏటా ఎన్నిసార్లు పందిళ్ళు వేయించి అన్నదాలు వేయించ లేదు ? భగవాన్, రాఘవయ్యగారి సొమ్ము తింటూ ఆయన చావుకోర్తున్న కృతఘ్నుల నెందుకు సృష్టిస్తావు ? యీ ఘోరకలికి అంతం ఎప్పుడు ?" అన్నాడో భక్తుడు.

o o o o

ఈ దుష్ట ఘడియల్లో భూలోకంలోని, రాఘవయ్యగారి మృత్యువు తాలూకు క్లిష్టసంఘటన ఒక విషమ సమస్యగా స్వర్గ, నరకాధిపతుల శిరస్సులపై పిడుగల్లే టపీమని పడింది !

స్వర్గ, నరకాధి పతులు ప్రత్యేక సలహా సభ్యులైన . ఒక దేవగణం ముఠా అకస్మాత్తుగా హుటాహుటీ ఆ ఉభయ లోకాధి పతుల ముందుకొచ్చి నుంచున్నారు.

"ఓ స్వర్గ, నరకాధి పతులారా, మీ అజాగ్రత్తవల్ల మన దివ్యశక్తులపై ఒక అనిర్వచనీయమైన అప్రదిష్ట విరుచుకు పడింది ! యిప్పటికైనా మీ కళ్ళు తెరువండి !" అని ఎలుగెత్తి పలికారా దేవగణ సలహా సంఘసభ్యులు.

"విషయం విశద పర్చండి !" అన్నారు ముక్తసరిగా స్వర్గ, నరకాధి పతులు, ఒకరి మోహం ఒకరు చూసుకుంటూ.

"భూలోకవాసి, రాఘవయ్య నామధేయుడనే మహాధనికుడు చచ్చి చావకుండా మనమృత్యు కావాటం ముందు పడివున్నాడు ! ధన్వంతరిని తలదన్నే భూలోకంలోని మహామేధావులైన కొందరు డాక్టర్లు ఆ రాఘవయ్యను మృతుడికింద ఏకగ్రీవంగా పరిగణించారు ! ఆ విధంగా ఏకగ్రీవంగా పరిగణింపబడిన ఆ మృతుడు తక్షణమే తెరువ బడవలసిన మనమృత్యు కవాటం కుండా అటు స్వర్గానికో యిటు నరకానికో తమ నిర్ణయాను సారం చేరవలసి యుండెను ! కాని సకాలంలో ఆ రాఘవయ్య నామధేయుడికి ఏలోకప్రాప్తి కలగవలసిందీ తమ వుపేక్ష వలన నిర్ణయించబడక, మృత్యుకవాటం రెక్కలు మధ్యలోనే ఆగిపోయి, మన దేవలోకాలపై పూర్వం మనంకనీ వినీ ఎరుగని అప్రదిష్ట విరుచుకు పడింది ! యిందుకు మీ సమాధానం ఏమిటి ?" అని నిక్కచ్చిగా

అడిగారా దేవగణ సభ్యులు.

"ఓ విజ్ఞులారా, సర్వకాల సర్వావస్థల యందూ మెళుకువతో మెలిగే మీ అమోఘదృష్టికి యీనాడైనా ఆ రాఘవయ్య నామధేయుడి స్థితి తెలిసివచ్చి నందులకు మేమెంతో సంతసించుచున్నాము!

"పూర్వం కొంచెము యీలాగే—యీ రాఘవయ్య నామ ధేయుడికి సంబంధించిన సంఘటనల్లాంటి సమస్యలే మమ్ములనెదుర్కొనుటూ వాటిని మేము — మీ దృష్టి పథానపడకుండానే కావచ్చు — ఏదోవిధంగా సర్దుబాటు చేసి నటులగానూ తెలుపు చున్నందుకు మీర న్యథా భావించనవసరంలేదు; కాని యీనాడు మీరీ కొత్త సమస్యను బహిరంగంగా మా ముందుంచుచున్నందున మిమ్ముల సమాధాన పర్చుట మాధర్మమని భావించు చున్నాము.

"కాని నేడీ రాఘవయ్య నామధేయుడు తెచ్చిపెట్టివున్న విషమ సమస్యలాంటి దానిని పూర్వం మేమేనాడూ ఎరిగి వుండ లేదు! యీ మానవుడు తన జీవితంలో కొన్ని వేల శ్రమజీవుల శ్రమ ఫలితాన్ని కృత్రిమ సాధనలద్వారా స్వాహాచేస్తూ కోట్లధన మార్జించిన మహాపాపిగా ఒక పక్కనవుతే, యింకొక పక్క దేవస్థానాలకు ధర్మశాలలు కట్టించీ, దేవాలయ ద్వారముకు బంగారపు పూతలు పూయించీ, దేవాలయ పర్వత మార్గముల యందు చలివేంద్రములు కట్టించీ, మూల విరాట్టులకు ఆభరణములు చేయించీ, అన్నదానములు గావించీ యిత్యాది దైవ ప్రీతిపొందే పుణ్యకార్యములు చేసినవాడై నందున మేము తగుమాత్రపు చిక్కులలో పడివుండగా, యీ మానవుడు తన జీవితార్జన అయిన ధనశక్తుల్ని మృత్యు ఘడియలలో వదలలేక తన బాహుబంధములో బంధించివేసి, మధ్యమధ్య "నారాయణ నామస్మరణ" చేయుచున్నాడు! మే మెదుర్కొనుచున్న అసలు కఠోర సమస్య యిక్కడే వున్నదని మీరు గ్రహించవలెను!

"పూర్వం (మన దేవలోకాల దురదృష్టంకొద్దీ) మన ఉన్నతాధికారులైన ఆది దైవాలు త్రిమూర్తులు, కొందరి భక్తుల "తమ నామస్మరణ", ముఖప్రీతులకు లొంగి, వారికి వరప్రదానములు గావించి యున్నారు! అందులో ఒక విచిత్ర ఉదంతాన్ని తమ ముందు వుంచుచున్నాము!

"పూర్వం క్రూరాత్ము డజామీళుడు నారాయణ యనుచు నాత్మబంధువు బిలువన్" అని ఒక "ఆజన్మపాపి" అయిన అజామీళుడనువాడు తనమృత్యు సమయమందు యాదృచ్ఛికంగా ఆ శ్రీమన్నారాయణలని పేరు ఉచ్చారణ చేసినందున శ్రీమన్నారాయణుడా పాపికి స్వర్గప్రాప్తి కలిగించియున్నాడు!


"బహుశా మే మెలాంటి విపరీత విపత్కర పరిస్థితిలో వుండి వుందీ మీకిప్పుడు పూర్తిగా అర్థమైవుండగలదని మా నమ్మకము!

"ఆ శ్రీమన్నారాయణుడు మన ఉన్నతాధికారి! ఆయన ఎట్టి పరిస్థితులలో ఎంత దూరమాలోచించి ఆ పాపికి స్వర్గప్రాప్తి కలిగించాదో? అంత మాత్రాన మనము స్వతంత్రముగా అట్టి చర్యనే యీ రాఘవయ్య నామధేయుడి విషయములో తీసుకొనగలమా? యిదొక దీర్ఘాలోచనాంశమని మీరు గ్రహించ గలరు!

"ఇట్టి క్లిష్ట పరిస్థితిలో మా కర్తవ్య మేమిటనే యీ చర్చనీయాంశాన్ని మన ఉన్నతాధికారులు త్రిమూర్తుల ముందుంచ నిర్ణయించినాము! యీ మా సందిగ్ధావస్థ మూలముగానే మన మృత్యు కవాటములు సగమే తెరుచుకుని వుండిపోయినవని మీరు గ్రహింపగలరు!"

ం ం ం

అది రాఘవయ్యగారి భవనంముందు



వున్న పెద్ద ఆవరణ. ఆయనగారి అనేక వ్యాపారాల్లో పనిచేస్తున్న అనేక శాఖల వందలమంది శ్రామికులూ ఆఫీసులవారూ అక్కడ గుమిగూడారు. ఆవరణకు ఒక పక్కగా ఒకపెద్ద వేపచెట్టూ, ఆ చెట్టు చుట్టూ విశాలమైన నాపరాతి తిన్నె వున్నాయ్. తెల్లటి పొందూరు ఖద్దరు కంచె మెడ జుబ్బా, పంచా, పై ఉత్తరీయం, పాతిక అంగుళం మేర అంటకత్తెర వేసిన సహం నెరిసిన తలా, మందమైన అద్దాలకు మందమైన చట్రం వున్న కళ్ళజోడూ, వంకి చేతి కర్రతో చువ్వల్లే పొడుగ్గా, ముందుకి వొంగి ఆ వేదికమీద మాట్లాడుతున్నది రాఘవయ్యగారి మేనేజరూ, ఆంతరంగికోద్యోగైన వెంకట్రంగయ్య, అందుకై జన్మించాననుకొనే పూర్ణ విశ్వాసి.

"బహుశ మీకు తెలిసుండదు, మిమ్మల్నెందుకు యిక్కడ సమావేశపర్చానో?" అని అందర్నీ ఒకసారి ఎడమనుండి కుడికి అర్ధచంద్రాకృతిలో దృష్టి తిప్పుతూ చూశాడు వెంకట్రంగయ్య, ముక్కు మధ్యకు దిగిన కళ్ళద్దాలగుండా గంభీరంగా చూస్తూ.

"పాపం, మన యజమానీ మహాదాతా మెత్తని వెన్నపూసలాంటి మనసువున్న రాఘవయ్యగారు, ఆరునెల్లనుండీ అస్వస్థతగా వుండం మీకు తెలుసు. అలా అస్వస్థత ప్రారంభమైన నాటినుండి నేటివరకూ పాపం, ఆయన మనసు సహం భగవధ్యానంలోనూ మిగతా సహం మీమీదా, మీ శ్రేయస్సుకోసం పరితపిస్తున్నదని నేనంటే మీరాశ్చర్యపడకండి; ఎందుకంటే, మరా భగవంతుడాయన్ని అలా సృష్టించాడు!" అంటూ అందర్నీ ఇంకోసారి కలియ చూశాడు, వెంకట్రంగయ్య.

సభలో నిశ్శబ్దం.

"పాపం, మన రాఘవయ్యగారు పూర్ణారోగ్యం పొంది, ఆయన సహజ మందహాసంతో మన కళ్ళముందర మరల సర్వదా కనుపిస్తుండాలని భగవంతుని ధ్యానిద్దాం! అందుకు శాస్త్రపండితుల్ని రప్పించి, భారీ ఎత్తున భజనల్లూ, పూజల్లూ అన్నదానాలూ జరిపించాలని పెద్దల సంకల్పం! అందుకు మీ సంపూర్ణ సహకారం లభించి పూజలు వగైరా దివ్యంగా జరిపించగలరని నా

దృఢ నమ్మకం!" అంటూ ఒంక పర్యాయం సభంతా చూశాడు, వెంకట్రంగయ్య.

సభలో నిశ్శబ్దం.

"మీ బుద్ధి నాకు బాగా తెలుసు! నేను తెలిపిన పెద్దల సంకల్పం గురించి మీ అభిప్రాయం ఏమిటని అడుగుతున్నా?" చెప్పాడు వెంకట్రంగయ్య.

"ఏ అభిప్రాయం?" అడిగాడు, సభ లోంచి.

"మీ సహకారం గురించి!" చెప్పాడు వెంకట్రంగయ్య.

"ఏ సహకారం?" అడిగారు సభ లోంచి.

"వింతగావుంది! లోగడ నేను కొన్ని సందర్భాల్లో మీ సహకారం అడగటం, వెంటనే అది లభించడం గుర్తుచేస్తున్నాను! యింకా బాగా గుర్తుండేందుకు, అయ్యగారి చిరంజీవులైన ప్రథమ ద్వితీయ పుత్రుల వివాహ సందర్భంలో ఆ సహకారం అందచేసినట్లు గుర్తుచేస్తున్నాను — తెల్సిందిమరి?" చెప్పాడు వెంకట్రంగయ్య.

"ఎర్రి మొగాల్లార, ఏంది అట్టసూత్తారు మాట్లాడండి మరి-?" అన్నారొకరు, సభలో.

"ఎవర్ది ఎర్రిమొగం, ఓ సెంప రెణ్ణెల్ల జీతం డబ్బులు ఖకాయిబెట్టి కూకుంటేనూ?" అన్నారు మరొకరు, సభాలో.

"పాపం, మన రాఘవయ్యగారు మీతో మరీమరీ చెప్పమన్నారు, అనారోగ్య కారణంగా జాప్యం జరిగిందనీ, మీ జీతాలు మీకు ఏరోజు అందినా అందచ్చనీ చెప్తున్నారు; ఆయన మనసు మీకు తెలుసు," అన్నాడు వెంకట్రంగయ్య.

"జీతం డబ్బులిత్తే నాలుగు మెతుకులు తిన్నాక పూజలెవారం సూడచ్చులెండి!" అన్నారు సభలో.

"పాపం అహర్నిశలూ మిమ్మల్నీ మీ కుటుంబాల్నీ పోషిస్తున్న ఆ ధర్మదాత యివ్వాళ రోగంతో పడుంటే మీరావిధంగా నిలవదీయడం అధర్మం! యీ విషయం తెలుస్తే ఆయన మనసెంత క్షోభిస్తుందో మీకెలా తెలుస్తుంది?" తన విచారం తెలిపాడు వెంకట్రామయ్య.

"ఇంతకీ మమ్మల్నాయన వూరకనే పోసిత్తున్నాడనంటరయ్యా నువనేదీ?" అడిగారు, సభలోంచి.

"రామ రామ! అలా మీ రనుకోటమే వెర్రితనం, అనంటాను! ఆయనకు సర్వాధికారాలున్నా మిమ్మల్నే ఎప్పుడూ ఎందుకు పనిలో పెట్టుకుంటున్నారో మీరేనాడైనా ఆలోచించారా? దీని అర్థం ఏమిటి?" అని సభను ప్రశ్నించాడు, వెంకట్రంగయ్య.


"మేం ఎప్పుడు గిట్టకబోయినా పన్లోంచి పూడబెరికి ఎల్లమంటానే వుండిరిగా?" అన్నారు సభలోంచి.

"చీమ చిన్నదైనా కుట్టే విలవిల్లాడిపోతాం, అవునా? మన రాఘవయ్యగారు పెద్ద పెద్ద వ్యాపార సంస్థలకు అధికారి. ఆ సంస్థలన్నీ తన శరీరం తాలూకూ అంగ, ఉపాంగాలుగా భావిస్తాడాయన. చివరకు ఏ చిన్న ఉపాంగంవద్ద పనివారాయన్ని చీకాకు పర్చినా ఆ చీమలన్నట్లే వార్ని విసర్జించక తప్పటంలేదు మరి- అయినా యిదంతా అప్రస్తుత ప్రసంగం అనుకోండి-యిహ అసలు విషయానికొద్దాం-" అంటూ సభవేపు చిన్నగా నవ్వాడు వెంకట్రంగయ్య.

○ ○ ○

ఏ వేపు చూసినా నున్నగా తళతళమంటూ విశాలంగా వున్న ఆగదిలో పెద్ద మెత్తటి పట్టెమంచంమీద ఆరునెల్ల నుండీ మృత్యువు నెదుర్కొంటున్న కోటేశ్వరుడు, రాఘవయ్యగారు పడుకునున్నాడు, అక్కడ సమావేశమైన తన అంతరంగికుల్నీ ఆప్తుల్నీ చూస్తూ.

అక్కడ సమావేశమైంది వెంకట్రంగయ్య లాంటి డజనుమంది మేనేజర్లనదుపుచేయగల శక్తిపరుడూ అంతరంగిక ఉన్నతాధికారైన సుబ్బారాయుడూ,


LAKSHMI PUBS
ఈస్ట్మన్ కలర్
నిర్మాత:
నాము శేషగిరిరావు
దర్శకత్వం:
వి.మధుసూదనరావు
లక్ష్మీ ఫిలింస్

మేనేజరు వెంకట్రటంగయ్యా, రాఘవయ్య గారి భార్య రామలక్ష్మి, కొడుకులు రఘునారాయణ, రామనారాయణ, రాజ నారాయణలూ, కూతురు అరుణా వున్నారు.

"నావడక కుదర్దంలేదు—తీసెయ్యండి-" అన్నాడు రాఘవయ్యగారు, లోతైన ఖావిలో పడినవాడి గొంతల్లేవున్న పీల గొంతుతో.

"తమకు వేసిన ఆమెత్త "ఇంపోర్టెడు" దండీ; అంతకన్న సుఖంగా వుండేమెత్త ఏమానవ మాత్రుడికీ అంత సులభంగా లభించటం అసాధ్యం!" అన్నాడు, పచ్చగా నున్నగా పండల్లే పండి, ఆ బట్టతల నెత్తిన స్వల్పంగా మిగిల్న శ్వేతజాతి జుట్టు వరికల్లోనూ అదేజాతి వస్త్రాలతోనూ, ఆగరుడ ముక్కుపై స్వర్ణసులోచనాల్తోనూ వున్న, సుబ్బారాయుడు.

"నీ బుర్ర పెద్దది — లోపల సరుకు చిన్నది — మార్చండి పడక," అన్నాడు రాఘవయ్యగారు, కసురుతూ.

ఫోము పడక మార్చి మెత్తటి కృత్రిమ జూలు రోజాయిమీద ఆయిన్ని పడుకో పెడుతుంటే, అదీవద్దని మూలిగి, ఆ స్ఫటి కల్లాంటి పాముకళ్ళతో చురచుర చూస్తున్న రాఘవయ్యగార్ని చివరకు కటిక పట్టెమంచంమీదే పడుకోపెట్టారు, అందరూ కలిపి.

"ఎంత ధనం, ఎన్ని భోగాలున్నా ఏం ప్రయోజనం, అనుభవించంది! ఏనాడు యింత తింటానికి నోచుకోలేదు-యీనాడు ఏదీ యిమడకనేపోయె-చివరికి ప్రాణాని కింత సుఖమన్నా వుంటుందనుకున్న మెత్తటి పక్కకూడా వొద్దంటున్నారు-ఏమి చేయను?" అంటూ గుడ్లనీరు కుక్కుకుంది, భార్య రామలక్ష్మి.

కొంచెం తేరుకున్నాక, సుబ్బారాయుడూ, వెంకట్రటంగయ్యలను ప్రశ్నార్థకంగా చూశాడు, రాఘవయ్యగారు.

"చిత్తం, తమ మనసు గ్రహించి, వెంకట్రటంగయ్య సభను ఏర్పాటు చేయించి వార్ని అడగటమైంది; బకాయిలో వున్న ఆ రెండు నెలల జీతాలు-ముందర అందా లన్నారు-" అన్నాడు సుబ్బారాయుడు, మాటలు నెమరేసుకుంటూ.


"చిత్తం, తమ అస్వస్థత కారణంగా జీతాలివ్వడంలో స్వల్ప జాప్యం జరిగిందనీ, రేపో మాపో యివ్వనున్న ఆ రెణ్ణెల్ల జీతాల్లోంచి పూజల తాలూకు చందా తగ్గించు కుంటే, వారికీ అంతగా ఏమీ అనుపించ దనీ నచ్చచెప్పాను!" వివరాలు తెలిపాడు వెంకట్రటంగయ్య.

"ఓ పదిమంది ఎదురుతిరిగి మిగతావార్ని రెచ్చగొట్టాలని ప్రయత్నిస్తుండగానే వార్ని అక్కణ్ణుంచి తరలించాము; కాని వారు మనకు చాలాకాలంనుండి కావలసినవారై వుంటంలో సమయం సద్వినియోగపర్చుకునేందురు వార్ని 'రైటింగు' కేసుల్లో యిరికించాల్సి వొచ్చింది మరి-"సారాంశం తెలిపాడు సుబ్బారాయుడు.

"చూశారా సుబ్బారాయుడుగారూ-నీతీ నిజాయితీ న్యాయం, ధర్మం-ప్రత్యక్షంగా మన కళ్ళముందర ఎలా అమలు జరుగుతున్నదో?" అన్నాడు రాఘవయ్య గారు, క్షీణ స్వరంతో.

"చిత్తం, తమ ఆంతర్యం-?" గుటక మింగాడు సుబ్బారాయుడు.

"ఎన్ని ఏళ్ళనుంచో నా పరిశ్రమల్లో పనిచేస్తున్నవార్ని-ఎక్కడా నాగా అంటూ లేకుండా-(కొన్ని విషమ పరిస్థితుల్లో మిన హాయించి) ప్రతినెలా వారివారి జీతాలు పువ్వుల్లో పెట్టి యిస్తూ రావడం మీకు తెలుసుగదా?ఆ డబ్బుల్తో వారివారి భార్యా బిడ్డలు ఎంత సుఖంగా జీవిస్తున్నారో మీరు చూస్తున్నారుగదా? స్ట్రయికులంటూ చేసినప్పుడు గత్యంతరంలేక కొందర్ని బయటికి పంపుతే-పాపం వారి భార్యాబిడ్డ లొచ్చి నా కాళ్ళావేళ్ళా పడుతుంటే-నే నెంత బాధపడేవాడినో మీరు గమనిస్తుండే వారుగదా? నన్ను వేధించటానికి కాక



బోతే-యివాళ వారలా అఘాయిత్యం చేయటం దేనికి చెప్పండి?" అన్నాడు రాఘవయ్యగారు, విచారంగా.

"చిత్తం, తమ మనసు వెన్నపూస లాంటిదని లోకం అనుకుంటుంది!" అన్నాడు సుబ్బారాయుడు.

"తమ సత్వర పూర్ణారోగ్య నిమిత్తం భగవద్ ప్రార్థనలూ పూజలూ హోమాలూ జరిపించేందుకు ఫిట్టర్లు, టాంకర్లు, వెల్డర్సు, మౌల్టర్సు, ఆయిల్‌మన్‌లు, డ్రిల్లర్లు, ఫోర్‌మన్‌లు, డ్రయివర్లు, హెల్పర్లు, కూలివారు, ఇంజనీర్లు, ఆఫీసు గుమాస్తాలూ వగైరా మొత్తం పదివేల మంది నుండి, తాహతులవారీగా, అయిదూ పదీ ఇరవైలు, వారికి ముట్టవలసిన రెండు నెలల జీతాలనుండి పూజల చందా మినహాయింపులు ఏర్పాటుచేశాము!" వివరాలు తెలిపాడు వెంకట్రంగయ్య.

"నేను నిమిత్త మాత్రుణ్ణి—ఈశ్వరాజ్ఞ లేంది ఈగైనా ఎగరదు! మీరు వెళ్ళి రండి—" అన్నాడు రాఘవయ్యగారు, తన కుటుంబ సభ్యులవేపు తలతిప్పుతూ.

"మిమల్ని యివాళ ఎందుకు పిలిపించానో మీకు—తెలిసే అవకాశంలేదు—కాని కొన్ని వూహాలు చేయగలరు— ఆరు నెల్ల నుండీ నేనీ మంచం మీద వేళ్ళాడ్డం వల్ల—" కుటంబంతో మాట్లాడటం ప్రారంభించాడు, రాఘవయ్యగారు.

"నా జీవితం ఒకే ధ్యేయం ఒకే లక్ష్యంతో నడిచింది. ధనార్జనకు నేను చేసిన వ్యాపారాలూ అందుకు తీసుకున్న చర్యలూ అన్వేషించని మార్గాలూ—దిగ విడిచినవి బహుశ ఏమీ మిగిలుండవు! ధన శక్తిని మించిందీ అది సాధించనిదీ యీ భువిలో మరేదీ లేదనే జ్ఞానం చిన్ననాటి నుండీ నాలో పెంపయి, లోతుగా నాటుకు పోయింది! యీ జ్ఞానార్జన గురించి ఎవరైనా తప్పుపడ్తే వార్ని వెర్రికుట్టల కింద జమకట్టండి! యీ జ్ఞానంలోని ఒక నిత్యాగ్ని హోమం, నాకొక ఉక్కు కవచంగా పనిచేసింది!

"నేను నిజంగా వ్యాధిగ్రస్తుణ్ణే; ఏనాడో మృత్యువాత పడవలసిన వాణ్ణి కూడా! నిదర్శనకు నా డాక్టరు స్పెషలిస్టులే సా

్యం! కాని, ధనార్జనాగ్ని నాలో ఎంత లమైన శక్తిగా రూపొందిందంటే, నన్ను బలిద్దామనొచ్చిన మృత్యుదేవతను తం తారెత్తించిందని నేను నమ్మిన త్యం! యీ సంఘటనపై శాస్త్రపరిశోధ లు జరిగితే నేనాశ్చర్యపడను! కమ్మని ంగీతం వింటే ఆవులు అధికంగా ాలి స్తాయని శాస్త్రజ్ఞులు రుజువు చేశారు! ా మనస్థితీ ఆ తెగదై ఎందుకు వుండ ాడదూ?

"పిచ్చుముండా కొడుకులు — తాము వైద్యంలో స్పెషలిస్టులమని ఆ డాక్టర్లు ్రవీగుతున్నారు! కాని నా వ్యాధి స్థితి కిందాన వారికంతుపట్టక గింజుకు ఛస్తు న్నారు—బైట పెట్టరుగాని!

"కాని, నా యీ కృత్రిమ స్థితి ఎక్కువ కాలం నిలిచేది కాదు-నా సహజ జీవశక్తులు ాడో ఎప్పుడో ఆరిపోయినందువల్ల నేను ాటిపోషేముందు నేనార్జించిన ధన క్తుల (యిది డబ్బుకు నా వాడుకపదం) రిరక్షణకు మీ వారసత్వాన్ని గుర్తుచేసి ొన్ని హెచ్చరికలు మీతో ముఖాముఖి తెలుపడమే నా కడసారి కోరిక. ఆ కోరిక ీర్తే నా ప్రాణి సుఖంగా వెళ్ళిపోతుంది!" అని తన రక్తబీజాలున్న తన కుటుం బాన్ని ఆశగా చూశాడు, రాఘవయ్య.

"మీ కోరిక తీరేందుకు మా ప్రాణా ొడుతాం, చెప్పండి మీ కోరిక" ముక్త కంఠంతో తెలిపారు కుటుంబ సభ్యులు, క్క కూతురు అరుణ తప్ప.

ఈ అపశ్రుతి రాఘవయ్యగారు గమనిం చక పోలేదు.

"రఘునారాయణా" జ్యేష్టకుమారు డితో ప్రారంభించాడు, రాఘవయ్యగారు "నీకు స్త్రీ వ్యసనం, మధుపానంపట్ల రంధి ఎక్కువ! కాని నీతీ అవినీతుల్ని గురించిన వ్యర్థ చర్చలు చేసే నైజం కాదు నాది. నీ అభ్యాసాలకు ధనావసరం మెండు! అందుకు నీ శక్తి ధారపోస్తావని నా నమ్మకం; కనుక నా ఆస్తి రక్షణకు వుండవలసిన బీజాలు నీలో వున్నయ్! కానీ యిందుకు తోడు నువు దైవకార్యాలు బహిరంగంగా ఎంత పెంచుకుంటే నీ స్థితికి అంత పుష్టి ఏర్పడుతుందని అనుభవపూర్వ కంగా నా సలహా.

"రామనారాయణా" రెండో కొడు కుతో అన్నాడు, రాఘవయ్యగారు "నీలో గుఱ్ఱం పందాల దీర్ఘవ్యాధి నీ రోమరోమా నికి పట్టింది! గుఱ్ఱాలు పరుగెత్తగలవనే విషయం మినహా వాటికి కొమ్ములున్న య్యో, ఏ కాళ్ళు బాగా ఎత్తుతయ్యో తెలుసుకునే వ్యవధి నాకు దొరికింది కాదు. నీలోకూడా ధనావసర బీజాలున్నాయి గనుక నీ అన్నకు చెప్పిందే నీకూ చెల్లు తుంది.

"రాజనారాయణా" మూడో కొడు కుతో అన్నాడు "ఉదయం" గంటలకు నీకు మనయింట్లో తెల్లవారి, కాలకృ త్యాలూ జపతపాలూ అల్పాహారాలతో నీ నిత్యజీవిత కార్యక్రమాలు క్లబ్బుల్లో ప్రారంభ మవుతయ్యనేది జగద్విదితం. నీకూ ధనతృష్ణ వుందిగాని అందుకు కావలసిన అమూల్య కాలవ్యవధి క్లబ్బుల పాలవుతున్నదనే చింతే నన్ను వేధిస్తున్నది. నా ఆర్జన సంప్రదాయాన్ని నువు నిలప లేవేమోనని నాకు సందేహాలున్నాయ్, ఏమిటి నీ సమాధానం?"

"నాన్నగారూ, మనదేశంలో మన సమాజంపై ఆర్థిక యాజమాన్యశక్తులున్న పెద్దలకు కూడలిస్తలం క్లబ్బులు! యీ పెద్దల సంపర్కాలూ మైత్రీ మనిషి మన గడకు క్షేమం అనీ వ్యాపార దక్షతకు యీ అభ్యాసం మొదటి మెట్టనీ నేను గ్రహించి, యీ పద్ధతనుసరిస్తున్నానని మనవి." వివరించాడు, రాజనారాయణ.

"నాయనా రాజనారాయణా, కొన్ని అమృతవాక్కులు నాచెవిన వేశావు! యింక నీగురించి నాకే శంకాలేక, అను మానాల్నిరద్దు చేసుకుంటున్నాను. మీ ముగ్గురు సోదరులు వెళ్ళచ్చు." అని భార

రామలక్ష్మి వేపు చూశాడు, రాఘవయ్య గారు.

"రామలక్ష్మి, నిన్ను నేను ఏనాడూ నీ తిరుగుళ్ళనుండి అదుపు చేసేందుకు ప్రయత్నించలేదు—నాకూ ఆ అలవాట్లు కొన్ని వుంటంవల్ల, నీకు నేను న్యాయం చేసేవెళతాను. నీకుకావలసిన సంఘాల్లోనూ పూర్వంలాగానే నువు యథేచ్ఛగా నీకాలం వెళ్ళబుచ్చవచ్చు — యికనీవు వెళ్ళు—" మెడతిప్పి కూతురు అరుణను చూశాడు, రాఘవయ్యగారు

"నువు పూర్తిగా చెడిపొయ్యావు!" సూటిగా ప్రారంభించాడు రాఘవయ్యగారు, అరుణకళ్ళల్లోకి చురచుర చూస్తూ.

"ఏ విధంగానో చెప్పండి?" అడిగింది అరుణ, కొంచెం ఆశ్చర్యపడ్తూ.

"నువొక గాంగులీడరూ, దగుల్బాజీ, సామ్యవాద కుట్రదారుతో భుజాలు పూసుకుంటూ వాడి కొంపవెంట తిరుగుతున్నావని తెలిసింది — కాని నువ్వు అదొక సరదగా భావిస్తుంటే మటుకు—అది వేరేవిషయం!" అరుణ కళ్ళల్లోకి పరీక్షిస్తూ చూశాడు, రాఘవయ్యగారు.

"నాకు ఎవరి భుజాలూ పూసుకుంటూ ఎవరి కొంపలెంటా తిరిగే సరదా అలవాట్లు లేవు నాన్నగారూ. మీరు ఎవర్నిగురించో పొరపాటున నాతో అంటున్నారనుకుంటా." అన్నది అరుణ.

"నేను వ్యర్థ ప్రసంగిని కాను, అరుణా. నేనెవర్నిగురించి మాట్లాడుతున్నదీ ఆ వ్యక్తి ఎవ్వరైది కూడా నీకు బాగా తెలుసు! నువు మన అంతస్తుకు తూగే ఎవరివెంట తిరిగినా నాకు బాధకలగదు, నువ్వా బాజారు గాడిద, పచ్చిరౌడీ—నా పనివాళ్ళను రేపి, వారివెనుకనుండి నాకు వ్యతిరేకంగా సమ్మెలనెగదోసే పుండాకోరు, రామశర్మవెంట నువు పడడంవల్ల నా తల ఎక్కడపెట్టుకున్నానో నీకు తెలుస్తోందా? యిప్పుడు చెప్పు నీ సభ్యతేమిటో?" క్షీణ స్వరంతో అరిచాడు, రాఘవయ్యగారు.

"ఇప్పుడర్థమైంది, ఎవర్నిగురించి మీరు మాట్లాడుతున్నదీ" రామశర్మ నా బాల్య

నిశ్శబ్ద కవచం

అడబాల

ఘనీభవించిన నిశ్శబ్దాల్ని
బిళ్ళలు బిళ్ళలుగా కోసి
నా చుట్టూ పేర్చుకుంటాను
ఎవడో ఓ మూర్ఖుడు
రూప లేని తన వాదనాఖడ్గాన్ని
నా మీదకంటా విసిరినప్పుడు
ఆ బిళ్ళలనే
కవచంగా అల్లుకుంటాను
క్షేమంగా తొడుక్కుంటాను

స్నేహితుడు, మీరుపయోగించిన దుర్భాష అతనన్నంటదని నాకు బాగా తెలును! అతను మానవతావాది, నిస్వార్ధి, సంస్కారం వున్న విద్యార్ధికుడు, యింకొకరి కష్టాలు తనవిగా భావించి శక్తికొద్దీ వారిని ఆదుకో గలడని మటుకే అతన్ని గురించి నాకు తెలుసు. అతని నిత్యకార్య కలపాల్ని గురించి నేను ఆరాలు తీయను. తీసినా అతన్ని గురించిన నా అభిప్రాయాలు మారే అవకాశం లేదు.. ఎవరి అంతస్తుల్ని బట్టి వారితో వూరేగే సభ్యత నాకింకా అబ్బ లేదనికూడా మీకు తెలుపగలను." అన్నది అరుణ, స్ఫుటమైన మాటల్తో.

"పూర్తిగా అర్థమైనది, నీ అనుకృతినే సభ్యత! మీ అమ్మకన్నా నీకబ్బిన వంశ భ్రష్టమైన సభ్యత రెండాకులు ఎక్కువ మోతాదులో వుంది! మన సంస్కృతీ మనసాహిత్యం, మన కళలంటూ పాపం మీఅమ్మ, ఎన్నిగడపలు తొక్కినా కొంచెం లౌక్యం కనబర్చేది! నీసంస్కారం పచ్చి నాటుసరకం—అరుబయట సరుకు—నేనా శించే నా రక్తం నీలో మచ్చుకైనా లేదు —నా సంపదలో భాగం అనుభవించే యోగ్యత నీకులేదు—నాదనేది చిల్లిగవ్వ కూడా నీకు దక్కదు—ఫో—" ఆవేశంలో రాఘవయ్యగారి కళ్ళు మసకలై—చీకట్లు కమ్మినై.

○ ○ ○ ○

"మా నాన్న నిన్నూ నన్నూ చాలా హీనంగా దూషించాడు!" అన్నది అరుణ, రామశర్మతో, దాపరికం లేకుండా.

"బహుశ నువ్వు నాతో బహిరంగంగా తిరగడం మీ నాన్న పరిభాషలో మహా దోషమై వుంటుంది — యీ విషయమై నిన్నెప్పుడో హెచ్చరిద్దామనుకున్నాను, అరుణా—కాని నాది స్వార్థ బుద్ధి—నన్ను తప్పుపట్టకు" అన్నాడు రామశర్మ.

"లేదులేవయ్యా, అందులో మన యిద్దరి స్వార్థంవుంది గనక నిన్నొక్కణ్ణే తప్పు పట్టుకోకు మరి! రామశర్మా, యివాళ మానాన్న మనసు చూసినంతగా ముందు ఏనాడూ అంత అవకాశం కలగ లేదు! ఆయనెప్పుడూ తన వ్యాపారాల్లో మునిగి తేల్తూ ఏ అర్థరాత్రో యింటికి వస్తుండంవల్ల మా మధ్య వుండవలసినంత సాన్నిహిత్యం ఏనాడూ లేకుండా పోయింది; యిన్నాళ్ళు దూరంగా వుండి పోయిన నాకు ఆయనెంతో గొప్పవ్యక్తిగా కనుపించేవాడు, ఆర్నెల్లపాటుగా ఆయన రోగాన పడున్నా కూడా తన వ్యాపార వ్యవహారాలు ఆరోగి పడక దగ్గరకూడా వెంటాడుతుంటంవలన మమ్మల్ని అక్కడ కూడా పిలిచెరగడు. యివాళ నాకా కొరత తీరింది!" అన్నది అరుణ విచారంగా.

"మీ నాన్న కోటీశ్వరుడు, ధనికుడనే వాడు అనేక మందికి అనేక రూపాల్లో కనుపిస్తాడు. యివాళ నువు తండ్రిగా ఆయన్ని ముందుకన్నాదగ్గరగా చూశావు; కాని ప్రథమంగా ఆయన మనసు నీముందు విప్పటంవల్ల నువు ఆశించిన — లేక వూహించిన నీతండ్రికి మారుగా యింకొక వింత రూపాన్ని చూసివుంటావు! కారణం

నీ తండ్రి సంస్కారానికి పూర్తిగా భిన్నమైంది, నీసంస్కారం !

"బ్రహ్మాండమైన "కాడిలాక్" కార్లో పోతుంటే వీధి జనానికాయన పూర్వజన్మ సుకృతుడు గానూ, మీ భవనం అంతస్తు మీద కనుపిస్తే "లక్ష్మీవర పుత్రుడుగానూ, సభల్లో అగ్రపీఠం అలంకరించి "జాతకుడు" గానూ, దగా సంస్థలకు 'దాత' గానూ, లంజకు 'ధనరాశి' గానూ, ఆఫీసు మేనేజర్లకు 'దీనబంధు' గానూ, ఫాక్టరీ శ్రామికులకు 'విలన్' గానూ, సాక్షాత్కరిస్తాడు, మీనాన్న !" అన్నాడు రామశర్మ.

"అర్థమైంది నీ చమత్కారం—చాలు ! నాన్న తన ఆస్తినుండి ఒక్కచిల్లిగవ్వయినా నాకివ్వనన్నాడు !" బయట పెట్టింది అరుణ.

"మీతండ్రి తన స్వార్జితంపై సార్వాధికారి !" అన్నాడు రామశర్మ.

"నా తండ్రీ తల్లీ అన్నయ్యలు రోజూ డబ్బునేవిధంగా వాడుకుంటున్నదీ అదిఎలా ఆర్జించబడుతున్నదీ కొంతనేను ప్రత్యక్షంగా చూసినందువల్లనో ఏమో నాకు ధనద్వేషం పుట్టిందని యివాళ తెలుసుకున్నాను ! నాన్న చిల్లిగవ్వన్నా యివ్వనంటుంటే నాకు చీమకుట్టినట్టన్నా అనిపించలేదు ! నేను మా వంశంలో చెడబుట్టినట్టుంది !" అన్నది అరుణ.

"అరుణా, నీలో నేను నిజమైన మానవరూపం సాక్షాత్కరించటం చూస్తున్నా !" అంటూ అరుణ మెత్తటి చేతిని తన చేతిలోకి తీసుకున్నాడు, రామశర్మ.

మనసు సంగతి

డా॥ జయానాగరాజ్

"జీవితంలో భంగపడి పోయాను....మీ హృదయంలో కొంత చోటు నాకివ్వరూ?...." అంటూ పుత్తరం రాసి ఆ మదనుని హృదయంతో బాటు శరీరాన్నీ....జీవితాన్నీ....కూడా పుచ్చుకుందా మదన మంజరి. బోలెడు (స) హృదయాలను వెతుక్కుంటూ, వెన్నంటుతూ వచ్చి, ఏ హృదయం కూడా నులివెచ్చగా వుండకపోయేసరికి ఈ మదనుని వళ్ళో వాలిపోయింది.... అతను అంతా మరచి ఒక బేలకు సహాయపడుతున్నానని తనమనసుకు కృత్రిమంగా నచ్చచెప్పుకొని ఆమె పన్నిన వలలో పడిపోయి చేసుకున్న భార్యను....కన్న బిడ్డలన్ను మరచి వాళ్ళకు అన్యాయం చేయలేదంటూనే ఈమె వెంటబడ్డాడు....

ఓడి స్త్రీ....అనాధ....తనభర్త ఆశ్రయాన్ని కోరింది....నేనివ్వలేని ఆనందం ఆ స్త్రీ యిస్తున్నదని....తన భర్త ఆనందమే తన ఆనందం....కావాలంటే తన భర్త జీవితమార్గం నుంచి తాను శాశ్వతంగా వెళ్ళిపోగలదు....తనకా సంతృప్తి చాలు" అని అనుకునే అపర అరుంధతి మదనుని భార్య....ఇది ఒక త్రికోణం....మదన మంజరికి పదిహేనోఏట వివాహమయింది.... పుట్టింట నుంచి మెట్టినింటికి మార్చింది మకాం....వ్యాపారం చేసుకొని ఏ రాత్రో వచ్చే భర్తకు సపర్యలు చేయలేక పోయింది....తననుకున్న ఆనంద జీవితం .... కలల బ్రతుకు....కల్ల అయ్యింది....తను వూహించిన జీవితానికి చాలా దూరాన వుండి పోయింది తను....ఇద్దరు పిల్లలను కనిన తరువాత భర్తను వదలి తల్లిదండ్రుల వద్దకు కూడా పోకుండా తన కలలను వెదుక్కుంటూ వచ్చేసింది....చదువు అంతగా లేదు .... ఉద్యోగం లేదు....ఒక యవ్వనం తప్ప మరేమీ లేని ఆమెకు ఆశ చావలేదు....ఉద్యోగం పేరట శరీరాన్ని అమ్ముకోవటం నేర్చుకుంది....పోలీసు



రెయిడ్‌లో కటకటాల వెనక చేరగ.... పట్టువదలని ఆమె, కన్నీరు కార్చింది.... కామాక్షి కన్నీరు చూచిన కరుణామయుడొకడు ఆమెను విడిపించి వెంట బెట్టుకొని వెళ్ళాడు....ఉద్యోగం యిప్పించాడు.... ప్రతిఫలం కోరాడు....కొన్నాళ్ళు గడిచి పోయింది. పాత ఒక రోతకదా..ఉద్యోగానికి బస్సుమీద పోతూ బస్సు డ్రైవర్ని "నా జీవితం కూడా నడిపించవా...." అని అడిగింది....అతను ఆమెకో ఉద్యోగం చూసిపెట్టి—ఆమెతో గడపసాగాడు.... పాతజీవితానికి స్వస్తిచెప్పి ఈ క్రొత్తవ్యక్తి హృదయంలో చోటుచేసుకుంది.... తన పిల్లలను తనవద్దకు తెప్పించుకొని "అనాథలు అక్కపిల్లలు" అని చెప్పుకుంటూ తను చేస్తున్న త్యాగాన్ని నలుగురికీ నచ్చేటట్లు చెప్పుకుంది.

క్రమంగా ఈ జీవితంకూడా వెగటనిపించింది....ఏ అచ్చటా ముచ్చటా లేని జీవితం....ఒక బస్సు డ్రైవరుతో సంపర్కం ....ఎలాగో ఈ అనుబంధాన్ని తప్పించుకుని తాను బాలాకుమారిననీ వివాహం కాలేదనీ ....చెప్పుకుంటూ మరో కంపెనీలో వుద్యోగం తెచ్చుకున్నది .... వుద్యోగం రాగానే మామూలు మూగగా కూర్చున్న మదనని చూచింది....చూచిన వేళావిశేషమేమో....హృదయంలో చోటు కావాలని అడగగానే కాదనకుండా తనహృదయమే గాక తన శరీరాన్నికూడా యిచ్చివేశాడు....అతని జీవితమంతా ఆక్రమించుకొని కూర్చుంది ఆమె....క్రమేణా నిజం తెలిసింది...."ఏమిటిది ?" అని అడుగుతే నాటకం ఫక్కీలో....నాలుగు సినిమా డైలాగులు విసిరి...."నాథా....ప్రియా.... నా రాజా...." అని అంటూ కల్పించి కట్టు కథలాగా చాలా దీనాతి దీనమైన కథను కన్నీళ్ళమధ్య....వెక్కిళ్ళ మధ్య చెప్పుతూ అతనిని నమ్మించింది....కష్టాలలో ఆదుకున్న మదనుకు ఆమెలోని తాపాన్ని తగ్గిస్తున్నా అప్పుడప్పుడు అనుమానాలకు గురి అవుతున్నాడు...." రక్షణ కల్గించిన వానినే భక్షణచేసి నాకు కాకుండా చేయడం న్యాయమా ...." అని రాసిన అతని భార్యకు "నీ భర్తను నీ కప్పగిస్తానులే" అని అంటూనే, అతను చేజారి పోతాడేమో నని అతని బలహీనతలను కనిపెట్టి కంపెనీలో జరిగిన చిన్న ప్రమాదంలో గుడ్డిదై కూర్చుందామె....దానితో కంపెనీ వారి సానుభూతి దొరికింది.... "ఏమైతే ఏమి .... ఎంత చెడ్డదయినా.... గుడ్డిదాన్ని వదిలేసే నరరూప రాక్షసుణ్ణి కాను—" అని తన అభిమతాన్ని తెలిపాడు మదనుడు....ఆమె రొట్టె విరిగి నేతిలో పడింది....మొత్తానికి తనకు కావలసింది ప్రస్తుతం మదనుని తనగుప్పిట్లో వుంచుకోవడం .... అదే ఆలోచించి సాధించింది....దీనినే Malingaing— అంటే తనకు కావలసింది జరిగేవరకూ చక్కగా ఒక నాటకం ఆడడం అన్న మాట. ఒకరిని నమ్మించి....లేనిది వున్నట్లుగా నటించి ప్రపంచాన్నే బోల్తా కొట్టిస్తారిలాంటి వారు....ప్రపంచంలో యిలాంటి వారెందరో !!.... *

పాఠకులకు ఓ గమనిక :


శ్రీమతి జయా నాగరాజ్ నిర్వహిస్తున్న "మనసుసంగతి" శీర్షిక ఈ సంచికతో నిలిపివేస్తున్నాము. "మనసు సంగతి"ని ఇన్నాళ్లూ ఇంత చక్కగా వివరించిన శ్రీమతి జయా నాగరాజ్‌గారికీ, ఇంతగా ఆదరించిన పాఠకులకూ జ్యోతి కృతజ్ఞతలు తెలుపుకుంటోంది.

-సం.

సంగ్రామ దీపం!

'నమ్మి'

ముందు తరాల రుధిరతైలంతో
వెలిగించి తెచ్చుకున్న సంగ్రామ
దీపాన్ని
మన 'చిన్న'లకు అందించేందుకు
త్యాగాల పాదాలతో నడుద్దాం
అది జీవిత కాలమైనా
జీవితం నెత్తుటి మడుగయినా-
ఎడారిలాటి జీవితాలపై
సమానత వర్షమై కురిసి
చైతన్య సారాన్ని కలిగించినవాళ్లు
గీతాబోధల చలువతో
పుట్టుకొచ్చిన పుట్టగొడుగుల్లాంటి
విల్లాల,
పునాదుల ధ్వంసించడానికి
తుఫానులైనవాళ్ళు-
అసమానతల అసహజ కల్మష
వాతావరణంతో
సమాజం ఊపిరితిత్తులు
ఉక్కిరిబిక్కిరౌతూంటే
మృత్యువునే సంహరించేందుకు
ఆయుధపూజ చేసి
కొడవళ్ళై, గొడ్డళ్ళై నిర్మల
ప్రభంజనాలై లేచినవాళ్లు
గాలిలో-నీటిలో-వెలుగులో
ప్రతి అడుగులో కన్పిస్తారు
ఆవాహన చేసుకో!
ప్రమిదలో మరో తైలపు చుక్కవై
సర్వశ్రామిక సంక్షేమాశయంకోసం
చీకట్ల చీల్చే
ఈ సంగ్రామ దీపాన్ని
ముందుకు మరో అడుగు తీసుకుపో
అది జీవిత కాలమైనా
జీవితం నెత్తుటి మడుగైనా!



శుభ్రమైన తాజా శ్వాస...
ఆరోగ్యంవిందే గట్టి పళ్ళు
కోల్గేట్
డెంటల్ క్రీమ ఫలితం
ప్రతిసారి భోజనం చేసిన తర్వాత కోల్గేట్‌తో మీ పళ్ళను తోముకుంటే, కోల్గేట్ ప్రపంచమంతటా దంతవైద్యులు సిఫారసు చేసే తీరులో మీకు రక్షణ సమకూరుస్తుంది.
మీ పళ్ళలో మిగిలిపోయే ఆహారపు అణువులలో బాక్టీరియా పెరుగుతుంది. అవి ముందు నోటి దుర్వాసన అపైన బాధాకరమైన దంతక్షయాన్ని కలిగిస్తాయి.
అందుకే మరి ఎప్పుడూ భోజనంకాగానే కోల్గేట్‌తో తోముకోవడం సరైన మార్గం. అది మీ శ్వాసను తాజాగా రూపొందించేందుకు, పళ్ళను తెల్లగా మెరిసేలా చేసేందుకు దంతక్షయాన్ని ఎదిరించేందుకు అమోఘమైనదని రుజువయింది.
కోల్గేట్ యొక్క నమ్మకమైన మాత్రీకరణ ఎలా పని చేస్తుందంటే:
మీ పళ్ళలో ఇరుక్కుపోయిన ఆహారపు అణువులలో దుర్వాసన, దంతక్షయాన్ని కలిగించే బాక్టీరియా పెరుగుతుంది.
కోల్గేట్ యొక్క సాటిలేని వర్ణకల నురుగు బాగా తోముకుంటే హానికరమైన ఆహారపు అణువులను, బాక్టీరియాను తొలగిస్తుంది.
ఫలితం: ఆకర్షణీయమైన తెల్లని పళ్ళు, శ్వాస తాజాగా ఉందన్న నమ్మకం, దంతక్షయంనుండి రక్షణ.
కోల్గేట్‌లోని తాజా మింటు రుచివలన బ్రష్ చేసుకుంటున్నప్పుడు ఎంతో హాయి.
నోటి దుర్వాసనను ఆపండి...
కోల్గేట్ డెంటల్ క్రీమ్‌తో
దంతక్షయాన్ని ఎదుర్కోండి!
Colgate
DENTAL CREAM
STOPS BAD BREATH
పరిపూర్ణమైన దంతరక్షణ కోసం
కోల్గేట్ ప్రైగార్డ్ టూత్‌బ్రష్‌లనే వాడండి.
మూడింతలు మేలైనవి
1 పళ్ళ ఎనామెల్‌కి రక్షణ
2 పళ్ళ పొరలారినుండి రక్షణ
3 చిగుళ్ళకు రక్షణ
DC.G.74 TL

సీరియల్
సౌభాగ్యలత

ఆరెకపూడి (కోడూరి) కౌసల్యాదేవీ రామశాస్త్రి

(గత సంచిక తరువాయి)

రోజులు గడిచినకొలదీ ఆ భావం బలపడసాగింది. ఒకరి నొకరు విడిచి వుండ లేనంత సన్నిహితంగా వచ్చారు.

శశిరేఖ ఎమ్మే ఫైనలియర్ పరీక్షలు సంతృప్తికరంగా వ్రాసిన సంతోషంలో కబుర్లు చెప్పుకుంటూ పరధ్యానంగా నడిచి వస్తున్నారు, శశీ శ్రీమంత్‌లు....

కొంతసేపటికి శ్రీమంత్ వెనుకనుండి ఏవో అల్లరి మాటలు వినరాగా వెనుదిరిగి చూచాడు.

"దేవదాస్ పార్వతి!"

"రోమియో జూలియట్!"

"లైలా మజ్నూ!"

శ్రీమంత్ తిరిగి చూడగానే అన్ని గొంతులూ అణగిపోయాయి. మరలా యథాప్రకారం కబుర్లలోపడి నడుస్తూండగా అల్లరిగా బిగ్గరగా ఈల వినవచ్చింది. అంతలోనే ఒకడు రయ్యిన సైకిల్‌పై, శశిరేఖను ఇంచుమించు రాచుకుంటూ పోయాడు, "హల్లో మైడియర్ క్లియోపాత్రా!" అంటూ.

అదరిపాటునుండి శశిరేఖ తేరుకుని చూచే సరికి ఆ అల్లరివాడు శ్రీమంత్ చేతిలో దెబ్బలు తింటున్నాడు.

"పోనిద్దూ పద," మెల్లగా అన్నది శశిరేఖ పళ్ళ బిగువున శ్రీమంత్‌తో. ఇంటికి వచ్చాక అడిగాడు శ్రీమంత్.

"ఎందుకు వాడిని వదలమన్నావు?"

"ఎందుకు?! నలుగురూ వింటారు-నాన్నగారి చెవిని కూడా జేరుతుందని."
నవ్వేశాడు శ్రీమంత్ గుంభనంగా.

"చూశావా? మరి ఆరోజు "ఆఫ్టారాల్ మగవాడు........" అంటూ యేమేమో అన్నావ్? నేను తన్నినట్టు వాడిని నువ్వు ఎందుకు తన్నలేదు? సుకుమారివి గనుక! ఆడపిల్లవు గనుక! అందుకే అల్లరి ఎందుకులే అనికూడా అంటున్నావ్."

శశిరేఖ ఏమీ మాట్లాడలేదు.

కానీ శ్రీమంత్‌ను ఆరాధనగా చూస్తుండిపోయింది. అతడిపై స్నేహభావాన్నిమించిన మరో భావం కలిగింది, మొదటిసారిగా. అయితే ఆ భావానికి ఓ నిర్దిష్ట రూపం లేదు.

స్నేహితులంతా విహార యాత్రలకు వెళ్ళితే ఆ యిద్దరూ కలియక ఏ నది ఒడ్డునో కబుర్లతో కాలక్షేపం చేసేవారు. ఆ కబుర్లలో ఎన్నో వాదోపవాదాలు, తర్క-వితర్కాలూ దొర్లిపోయేవి. అభిప్రాయాలు ఏకీభవించినా, లేకున్నా ఒకరిపై ఒకరకి గౌరవాభిమానాలు వుండేవి.

మరికొంతకాలానికి ఆ అభిమానం రూపాంతరం పొంది అనురాగంగా మారి వుండేది.

కానీ సరిగా ఆ సమయంలోనే శశిరేఖ జలజ యింట మహేష్‌ను తొలిసారిగా చూడడం జరిగింది. శశిరేఖకు, పూర్ణచంద్రబింబాన్ని రాహువు ఆవరించాడు.


క్రొత్తగా రెక్కలు వచ్చిన పక్షిపిల్లకు ప్రపంచం అందంగా కన్పించుతుంది. ఎపుడెపుడు ఎగిరి ఆ లోకమంతా విహరించుదామా అని ఆరాటం చెందుతుంది. కన్య శశిరేఖ మనఃస్థితీ అలాగే మారింది.

విదేశాలలో వర్తక వాణిజ్య సంబంధమైన చదువులో డిగ్రీ పొంది తిరిగి వచ్చిన మహేష్ శశిరేఖ మనసులోని శ్రీమంత్‌ను త్రోసిరాజన్నాడు.

శ్రీమంత్ నిరుద్యోగి, నిర్ధనుడు. ఉద్యోగాన్వేషణలో వున్నాడు. శశిరేఖ కాలక్షేపానికంటూ ప్రక్కవూరిలో ఓ కాన్వెంటులో టీచర్ ఉద్యోగం ప్రారంభించింది.

నిజానికి ఉద్యోగంపై అభిలాష కాదు, మహేష్‌ను తరచు కలుసుకొనే అవకాశం కోసం. నిజానికి ఆ ఉద్యోగం యిప్పించినదీ మహేషే. అతడి పరిచయస్థులదే ఆ కాన్వెంటు. ధనికుడైన మహేష్‌కు రోజూ కారులో వెళ్లి శశిరేఖను కలసి రావడం మంచినీళ్ళ ప్రాయం.

తరచూ షికార్లూ, సినిమాలూ, ఖరీదైన హోటళ్ళలో భోజనాలూ.
ఇవి శశిరేఖ అంతస్తుకు క్రొత్తకాదు.
అయితే శ్రీమంత్‌కు ఈ విధంగా తనను దర్జాగా తిప్పగల స్తోమతు లేదు.



ఎంతసేపూ నది ఒడ్డున కూర్చుని కబుర్లు చెప్పమంటే చెబుతాడు. శ్రీమంత్ యెడల చిన్నచూపు ప్రారంభమైంది శశిరేఖకు.

'శ్రీమంత్‌తో షికార్లూ, కబుర్లూ మహేష్‌తో గడిపినట్లు ఉల్లాసభరితంగా వుండవు. మహేష్‌కు మనోరంజకంగా ప్రవర్తించడం తెలుసు. శ్రీమంత్ ఎంతసేపూ నీతీ, నియమం, హద్దులూ అంటూ మందకొడిగా వుంటాడు. రెండు నెలలలోనే మహేష్ ఎంత దగ్గరగా వచ్చాడు!'

శ్రీమంత్ శశిరేఖ మనసునుండి పూర్తిగా వైదొలిగాడు. మహేష్ ఆ స్థానాన్ని ఆక్రమించాడు.

9

'ఒక వ్యక్తిపట్ల ఆరాధన యింత త్వరగా ఎలా అంతర్ధానమొందుతుంది? ఆరాధించిన వ్యక్తియెడల అనురాగం ఎలా అంతమౌతుంది? అంతస్థులతో, ముడిపడిన అభిమానం ఆయుష్షు అత్యల్పం కాదా!'

ఒక్కసారిగా అంచనాలూ, ఆశలూ తలక్రిందులై శ్రీమంత్ అంతరంగాన్ని అయోమయం చేశాయి.

ఆఫీసులో వున్నా, ఇంటివద్ద వున్నా అతడిని వేధిస్తున్న ప్రశ్న ఒక్కటే-

'శశిరేఖ యింత అల్పబుద్ధిని ఎలా ప్రకటించగల్గింది? లేక నేనే ఆమెను అపార్థం చేసుకుంటున్నానా?'

'ఆమె అభీష్టం ఆమెది కావచ్చు. కానీ నన్నింత ఘోరంగా అవమానిం

చడం దేనికి? నా కర్తవ్యమేమిటి? ఈ అవమానాన్ని సహించి ఊరుకోవడమా లేక ప్రతిఘటించడమా? ఏనాటినుండో తామిరువురినీ ఒకటిగా ఊహించుతూన్న స్నేహబృందంలో, బంధువర్గాలలో యిదెంత పరిహాసపాత్రంగా పరిణమించు తుంది!'

"శ్రీమంత్! ఏమిటా పరధ్యానం?"

తోటి ఉద్యోగులు రెండుసార్లు హెచ్చరించిన పిమ్మట ఈ లోకంలోకి వచ్చింది శ్రీమంత్ మతి.

"తలనొప్పిగా వుంది. జ్వరం వస్తుందేమో?" అన్నాడు శ్రీమంత్.

ఆ రోజుకు సెలవు తీసుకొని యిల్లు జేరాడేకానీ అతని మనసు స్థిమితంగా లేదు. అహరహం ఒకటే ఆలోచన.

'శశిరేఖతో మరొక్కసారి మాటలాడాలి' అనే నిశ్చయం బలీయమైనది.

శశి యింట లేదని తెలిసింది.

ఎక్కడికి వెళ్లివుంటుందో అతడు గ్రహించగలడు. ఆ ఊళ్ళో యువక లోకం సాయంత్రాలు గడపగల తావు నదీతీరం ఒకటే. కాళ్ళు తమంతట తామే అటు దారి తీశాయి.

అంచనా తప్పలేదు.

శశిరేఖ, వకుళ, జలజ మరో నలుగురమ్మాయిలు అక్కడ కూర్చుని సరదాగా కబుర్లు చెప్పుకుంటున్నారు.

శ్రీమంత్‌కు కర్తవ్యం స్ఫురించలేదు. అందరిలోవున్న శశిరేఖతో ఎలా మాట్లాడాలి!

అతడిని చూచిన వకుళ లేచి చెంతకు వచ్చింది—శశిరేఖ ముఖం త్రిప్పు కొంది

"ఆఫీసునుంచి ఈరోజు తొందరగా వచ్చావా శ్రీమంత్?" వకుళ ఆప్యా యంగా పలుకరించింది.

"ఔను, శశితో కొంచం మాటలాడే పని........." అసంపూర్తిగా వదలివేశాడు.

వకుళ కనులలో తత్తరపాటు స్పష్టంగా కానవచ్చింది.

గ్రహించినా లక్ష్యపెట్టలేదు—స్థిర నిశ్చయంతో వచ్చిన శ్రీమంత్.

దూరాన మహేష్ కారు హారన్ వినిపించింది.

పురి విప్పిన నెమలిలా అటు ఆత్రంగా చూసింది శశిరేఖ.

స్నేహ బృందమంతా తిరిగి వెళ్ళిపోయే సన్నాహంలో వున్నారు వెంట తెచ్చిన ఫలహారాలూ పానీయాలూ సర్దుతూ.

కారు ఆపి దిగి వస్తూన్న మహేష్‌కు ఎదురు నడుస్తూన్న శశిరేఖ దారికి అడ్డుగా నడచి ఆపాడు శ్రీమంత్.



అపూర్వమైనది లిరిల్. పచ్చని తరంగరేఖలు.
నిమ్మకాయల్లోని తాజాదనపు ఉత్సాహంతో.
చురుకైన, పులకరింపజేసే లిరిల్ మిమ్మల్ని
నవనారిగా రూపొందిస్తుంది.

లిరిల్

తాజాదనపు సబ్బు — నిమ్మకాయల తాజాదనపు ఉత్సాహంతో

[illegible]-L.R. 27-1710 TL

హిందూస్థాన్ లివర్ వారి విశిష్ఠ ఉత్పత్తి

"శశీ!"

శశిరేఖ మొదట కలవరపాటుతో చూచింది. తర్వాత తిరస్కారంగా చూచింది.

"ఏమిటి?" అన్నది కరకుగా.

"కొంచెం మాట్లాడాలి."

"ఏమిటో ఆ అర్జంటు?"

"అర్జంటూ కావచ్చు. అనుకుంటే ఆఖరుసారీ కావచ్చు." విష్కర్షగా అన్నాడు.

"అదీ అవసరం లేదనుకుంటే?" పెంకెగా అన్నది శశిరేఖ.

"వున్నది." ఖచ్చితంగా అన్నాడు శ్రీమంత్.

ఈలోపుగా మహేష్ కారుహారన్ నాల్గుసార్లు విన్పించింది.

శ్రీమంత్ సరకు చేయలేదు.

శశిరేఖ కంగారుగా చూచింది.

"ఏమిటాలస్యం?" మహేష్ దిగివచ్చాడు అసహనంగా.

"ఆ(........నాకు తెలిసినాయన. మా ప్రక్కయిల్లే. శ్రీమంత్ అని చెప్పానే........ఈయనే. నేను ఇతని జీప్‌లో ఇంటికి వెళ్తాలే మహేష్. ఈ రోజుకు వాళ్లూ, నీవూ వెళ్ళిపోండి."

చుట్టూచూచి ప్రశ్నార్థక వదనంతో నిలిచాడు మహేష్, "జీప్ వంటి పదార్థం ఏదీ ఈ చుట్టుపట్లలేదే?" అంటూ.

శశిరేఖ ఎగతాళిగా "అదంతేలే, నీవువెళ్ళు" అన్నది.

భుజాలెగురవేసి, "నీయిష్టం" అనేసి, శ్రీమంత్ దెస సంశయాత్మకంగా చూచి వెళ్ళిపోయాడు మహేష్.

అంతవరకూ క్రోధావేశాలను ప్రయత్నపూర్వకంగా అదుపులో వుంచుతూ మౌనం వహించాడు శ్రీమంత్.


"నేను జీప్‌లో రాలేదు. నడిచే వచ్చాను" అన్నాడు.

"ఓ!" ఆ విషయం అపుడే గుర్తించినట్లుగా అన్నది శశిరేఖ. "యేమోలే నాకేం తెలుసు? ఉద్యోగికీ కారు డ్రైవరుకూ తేడాలేదన్నమాట!"

దెబ్బతిన్నట్లు చూచాడు శ్రీమంత్.

మాటలు మఱచినట్లుగా శశిరేఖ దెస మూఢుని వలె చూస్తుండిపోయాడు కొంత తడవు.

"ఐ యామ్ సారీ, వెరీ వెరీ సారీ శశీ. అసలు నువ్వు నేనెరిగున్న శశివేనా అని అనుమానంగా కూడా వున్నది. ప్లోసీయ్, గతాన్ని విస్మరించడం యింత తేలికనీ, సాటివారిని యింత క్రూరంగా హేళన చేయగల వారుంటారని గానీ పూర్వం తెలియదు. మంచి గుణపాఠమే నేర్పావు. థాంక్స్."



అంతా చూస్తున్న వకుళ ఎద వ్యధా భరితమైంది, శశిరేఖ తనలో తాను విజయ గర్వంతో నవ్వుకున్నది.

"మనమూ, శ్రీమంత్ చిన్ననాటి నుండీ ఆడీ పాడీ కలసి పెరిగిన వాళ్ళమని మరచిపోతున్నావ్ అక్కా" నిష్క్రమిస్తూన్న శ్రీమంత్‌నే చూస్తూ బాధగా అన్నది వకుళ.

"అందుకని? అతడి కేమైనా నివాళులు అర్పించాలా?" శశి దూకుడుగా అన్నది.

"అవసరం లేదు. సరసంగా మాట్లాడి సజావుగా సమాధానాలిస్తే చాలు"

"చాలు, కట్టిపెట్టు నీతిపాఠాలు"

10

"వకుళా! మీ నాన్న వున్నాడామ్మా యింట్లో?"

సోఫా కుషన్స్‌కు కవర్లు తొడుగుతూన్న వకుళ తిరిగి చూచి ఖంగారు పడింది.

కోటయ్యా, శ్రీమంత్ కలసి వచ్చారు! ఎందుకో?

"నిన్న శ్రీమంత్‌తో అక్క ఘర్షణ పడటం నాన్నగారికి తెలియదు. ఇప్పుడు తెలిసిపోతుంది. అన్నీ తెలిసిపోతాయి"

శ్రీమంత్ వదనం చాలా గంభీరంగా వున్నది. గోడలవైపు చూస్తూ

నిలుచున్న అతడిని చూచి వకుళ గాఢంగా నిట్టూర్చింది.

సముద్రమంత గంభీరుడు. ఎంతటి హాలాహలమైనా ఆ ఎదలో గుప్తంగా దాగి వుండగలదు.

తండ్రీ కుమారులు కలసి రావడం రఘురామయ్యనుకూడ కలవరపరచినా పైకి సాధారణంగానే అడిగాడు నవ్వేస్తూ-

"ఏమోయ్? ఇద్దరూ ఒకేసారి విచ్చేశారు?"

కోటయ్యకు అవకాశ మీయకుండా శ్రీమంత్ మాట్లాడాడు.

"చెల్లాయి శారద పెళ్లి కుదిరిందండి"

"ఔను. ఏనాడో కుదిరి వున్నది గదా!''

"అందుకు వచ్చిన ఆటంకాలు కూడ మీకు తెలుసుకదా? వారి కివ్వాల్సిన కట్నకానుకలూ, పెండ్లిఖర్చూ కలసి పదిహేనువేలు కనీసం కావాలి"

"ఔను''

"అవి ఎప్పటికో సమకూడగలవనే ఆశతో నాన్నగారు యింతవరకూ జాప్యం చేస్తూ వచ్చారు. కానీ అవతలవాళ్లు ఎన్నాళ్లు ఆగుతారులెండి. ఇల్లు అమ్మి వివాహం కానిచ్చేద్దామని నిర్ణయించుకున్నాము''

''ఆ! ఇల్లు అమ్మడమా?" మూర్ఖులను చూచినట్లు చూచాడు రఘురామయ్య.

బాధ్యత అంతా కుమారునిపైనే వదలినట్లు మౌనంగా తలవాల్చుకు కూర్చున్నాడు కోటయ్య.

శ్రీమంత్ రఘురామయ్యతో అన్నాడు : "సరే చెప్పండి? ఎన్నాళ్లు ఆగినా అంతకంటె మరో మార్గం ఏముంటుంది?"

రఘురామయ్య నేరస్థునిలా తల వాల్చుకున్నాడు.

శశిరేఖ శ్రీమంత్‌కు నిష్కర్షగా వివాహ విషయంలో తన వ్యతిరిక్తతను తేల్చివేసి వుంటుందని అతను గ్రహించగలిగాడు.

"శారద పెండ్లి అయి భర్త యింటికి వెళ్లిపోతే నేనూ నాన్నగారూ మిగులుతాం. ఏదో ఒక అద్దె యింట్లో కాలక్షేపం జరిగిపోతుందండి. ఇంటికి మీరే తగిన ధర నిర్ణయించి, మా బాకీ మినహాయించి మిగిలినది యివ్వండి. ఈ సహాయం తప్పక చేస్తారనే ఆశతో వచ్చాను"

దెబ్బతిన్నట్టు చూశాడు రఘురామయ్య.

"నేనుండగా అంత కష్టమెందుకు శ్రీమంత్? నీవు చిన్నవాడివి గనుక అలా మాట్లాడగలిగావు. కోటయ్య యింటిని నేను చేజేతులా అమ్మించగలనా? మా స్నేహం అటువంటిదేనా? నా కివ్వవలసిన ఋణానికేముంది? తీరితే తీరుతుంది-లేకుంటే లేదు! దానికోసం ఇల్లు అమ్మవద్దు. శారద వివాహం జరిపించుదాం. త్వరలో ఏ ముహూర్తం దగ్గరైతే అదే పెట్టించుదాం''


"మమ్మీ, ఈ దురద,
మంటను ఎలాగైనా ఆపవూ."
నైసిల్
ఉపయోగించండి
అతి శీఘ్రంగా
ఉపశమనమునిచ్చే
చెమటకాయల పౌడర్.
Glaxo
2 రకాల
డబ్బీలలో
దొరుకుతుంది.
'నీలం' మరియు
'చందనం.'
ఔషధ యుక్త–నైసిల్
1. అధికమైన చెమటను నిరోధిస్తుంది.
2. చెమటను పీలుస్తుంది.
3. దుర్గంధాన్ని కల్గించే సూక్ష్మ జీవులను నాశనం చేస్తుంది.
4. చర్మమునకు హాయి గొల్పుతుంది.
Glaxo
nycil
PRICKLY HEAT POWDER
నైసిల్
తెచ్చుకోండి
చెమటకాయల
బాధ మరిచిపోండి.
CASGLN-4-182 TEL

తలమునకలయ్యే ఈ ఆప్యాయతను ఆరగింపుకోవడానికి కొంత వ్యవధి తీసుకున్నాడు శ్రీమంత్.

శశి నిరసనకే విచారించాలా?

ఆమె తండ్రి నిస్వార్థతకే నీరాజనా లర్పించాలా?

ప్రయత్నపూర్వకంగా కొంత ధైర్యాన్నీ తెగువనూ తెచ్చుకోవలసివచ్చింది శ్రీమంత్ ఆ సందర్భంలో. ప్రకాశంగా అన్నాడు : "మీ మంచితనానికి హద్దులు లేవని నాకు తెలుసు. మీ ప్రోత్సాహమూ, అండదండలూ లేనిదే నాకీ చదువూ, ఉద్యోగమూ వచ్చేవికావు. కానీ ఈ ఆప్యాయతల నడుమ డబ్బు అడ్డుగోడ కాకూడదని నా అభిప్రాయం. ఇంతకాలమూ నా చదువు సరిపోయింది. ఇప్పుడు ఏదో ఒక ఉద్యోగమంటూ వున్నది. కొంత నెలనెలా రాబడి ప్రారంభమైంది. అందులో నాన్నగారూ నేనూ సర్దుకు బ్రతకగలం. శారద వివాహం చేస్తే నాన్నగారికి ఇక నిశ్చింత; ఋణవిముక్తుడనైతే నాకు కొండంత బరువు దిగినట్లూ వుంటుంది. దయచేసి సహకరించండి. అన్యథా భావించవద్దు."

అదే స్థిరనిర్ణయ మన్నట్లుగా సంభాషణకు ముగింపు సూచిస్తూ లేచాడు.

"నీ యిష్టం మరి, అయినా మరోసారి ఆలోచించు" అన్నాడు రఘురామయ్య నిస్సహాయంగా చూస్తూ.

"నేను వెళ్తున్నానండి. కొంచం పని వున్నది"

కోటయ్యను మాత్రం కదలనీయలేదు రఘురామయ్య.

"నువ్వు వెళ్లి ఏం చేస్తావ్? కూర్చో, కాస్సేపు చదరంగం వేద్దాం"

కోటయ్య దృష్టి ఇటు లేదు.

భారంగా అడుగులు వేస్తూ దూరమౌతూన్న కుమారుడినే చూస్తూ బరువుగా నిట్టూర్పు వదిలాడు.

"నలుగురిలా తెలివిగా బ్రతకకుండా నేను ఆస్తిని హరాయింపజేశాను. ఫలితం మాత్రం శ్రీమంత్ అనుభవిస్తున్నాడు. ఎన్ని బాధ్యతలు వాడిపైన ఈ వయసులోనే! జీవితంలో అడుగిడుతూనే ఎన్ని సమస్యలు ఆ లేతగుండెకు!" అంటూన్న అతడి కనులు చెమర్చాయి.

"కోటయ్యా!" సానుభూతి ఉట్టిపడుతూన్న స్వరంతో సంబోధించాడు : "కోటయ్యా! ఇక యిప్పుడు విచారించడంవల్ల ప్రయోజనమేమిటి? అయినా శ్రీమంత్‌కేం? ఆణిముత్యం. బంగారు భవిష్యత్తు వున్నది"


"నేనూ అలాగే అని సరిపెట్టుకున్నాను. కానీ........"

"ఊఁ కాని? ఏమిటి?"

"వాడి ఉద్యోగం పర్మనెంట్ అయ్యింది. ఆసంగతి మొన్ననే తెలిసింది"

రఘురామయ్య వదనం అతి సంతోషంతో వెలిగిపోయింది.

"ఇంత ఆలస్యంగానా చెప్పడం?" ఆనందం పట్టలేక కోటయ్య జబ్బమీద



చరిచాడు. "నేననలేదూ మన శ్రీమంత్‌కు బంగారు భవిష్యత్తు వున్నదని?"

కోటయ్య గంభీరంగా స్నేహితుని ఒక్కసారి ఆపాదమస్తకం పరీక్షగా చూశాడు.

"రఘురామయ్యా! ఇంత నిర్మలంగా నిష్కపటంగా వున్న నీవు మారావని అనుకోలేకపోతున్నాను. కానీ జరుగుతున్నవన్నీ చూస్తూ వూరుకోలేకపోతున్నాను. శ్రీమంత్ పరీక్ష పాసైతే, ఉద్యోగం వస్తే-ఒకటేమిటి ఏ విశేషం వున్నా ఇంట్లో వున్న నన్ను మరచి ముందు నీవద్దకు పరుగున వచ్చేవాడు. ఇప్పుడు మీయింటి ఛాయలకు రావటానికి ఝంకుస్తున్నాడు. ఉద్యోగం పర్మనెంటు అయిన వార్త మూడు రోజుల తర్వాత-యివాళే నాకూ చెప్పాడు అతి మామూలుగా. వాడి ఉదాసీనత చూస్తే నాకు భయంగా వున్నది"

కోటయ్య కంఠం ఒణికింది.

రఘురామయ్య మాటలాడలేనట్లుగా తల వాల్చుకున్నాడు.

"మాట్లాడు రఘురామయ్యా, మౌనం వద్దు. ఎటువంటి విషయమైనా నేను తట్టుకోగలను"

"......." రఘురామయ్య తల మరింత భూమిలోనికి కూరుకుపోయిందే

కానీ, సమాధానం మాత్రం రాలేదు.

"నిజానికి ఇవేమీ నీతో మాటలాడవద్దని శ్రీమంత్ ఆంక్ష పెట్టాడు. కానీ మన మధ్యగల చనువు నన్ను మిన్నకుండనీయకుండా వున్నది. నా అనుమానం-శశిలో ఏదో మార్పు వచ్చింది-అందుకు శ్రీమంత్ తల్లడిల్లిపోతున్నాడు"

నిస్పృహాయునివలె తల పంకించాడు రఘురామయ్య. ఆ వదనంలో వెదకి చూచినా కళ లేదు.

"శశిలో ఈ మార్పు నేను ఊహించలేదు కోటయ్యా. అదొక పిచ్చి భ్రమలో పడింది." నూతిలోనుండి వచ్చినట్లున్నది కంఠం.

మిణుకుమిణుకు మంటూన్న ఆఖరి ఆశ కూడా ఆరిపోగా దీర్ఘంగా నిట్టూర్చాడు కోటయ్య.

"సరే. మనం మనం ఒకటే అయితే డబ్బు సమస్య లెఖ్ఖలోనిదే కాదనుకున్నాను. కానీ ఇప్పుడు తప్పనిసరిగా అన్నీ లెఖ్ఖప్రకారం జరుగవలసిందే. త్వరగా మా యింటి అమ్మకం సంగతి చూడు రఘురామయ్యా"

"ఎంత దురదృష్ట ఘడియ యిది! ఇంతలోనే పరాయివాళ్ళమైపోయామా మనం?"

"ఇక ఎందుకులే ఆ మాటలు? శ్రీమంత్ అభిజాత్యంతో ఆడుకోలేను కదా! వెళ్ళొస్తాను. వీలైనంత త్వరలో రిజిస్ట్రేషన్ అయితే, నేను శారద పెండ్లి పనులు చూడడానికి వీలౌతుంది."

"అలాగే"

ఆ రాత్రి భోజనాలవద్ద రఘురామయ్య ఇల్లు రణరంగమే అయ్యింది.

రఘురామయ్యలో అంత కోపం కూడా వున్నదని భార్యాబిడ్డలకు ప్రప్రథమంగా తెలిసింది.

విచిత్రమేమంటే, విశ్వేశ్వరి శశి తరఫున వాదించడం?

"ఎందుకంత కోపం తెచ్చుకుంటారు? వాళ్లూ ఎదిగారు. వాళ్ళ యిష్టాలు వాళ్ళవి!"

విపరీతాశ్చర్యంతో చూశాడు రఘురామయ్య.

"ఔనండీ! శశి ఎంచుకున్న అబ్బాయి తక్కువవాదేమీ కాదు. రూపానికి శ్రీమంత్‌కు తీసిపోడు, చదువు శ్రీమంత్‌కు పోటీ అయినదే, ఇంకా చక్కటి మేడ, లక్షలమీద తిరుగుతూన్న వ్యాపారం, కార్లూ, దర్జాలూ, మనకంటే పై అంతస్థులో వున్నారు. శ్రీమంత్‌కు చేస్తే ఏమున్నది? ఓ అచ్చటా ముచ్చటా? శశి తెలివైనదే"

కొలది క్షణాలు నిరుత్తరుడైనాడు రఘురామయ్య. కోపావేశంతో మాటలే కరవైనాయి.

"అయితే యిందుకు నీ మద్దతు కూడా వున్నదన్నమాట!" తీవ్రంగా అడిగాడు.

(సశేషం)

పూవులా, వికసించిన గులాబీలా జయప్రద...
పూవులా మృదుత్వం చిందించే లక్స్



జయప్రద రూపం పూవులా సొగసులు విరజిమ్మే రూపం. ఆ సౌందర్యం కోసం, ఆ పూవులాంటి మృదుత్వంకోసం ఆమె వాడేది లక్స్.
"నా చర్మ సౌందర్యాన్ని మృదువుగా, మనోహరంగా. రూపొందించేది లక్స్" అంటుంది ఆమె

R. Jaya Prada

శుద్ధమైన, సౌమ్యమైన లక్స్—
సినిమా తారలకు సౌందర్యాన్నిచ్చే సబ్బు.

హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్

HTB-HLL-5756

మినీ కథ

ఓ పెళ్ళి కథ

వసంతభాను

"రాధా"

"ఊఁ...."

"ఈ అందమైన తోటా, ఈ ఏకాంతం, నీ సోయగాన్ని మరింత ఎక్కువ చేసి నన్ను పిచ్చివాణ్ణి చేస్తున్నాయి రాధా!"

"ఊ!?"

"ఏదీ, నీ లేత పెదవుల్ని ఒక్క.."

"గోపీ!!"

"ఏఁ....ఏమైంది రాధా?"

"వద్దు గోపీ .... పెళ్ళయే దాకా మనం పవిత్రంగా వుండాలి....నే వెళ్తున్నాను.

మళ్ళీ రేపు సాయంకాలం కలుసుకుందాం."

o o o

"రాధా"

"ఊఁ...."

"మనం తర్వగా పెళ్లి చేసుకోవాలి రాధా. నేను ఈ వేళే మీ నాన్నగారితో..

"గోపీ!"

"ఏం రాధా?"

"అహాఁ! .... మనం కొన్నాళ్ళు ఆగాలి గోపీ."

"అదేమిటి రాధా?!."

"అవును గోపీ .... ముందు మన చదువులు పూర్తి కావాలి."

"రాధా!! .... హాఁ అన్నాళ్లు నీకు దూరంగా ఎలా బ్రతకను రాధా?"

"ఓహ్ గోపీ! అటువంటి ఆలోచనలు రానీకు. మన ప్రేమ పవిత్రమైంది. మన మనసులు ఏనాడో కలిసిపోయాయి. అంతకన్నా మనకింకేం కావాలి? పెళ్ళయ్యే దాకా యిలా పవిత్రంగా వుండడమే నా కిష్టం!"

o o o

"రాధా!"

"ఊఁ...."

"పవిత్రమైన ప్రేమకు మనసులు కలవాలి"

"అవును గోపీ. మనసులు కలవాలి, వలపులు పంచుకోవాలి!"

"అవును రాధా! నువు చెప్పింది నిజం.

శారీరకమైన కోర్కెలను పవిత్ర ప్రేమలో స్థానం లేదు రాధా!!"

"ఓహ్ గోపీ! ఎంత చక్కగా చెప్పావ్!"

"రాధా"

"ఊఁ....చెప్పు గోపీ."

"పవిత్రమైన ప్రేమని సంసారం, పిల్లలు అనే శారీరక సంబంధాలు ప్రాతిపదికలుగా గల పెళ్ళిలోకి దించి అపవిత్రం చెయ్యకూడదు రాధా! ప్రేమ పెళ్లితో ముగియకూడదు. మన ప్రణయం ఎప్పటికీ ఇలాగే సాగిపోవాలి."

o o o

"గోపాలానికి, చి॥ సౌ॥ రాధ విచ్చి..

ఓరి గోపాలం! ఇంత హఠాత్తుగా పెళ్లి చేసుకుంటే ఎలా రా నాయినా? నెలాఖరు రోజుల్లో అప్పెవడిస్తాడనుకున్నావ్ నీ బాబు! అయ్యఁ!....అఁ మేస్తారూ, ఇదో మిమ్మల్నే.. హలో.. హలో....హలో...."

*

ఇన్క్రిమిన్ బాలలు

కేవలం పెద్దగా కాదు, ఎంతో చక్కగా పెరిగే పిల్లలు!





ఇన్క్రిమిన్ టానిక్ పెరిగే వయసులో ఎంతో పెద్ద...పెద్ద తేడాను తెస్తుంది. నిజానికి అసలు విషయం ఏమిటంటే ఇన్క్రిమిన్ టానిక్ ఇతర టానిక్‌లకన్న ఓ మెట్టు పైనుంది. ఎందుకంటే, ఆరోగ్యమైన పెరుగుదలకోసం అత్యవసరమైన విటమిన్లతోపాటు ఇన్క్రిమిన్‌లో లైసిన్ కూడా ఉంది గనక. ఆ లైసిన్ ఆకలిని పుట్టిస్తుం. పిల్లలు చక్కగా పెరగాలంటే బాగా తినాలన్న మాట ప్రతి తల్లికి తెలుస ఈ ఇన్క్రిమిన్ అలా బాగా తినే ఆహారాన్ని మేలైన పెరుగుదలకు తోడ్పడేలా మారుస్తుంది మరి.

Lederle ఉత్పాదన

* అమెరికన్ సయానమిడ్ కంపెనీవారి రిజిస్టర్డ్ ట్రేడ్‌మార్క్

ఇన్క్రిమిన్* టానిక్

14 ఏళ్ళలోపు వయస్సు పిల్లలకోసం సిరప్
2 ఏళ్ళలోపు పాపాయిలకోసం డ్రాప్స్

తినేమంచి ఆహారాన్ని తీరైనపెరుగుదలగా మారుస్తుంది.

Sista's-INC-1064/80 T

హింస



సి. శ్రీనివాసశాస్త్రి

ఆత్మ చక్షువుతో చూడగల వారికిగాని నున్నటి ఆ నేల మీద నల్లటి ఆ ప్రాణి పడుతున్న అవస్థలు అర్థం కావు.

అనంత కోటి బ్రహ్మాండ విశ్వం అర్థం కానక్కే ఆ చిన్ని ప్రాణీ అర్థం కాదు— పుట్టినందుకు మాత్రమే బ్రతుకుతున్న అసంఖ్యాకులకి.

ఆ అసంఖ్యాకుల లిస్టు లోంచి తప్పుకోడా

నికి చక్రవర్తిగారు యీ మధ్యనే ప్రయత్నాలు ప్రారంభించి వుండడం చేత అంగుష్ఠ మాత్రం కూడా కాని ఆ జీవి ఆయనని యిట్టే ఆకర్షించింది.

"బుల్లి ముండ" అని ముద్దుగా రిమార్క్ చేసుకున్నారు ఆయన మనసులో.

"పాపం. దాని కష్టాలు దానివి కాబోలు" అని నిట్టూర్చారు.

పొట్ట చిన్నదయినా, దాన్ని నింపడానికి చిన్న చిన్న కాళ్ళూ, చిన్న చిన్న చేతులూ దానికున్నాయి. (వాటిని చేతులూ, కాళ్ళూ అనవచ్చునో లేదో చక్రవర్తి గారికి తెలియదు. ఆయన చదువుకొన్నది ఎకనమిక్సు, పని చేసింది బ్యాంకులో.)

ఆ చిన్న చిన్న చేతులూ, కాళ్ళూ ఆడిస్తూ నేల మీద మెల్లిగా కదులుతూ నోట కరచిన ఆహారాన్ని భారంగా లాక్కుపోతోందది.

దాని అవస్థలు చూస్తే చక్రవర్తిగారి హృదయం ద్రవించిన మాట వాస్తవం.

పార్వతమ్మగారు- అంటే చక్రవర్తిగారి పట్టపురాణి వెండి కడియాలు, కాలిమట్టెలూ లయ బద్ధంగా చప్పుడు చేస్తూ వచ్చి, బంగారు గాజులు తమ హోదాకు తగినట్టు తగుమాత్రమే గలగల మనగా చేయి ఆడించి, ముఖాన్ని మనోహరంగా ద్యోతకంచేస్తూ గడ్డం కింద ఓ చేయి ఆన్చి, "అమ్మాయి గుర్తు కొచ్చిం దేమిటండీ!?" అని ప్రశ్నించింది—చక్రవర్తిగారు కళ్ళు తుడుచుకోడాన్ని అపార్థం చేసుకొని.

చలీ, ఎండా పోటీపడుతున్న జనవరి మధ్యాహ్నం. ప్రకృతిని తీరుబాటుగా అను



రచయిత పరిచయం

ఆంధ్రభూమి దినపత్రికలో సబ్ ఎడిటర్ని. రాసిన కథకంటే రాయబోయే కథే ఎప్పుడూ "అన్ హెర్డ్ మెలొడీ" లా ఎక్కువ తియ్యగా ఉంటుందని రాయాలనుకున్న కథ ఏదీ రాయకుండా జాగ్రత్త పడుతుంటా.-కాని ఒక్కోసారి ఒక్కో కథ చేదుగా పుట్టుకొస్తూ ఉంటుంది నన్ను ఓడిస్తూ. ఎన్నెన్నో ఆత్మహత్యలు (ఆంధ్రప్రభ ప్రథమ బహుమతి). గూడు చాలని సుఖం (జ్యోతి ప్రథమ బహుమతి). కష్టార్జితం (యువ శ్రీ చక్రపాణి నాలుగో అవార్డు). ఇప్పుడు మళ్లీ జ్యోతిలోనే "హింస" నా కథావిజయాలు. "పొంగేటి సంద్రాన...." ఇదే జ్యోతిలో నవలారచయితగా ఉదయించా.

శ్రీ టి. వెంకట్రామయ్య, శ్రీ శ్రీకంఠమూర్తి, శ్రీ కాళీపట్నం, శ్రీ పురాణం, శ్రీ రాచకొండ నాకు నచ్చిన రచయితలు. ఆధునికాంగ్ల సాహిత్యంలో మంచి ధోరణులు వదిలేసి చెడుని అనుకరిస్తూ రాసే వాళ్ళంటా నాకు నచ్చని రచయితలు.



ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి



ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య

ఆంధ్రప్రదేశ్‌లో ముమ్మరంగా దుర్భిక్ష నివారణ సహాయ కార్యక్రమాల అమలు

తీవ్ర దుర్భిక్షానికి గురైన వారిని ఆదుకునేందుకు పెద్ద ఎత్తున ఉపాధి ప్రాతిపదిక గల పథకాలు అమలు చేస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో 14 జిల్లాలలోని 161 తాలూకాలలో దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడ్డాయి. దీని ఫలితంగా అనేకమంది తమ మామూలు జీవనాధారాలు కోల్పోయారు. త్రాగేందుకు నీరు, పశువులకు గ్రాసం తీవ్ర సమస్యలుగా తయారయ్యాయి.

* ఈ దుర్భిక్షానికి గురైన వారికి తక్షణ సహాయం అందజేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దృఢ నిశ్చయంతో కృషిచేస్తోంది.
* ఉపాధి కల్పన పనులు మంచినీటి సరఫరా పథకాలు, పశువుల మేత సరఫరాకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు.

* మధ్య తరహా, చిన్న తరహా నీటి పారుదల పథకాలను త్వరితగతిని అమలుచేస్తున్నారు.
* శాశ్వత దుర్భిక్ష నివారణ చర్యలుగా దిగువ పేర్కొన్న భారీ నీటి పారుదల పనులు చేపట్టారు.
  1. అనంతపురం జిల్లాలో పెన్నా, అహోబిలం బేలన్సింగు రిజర్వాయరు.
  2. కడప జిల్లాలో చిత్రావతి (బేలన్సింగు రిజర్వాయరు) పులివెందుల కాల్వ.
  3. మహబూబ్‌నగర్ జిల్లాలో జూరాల నీటి పారుదల పథకం.
* నీటిని శుభ్రపరచి నిలువచేసే జలాశయాల నిర్మాణం భూగర్భ జలాల నిల్వలు మెరుగుపరిచే చిన్న నీటి వనరుల పునరుద్ధరణ పథకాలు అమలు జరుగుతున్నాయి.
* జాతీయ గ్రామీణ ఉపాధి కల్పన పథకం క్రింద దుర్భిక్ష పీడిత ప్రాంతాలకు 42,000 టన్నుల ఆహార ధాన్యాలు కేటాయించారు.

మంచినీటి సరఫరా :

* గొట్టపు బావులు, బావులు త్రవ్వేందుకు, ఉన్న బావులను లోతు చేసేందుకు సుమారు 11,600 పనులను మంజూరు చేశారు. అవసరమున్న ప్రాంతాలలో టాంకర్ల ద్వారా మంచినీటిని రవాణా చేసేందుకు ఏర్పాట్లు చేశారు.

పశు గ్రాసం :

* రైతులకు 50 శాతం ఖరీదుకు పశుగ్రాసం సరఫరా చేస్తున్నారు.
* ఇంతవరకు 22,000 టన్నుల పశుగ్రాసం సరఫరా చేశారు.
* పశుగ్రాసం సరఫరాకోసం 30 ప్రత్యేక రైళ్లు నడిచాయి.
* ప్రకృతి వైపరీత్యమైన ఈ దుర్భిక్షం వల్ల ఏర్పడిన సమస్యలను ప్రజల క్రియాశీల సహకారంతో పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృఢ నిశ్చయంతో కృషి చేస్తోంది.

సమాచార, పౌరసంబంధశాఖ డైరెక్టరుచే ప్రకటితము.

నెం: 18

భవించే వారికి అనుభ వించినంతా సుఖం అందివ్వగల ఆ మధ్యాహ్నం ఇంటి గుమ్మం దగ్గర నడవాలో గేటు కివతల పూల మొక్కల మధ్యన వాలుకుర్చీలో చక్రవర్తి గారు వేదాంతం ఒలక బోస్తూ నవ్వారు.

"మనతో బాటు మన ఇంట్లో బ్రతుకు తున్న ఓ చిన్ని జీవిని చూశావోయ్. కుర్ర ముండ ఎంత ముద్దొస్తోందో తెలుసా....?" అన్నారు.

ఏవిటో అది అని పార్వతమ్మగారు వంటపూర్తి కావచ్చిన తీరుబాటుతో గుమ్మానికి చేరగిలబడి చక్రవర్తిగారు వినిపించబోయే అద్భుతాన్ని తెలుసుకోడానికి సిద్ధపడింది.

"అదిగో చూడు....భగవంతుడు దానిక్కూడా ఎన్ని కష్టాలు పెట్టాడో చూశావా?....నీ సామ్రాజ్యం లోంచి ఓ చిన్న వస్తువుని అది దొంగిలించి యిలా ఈడ్చుకుపోతూ నా కంట పడింది," అని వేలు పెట్టి చూపించారు చక్రవర్తి గారు.

ఆయన చూపించిన వైపు చూసి, అది అద్భుతం కానందుకు కనుబొమ్మలు ముడిచి, "ఓస్....ఇంతా చేస్తే చీమా!" అని పెద్ద పెట్టున నవ్విం తరువాత పెదిమ విరిచిందావిడ.

"అలా నవ్వకు. ప్రాణులు ఆహార సంపాదన కోసం పడే పాట్లలో ఎంత అందం, ఎంత కరుణ, ఎంత వేదాంతం వుందో తెలుసుకో" అని కళ్ళు అరమోడ్చారు చక్రవర్తిగారు.


చీమని చూసి పగలబడి నవ్విన పార్వతమ్మ జిజ్ఞాస లేని సామాన్యాతి సామాన్యురాలిలా కనిపించింది ఆ క్షణంలో ఆయనకి.

పశు పక్ష్యాదులకు లేనిదీ, మనిషి కున్నదీ ఏమిటి?

ఆలోచన.

అదెందుకు?

యుక్తాయుక్త విచక్షణకి, జిజ్ఞాసకి.



ఆవిడని అక్కడ గడపమీద కూర్చో బెట్టి వేదాంతసారాన్ని, ఆధ్యాత్మిక చింతననీ ఆవిడ బుర్రలోకి ఎక్కించాలనీ, బెల్లం ముక్క నోటకరుచుకు పోతున్న ఈ కండ చీమ దేవుడి అద్భుతాల్లో ఒకటని ఆవిడ చేత ఒప్పించాలనీ చక్రవర్తిగారికి మహా పట్టుదలగా ఉంది.

పార్వతమ్మగారికి మాత్రం చీమ పరిస్థితి కంటే చక్రవర్తిగారి పరిస్థితే ఎక్కువ బాధాకరంగా ఉంది.

పాపం మహారాజులా ఉద్యోగం వెలగబెట్టేవారు. బ్యాంకు వ్యవహారాల్లో మునిగి తేలుతూ ఉండేవారు. ఘనంగా ముద్దుల కూతురి పెళ్ళి చేశారు. అల్లుడికి బ్యాంకులో మంచి హోదాలో ఉద్యోగం వేయించారు. బ్యాంకులో మిగిలిన ఖాతా తమ ఇద్దరి జీవితాలకి చాలు. సొంత ఇల్లు ఉండనే ఉంది. ఐతే రిటైర్మెంట్ మహమ్మారిలా వచ్చి పడింది. ఉద్యోగం చేసినప్పటి ఆ దర్జా లేవీ ఏవీ ?!

నిద్ర. పడకకుర్చీ—ఈ రెండే జీవితమైంది ఆయనకి అనుకుంది పార్వతమ్మగారు.

"ఏమీ తోచక వెర్రిమొర్రి ఆలోచనల్తో మనసు పాడు చేసు కుంటున్నారు" అంది భార్య హోదాలో మందలిస్తూ.

"మనసు పాడుచేసు కొంటున్నానా? లేదే! మనసుని మరమ్మత్తు చేసుకొంటున్నాను. ఇంతకాలం ప్రాపంచిక విషయాల్లో పడి కొట్టుకు పోయాను. వయసు రీత్యా ఇప్పటికి లభించిన విశ్రాంతిని సక్రమం చేసుకొంటున్నాను...." అన్నారు ధీమాగా చక్రవర్తిగారు, ఆమాట అంటుంటే ఆయన కళ్ళు తృప్తితో మెరిశాయి.

"ప్రాపంచిక విషయాల్లో పడికొట్టుకు పోవడం రైటే—కాని ప్రపంచజ్ఞానం మీకు బొత్తిగా అబ్బిందికాదు, వెధవ కండ చీమని పట్టుకొని మనఇంట్లో మనతో బాటు బ్రతుకుతున్న ప్రాణి అంటారేం ఖర్మ....ఇంటి నిండా చీమలే....బెల్లం డబ్బా దాచలేక చస్తున్నాను. సాయంత్రం క్లబ్బుకి వెళ్ళి వచ్చేటప్పుడు చీమలమందు పట్రాడం మరిచి పోకండి," అంది పార్వతమ్మగారు.

"రామ....రామ...." అంటూ చక్రవర్తిగారు కళ్ళూ చెవులూ రెండూ మూసుకున్నారు.

చెప్పొద్దూ, ఆయన ఓవర్ యాక్షన్ పార్వతమ్మగారికి సుతరామూ గిట్టలేదు. భర్తతో వాదనకి దిగితే ఆయన ఎలాగూ ఓడిపోతారని ఆమెకి తెలుసు. ఓడిపోయే

వారిని ఓడించడంలో ఉత్సాహం ఏముంటుంది? అందుచేత ఆయనతో ఆ విషయం మీద మరింక వాదించబుద్ధి కాలేదు ఆమెకు.

"భోజనానికి లేవండి" అంది.

"అప్పుడేనా.... పేపర్ చదవడం ఇంకా పూర్తికాలేదు...." అంటూ కళ్ళజోడులో కళ్ళనీ, పేపర్‌లో ముఖాన్నీ దాచుకున్నారు చక్రవర్తిగారు.

"వేళ పట్టున తింటే ఒంటికి మంచిదండీ అంటే వినరుకదా" అంటూ పార్వతమ్మగారు మళ్ళా వెండి కడియాలు విసుగ్గా మరికొంచెం ఎక్కువ చప్పుడు చేస్తూ వంటింట్లో వంటకాలకి తుది మెరుగులు దిద్దడానికి వెళ్ళిపోయింది.

నల్లి చీమ ఎంత వరకూ ప్రోగ్రెస్ అయ్యిందో చూడ్డం కోసం పేపర్ లోంచి తల ఎత్తి నేల మీదికి చూసిన చక్రవర్తిగారు "హా య్యో పాపం" అని కించిత్తు బాధతో నిట్టూర్చారు.


ఓ అడుగు దూరం విజయవంతంగా ప్రయాణం చేసిన తరవాత నల్ల చీమకి నేల మీద నీటి చారిక సముద్రంలా అడ్డొచ్చింది.

ఆ నీటి చారిక ప్రక్క నించి ఆహారాన్ని లాక్కుపోదామని దాని చిన్న బుర్రలో చిన్న ఐడియా పుట్టినట్టుంది — దారి ప్రక్కకి మార్చింది.

నీటి చారిక ప్రక్క నించి చీమ ప్రయాణం సాగించే ప్రయత్నంలో బెల్లం ముక్క వెళ్ళి నీళ్ళకి తగిలింది. దాన్ని యివతలకి లాగడానికి చీమ కిందా, మీదా పడి లాభం లేక దాన్ని నీటి అంచున వదిలేసింది. ఆరాటంతో ఆ చీమ ఆహారం చుట్టూ ప్రదక్షిణాలు ప్రారంభించింది.

దాని ఆరాటం సూటిగా వచ్చి చక్రవర్తిగారి హృదంలో జీవకారుణ్యపు కవాటాన్ని తెరచింది.

వెంటనే ఆయన పేపరు పక్కకి మడిచి కళ్ళజోడు సరిచేసుకుని రెండడుగులేసి నీళ్ళ



అతడికి 3 నెలలు నిండాక, పాలు మాత్రమే ఇస్తే సరిపోదు

మీ పాపాయికి కావలసినది ఫారెక్స్

పాపాయికి ఆదర్శవంతమైన ఘన ఆహారం

3 నెలల వయస్సు-ఘన ఆహారం ప్రారంభించవలసిన సమయం.

3 నెలలు నిండాక, పాపాయి పెరిగే అవసరాలకు కేవలం పాలు మాత్రమే సరిపోవు. పాపాయి చురుకుగా, తొందరగా పెరుగుతూంటాడు. అంచేత కేవలం పాలు ఇవ్వగలిగే వాటికన్నా ఎక్కువ కాలరీలు మరియు ఐరన్ అతడికి కావాలి. పాలు తాగడాన్ని తగ్గించి, హెచ్చు కాలరీలు ఇచ్చేదీ, నమలడం అలవాటు చేసేదీ అయిన ఘన ఆహారం పాపాయికి అవసరం.

డాక్టర్లు ఫారెక్స్ ఎందుకు సిఫార్సు చేస్తారు?

ఘన ఆహారాలు ప్రారంభించడం కోసం, ప్రత్యేకంగా తయారుచేయబడిన ఆహారం ఫారెక్స్. దీనిలో కార్బోహైడ్రేట్లు, కొవ్వు పదార్థాలు, కాల్షియం, ఫాస్ఫరస్, విటమిన్లు ఉన్నాయి. పాపాయి పెరుగుదలకు అత్యావశ్యకమైన ఐరన్ కూడా ఫారెక్స్‌లో పుష్కలంగా వుంది. వీటన్నిటివల్లా ఫారెక్స్, పాపాయి సంపూర్ణమైన పెరుగుదలకు ఆదర్శవంతమైన ఘన ఆహారం.



డాక్టర్లు సిఫార్సు చేస్తారు ఫారెక్స్

సత్వరమైన, సంపూర్ణమైన పెరుగుదల కోసం పాపాయికి ఆదర్శవంతమైన ఘన ఆహారం

లోంచి బెల్లం ముక్కని ముని వేళ్ళతో ఇవతలకు లాగారు. తడిపోయేలా దానిని లుంగీ కొనకు అద్ది చీమ నోటికి అందించాడు.

చీమ మళ్ళా తన జైత్రయాత్ర ప్రారంభించింది.

o o o o

రావులుగాడి ఉజ్జోగానికి రిటైర్మెంట్ లేదు. అసలు వయసుతో నిమిత్తం లేని ఉద్యోగం వాడిది. వాడి కొలువుకి ఒక టైమూ, కాజువల్ లీవూ, సిక్ లీవూ లేవు.

వర్షంలో తడిసినప్పుడు లేదా ఎండలో మాడినప్పుడు, జ్వరం వస్తే నాలుగు రోజులు చూసి ఐదో నాడూ తగ్గకపోతే తన కాజువల్ లీవు లేదా సిక్ లీవు తానే గ్రాంట్ చేసుకుని పాకలో కుక్కి మంచం మీద ముడుచుకు పడుకుంటాడు. ప్రతిఫలంగా కొన్నాళ్ళు పస్తులుంటాడు.

రెండెకరాల కౌలు భూమి ఉజ్జోగం అంటే అంతే మరి.

అయ్యగారి పొలం పపుగా పెరిగి, దండిగా పండడం రివాజు. అయివేజు ఏటేటా అయ్యగారికి గింజ కూడా బాకీ లేకుండా తీర్చిన తరవాత తక్కిన గింజలు పొలం మీద ఎరువులు, కూలి బకాయిల అప్పులు తీర్చడానికి సరిపోవడం యింకో రివాజు, హైవేజు, అప్పులు తీరిం తరవాత నాలుగు బస్తాలు ఇంట్లో తిండి గింజలకి మిగలడం గగనం.

ఐతే ఆ కష్టపాటుకి తన కుటుంబం చాలా ఏళ్ళుగా అలవాటు పడిపోయింది.

అయ్యగారోసారి ఆ పొలాన్ని పెద్ద భూస్వామికి అమ్మి పారేద్దామనుకున్నప్పుడు ఆయనగారి కాళ్ళా వేళ్ళాపడి బ్రతిమాలాడు తను-కడుపు మీద కొట్టొద్దు బాబూ అని.

"కలిగిన మహారాజులు డబ్బు అవసరమైతే ఏరే ఉపాయం సూసుకోండి," అని ఏడ్చాడు తను. తన కన్నీళ్ళకే కరిగాడో, లేక ఉన్న రెండెకరాల భూమీ అమ్మేస్తే ఆ వూరితో తాతలనాటి సంబంధం తెగిపోతుందని భయపడ్డాడో తెలియదుగాని అయ్యగారు అమ్మకం విరమించుకున్నాడు. అయివేజుమాత్రం ఏటా మరో మూడు బస్తాలు ఎక్కువగా ఇచ్చుకోవాలని ఆనాడే షరతు పెట్టాడు, కాదనగలడా తను?


అప్పటినించీ అయ్యగారి పొలాన్ని మరింత జాగ్రత్తగా పెంచడం ప్రారంభించాడు. కలో గంజో పోసి పెంచిన కొడుకులు చేతి కందడంతో కూలీల ఖర్చు పెంచిన హైవేజు మేరకు తగ్గింది. ఇద్దరు కొడుకులూ, తనూ కలిసి పొలంలో మట్టి పిసుకుతున్నారు.

పొలంమీద అయివేజుతో అయ్యగారు పట్నంలో పాతఇల్లు కొని బాగుచేశారు. గృహప్రవేశానికి తననీ పిలిస్తే ఇద్దరు కొడుకుల్నీ వెంటబెట్టుకు వెళ్ళాడు తను.

అయ్యగారు మంచి అథారిటీ ఉన్న పెద్ద ఉజ్జోగేమో—ఆరోజు కొత్త ఇల్లంతా బుడ్డకార్లూ, ఖరీదైన జనంతో చెమచెమ లాడి పోయింది.

ఆ ఇల్లు చూసినప్పుడు తన కొడుకుల్ని చూసుకున్నట్లనిపించింది రావులగాడికి. పైకి అనకుంటా తన మనసుకే చెప్పుకున్నాడు— "వొరేయ్ రావులూ! కోరటులూ, సట్టాలూ, కౌల్దారీ పద్దతులూ అలా ఏడిశాయ్ కాబట్టి ఈ ఇంటిగేటు దగ్గర బోర్డుమీద శక్రవర్తిగారి పేరున్నది గాని—అది నీదీ, నీకొడుకులదేన్రా" అని. ఆ తరవాత అంతచెడ్డ ఆలోచన కలిగినందుకు దేవుడు నోటిదగ్గర అన్నం చెడగొడతాడేమోనని భయపడ్డాడు. మొత్తానికి తన ఆలోచన ఫలితమో ఏమో— ఆరోజున గృహప్రవేశానికి వచ్చిన పెద్ద పెద్దోళ్ళ భోజనాలయిం తరవాత మధ్యాహ్నం మూడింటిగ్గానీ తనకీ, కొడుకులకీ దొడ్లో "అసింటా" విస్తళ్ళు వేశారు, అదైనా—నెయ్యి లేకుండా....

ప్రస్తుతం రావులుగాడి బాధ అదికాదు. కౌలు కాగితంలో తన పేరుంటే ఉండదే



మొగాని ఆ పొలానికి తనూ, కొడుకులూ వెట్టిచాకిరి చేస్తున్నారు కాదా? ఎదిగిన కొడుకులిద్దరికీ పెళ్ళిళ్ళు చేసేసి కోడళ్ళని తెచ్చుకోవాలని తను ఉబలాట పడుతున్న సంగతి అయ్యగారికి తెలీదా?

అన్నీ తెలుసుండే ఈ ఉత్తరం రాశారు.

"కౌలు ఒదులుకోరా....తుఫాను దెబ్బకి పంట పండలేదని నా అయివేజు ఎగ్గొటి నందుకు శిక్ష అనుభవించరా .... నువ్వూ, నీ కొడుకులూ, రాబోయే కోడళ్ళూ కట్టగట్టుకుని గోదాట్లో దిగండ్రా...." అంటూ యీ ఉత్తరం రాశారు అమ్మగారు.

అదీ రావులుగాడి బాధ.

ఈ రోజు పట్నం వెళ్ళి అయ్యగార్ని మరోసారి కాళ్ళా వేళ్ళాపడి కౌలు నించి తనని తప్పించవద్దని వేడుకోడానికి బయలుదేరాడు వాడు.

o o o o

"భూమి తగాదాలో నలుగురు హరిజనుల హత్య .... గోపవరంలో కుల తగాదాలు ప్రజ్వలన...."

పేపర్ లో వార్తని ఆత్రంగా చదివి దీర్ఘంగా నిట్టూర్చారు చక్రవర్తిగారు.

ఏమి ప్రభుత్వాలో ఏమో....భూముల పంపిణీ అంటూ వోట్ల కోసం పేద జనాన్ని మభ్య పెట్టి కార్చిచ్చు రగిలించారు. వోటు గుంజుకుని గద్దె ఎక్కిం తరవాత ఒకటీ, అరా భూములు పంచి నిమ్మకు నీరెత్తినట్టు కూర్చున్నారు.

ఏళ్ళ తరబడి సంక్రమించిన సొంత ఆస్తిని వున్నవాళ్ళు ఒదులుకుంటారా? హక్కు ఒదులుకోరు.

పంపిణీ అయిన భూమిని పేద జనం సొంతం చేసుకోక ఊరుకుంటారా? పేటంతా పలుగూ, పారా ఎత్తుకొని సాగుకోసం బయలుదేరుతారు.

కర్రలు లేస్తాయ్ .... బుర్రలు పగులుతాయ్....బలమున్న వాడిదే రాజ్యం....

చివరకు తేలేది రక్తపాతం.

హింస... హింస....హింస

ఆలోచిస్తున్న కొద్దీ చక్రవర్తిగారి హృదయం రగులుతోంది.

ఱలిచాంత్లనే వెళ్ళి హింసని పరిత్య
చెప్పాలని అవసరం లోకానికి చాటి
"భోఆయకినకి అనిపించింది.
ంగారు లోనాని తేస్తారా?" పార్వతమ్మ
లోకపల్నించే కేకేసింది.
భోతుంం అంతా హింసతో అట్టుడికి
కాకరకేట తను హాయిగా పప్పు, చారు,
వి స్లోకాయవేపుడు, గోంగూర పచ్చడి
వేయించుకుని హాయిగా భోం
చేయ్యటమా? నో—నో

"ఆకలి లేదే" అని అరిచారు జవాబుగా.

"వార్తలు భోంచేస్తున్నారుగా. మీకు ఆకలెందుకుంటుందీ" అని సాగతీసింది పార్వతమ్మగారు.

అంతలో గేటు దగ్గర "మాష్టారూ! కరివేపాకు" అంటూ వచ్చాడు పక్కింటి రైల్వే గుమాస్తాగారి ఆఖరి కొడుకు.

"దాందేవుంది! చక్కగా కోసుకువెళ్ళు, నాలుగు రెబ్బలు మాకూ్కడా దూసిపెట్టి వంటింట్లో ఉంటుంది దొడ్డమ్మకియ్యి" అంటూ కుర్చీలోంచి లేచివెళ్ళి గేటు తీసి వచ్చారు చక్రవర్తిగారు.

పక్కింటి రైల్వే గుమాస్తాగారి ఆఖరి వెధవ ఓ సిసింద్రీ! కాలు నేలమీద నిలవదు వాడికి.

కరివేపాకు కొయ్యడానికి విర్రవీగుతూ వాడు నడుస్తుంటే హఠాత్తుగా ఇందాకటి కండచీమ సంగతి గుర్తొచ్చింది చక్రవర్తిగారికి.

"ఆగరా....ఆగు....అక్కడేఆగు" అని ఆదుర్దాపడుతూ ఆపేశారు వాణ్ణి.

"ఏంటి మాష్టారు!....కండచీమ కుట్టినట్లు అరిచారూ?" అంటూ ఆగిపోయి వికవిక నవ్వాడు వాడు.

"చీమ కోసమేరా నాయనా ఆపాను నిన్ను....అదిగో నువ్వు నడిచే దారిలో ఓ చిట్టి చీమ వుంది. వెర్రిముండ బెల్లం ముక్కని కలుగులోకి లాక్కుపోడానికి యిందాకటి నించీ అవస్థలు పడుతోంది. కాస్త చూసుకుని నడువ్" అని హెచ్చరించారు చక్రవర్తిగారు.

"చీమని చంపకుండా నడవమంటారా! గొప్ప చిక్కే పెట్టారు....కరివేపాకు చెట్టు నిండా చీమలుంటాయని మీరెక్కడా చదవలేదా మాష్టారూ?...."

"అందుకే కరివేపాకు చెట్టు ఎక్కొద్దు. అక్కడ కరుస్తుంటుంది. దానితో నాలుగు రెబ్బలు విరుచుకో.... ఇంకో విషయం— నన్ను మాష్టారూ అని పిలవొద్దు — నేను రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ని."

"అలాగలాగే మాష్టారూ" అంటూ సిసింద్రీ చీమ మీంచి అవతలకి గెంతి కరివేపాకు చెట్టున్న దొడ్లోకి పరుగు తీశాడు.

చీమకి అయాసం వచ్చినట్టుంది. బెల్లం ముక్కని నేల మీద వదిలేసి దాని పక్కన నిలబడింది—లేదా కూర్చుంది. బహుశా ఊపిరి ఉగ్గపట్టి దమ్మువడుతోందేమో!

చీమలకి ఆయాసం వస్తుందా?

చీమలు కూర్చుంటాయా?

ఇంత మంది సైంటిస్టులున్నారు—ఎవరైనా యీ విషయం రిసెర్చి చేశారా?

చేసే వుంటారు అనుకున్నారు చక్రవర్తిగారు.

ం ం ం ం

కరణంగారు ఓ సారి చదివి పెట్టారు ఆ ఉత్తరం. ఐనా రావులుగాడికేదో అనుమానం, "ఎందుకేనా మంచిది. ఇంకో సారి గంగులు కొడుకు నర్సింహం చేత సదివిద్దాం. అనుమానం తీరిపోద్ది" అనుకుని పట్నానికి బయలుదేరే ముందు గంగులు ఇంటికేసి నడిచాడు రావులు.

గంగులు చెప్పులు కుడతాడు. ఎందుకంటే వాడు అసలు చదుకోలేదు. గంగులు కొడుకు నర్సింహం చెప్పులు అరిగేలా తిరుగుతాడు. ఎందుకంటే వాడు కొద్దిగా చదువుకున్నాడు. తిరిగి తిరిగి ఉజ్జోగం దొరక్క పట్నం పారిపోయాడు వాడు. ఐదేళ్ళ తరవాత పాతికేళ్ళ వయసులో కండలు తిరిగిన కొండలా వాడు మళ్ళీ ఆ ఊళ్ళో అడుగు పెట్టాడు. ఒచ్చిన వాడు

కన్నీరు మర్చిపోయాను

తెలియక ఏ దిక్కో
దిక్కుల కోసం వెతుక్కుంటూ
మోసాలకీ ద్వేషాలకీ
లేవు ఎల్లలన్న సంగతి మరిచి
గుండీలు తీసి
గుండెల్ని గుమ్మం ముందు పరిచి
ఆహ్వానించాను అందర్నీ
అందుకే
నరాలు సాగి
గుండెల్నిండా తూట్లు నిండి
గుండు సూదుల్ని
కళ్ళరెప్పల్లోంచి లాగుతుంటే
కన్నీరు కూడా
కార్చటం మర్చిపోయాను

భైరవయ్య

ఒచ్చినట్టు లేదు. గూడెం అంతా తిరిగి యిది ఊరా శ్మశానమా? అన్నాడు.

ఊళ్ళో వున్న కరెంటు దీపాలు గూడెంలో ఎందుకు లేవు అన్నాడు.

"మా తాత సెప్పులు కుట్టేవాడు. అప్పుడు స్వతంత్రం ఒచ్చిన కొత్తలో మా తాత సచ్చిసేడు. అప్పుడు మాకు పూరపాకుండేది. ఇప్పుడు స్వతంత్రం ఒచ్చేసి అబ్బో శానా ఏళ్ళయినాది. ఇప్పటికీ మా నాన్న సెప్పులే కుడతన్నాడు. కాదని కొద్దో, గొప్పో సదుం కొన్నందుకు ఉజ్జోగం లేక తిరగతన్నాను. ఐతే సొతంత్రం ఎవురి కొచ్చినట్టు?" అని అడిగాడు.

"అప్పుడిదిగో యీ రావులు మావనాయన కాముడు తాత వీర్నాయుడిగారి రెండెకరాల మడి సెక్క కౌలు చేసేవోడంట. వీర్నాయుడిగారి అబ్బాయి యిప్పుడు పట్నంలో బంగ్లాలో వున్నాడు. కాముడి తాతలాగే మా రావులు మావ మాత్రం యింకా మట్టి పిసకతన్నాడు. తన కొడుకుల చేత కూడా మట్టి పిసికిస్తున్నాడు. ఇప్పుడర్థమైందా సొతంత్రం ఎవురి కొచ్చిందో" అని మర్మం విప్పాడు.

అదేటో నర్సింహం ఏం మాట్లాడినా గప్పతర్కం గుంటుంది.

ఐనా ఆడుమంచోడు—ఆడి పట్నం మాటలు అర్థంకావుగాని.


ఆడు సెప్పాల ఈ ఉత్తరంలో తిరకాసు....గంగులు పాక పదడుగులుందనగా నర్సింహం ఎదురుగా కనిపించాడు పట్నం పంట్లాము, గళ్ళకమీజులో.

"బిడ్డా ఉత్తరముక్క సదివిపెట్టు" అంటూ ఉత్తరం నర్సిహాలుకి అందించాడు రావులు.

వాడు ఉత్తరం చదివి రావులు కేసి జాలిగా చూశాడు. "మీ కామందు కౌలు నించి నిన్ను తప్పించాలని పట్టుదలగా ఉన్నాడు. కితం తుఫానుకి పంటపాడయి అయిపేజు ఎగ్గొట్టి నందుకు కిచ్చ"

"గోరం....గోరం....సూడు నర్సింహం బాబూ! నానూ నా కొడుకులూ కలిసి ఆ పొలాన్ని పండిత్తన్నాం, పంటకీ పంటకీ మధ్య జనుమో, పచ్చగడ్డో పెంచి అమ్ముకుని పొట్టలు పోసుకొంటున్నాం....పండిన దాంటో ఖర్సులుపోను మిగిలింది గింజ బాకీ లేకుండా అయ్యగోరికి పటా తీరత్తన్నాం...."

రావులు గోడు వినడం నర్సింహానికి చిరాగ్గా ఉంది. "పేదోళ్లకెపుడూ న్యాయం జరగదు ఈ దేశంలో....అందుకే నంగమెడదామన్నా, పెద్దోడివి నువ్వున్నా కలిసొత్తే ఆలోచించి పాలా సెయ్యొచ్చు—వస్తా" అంటూ వెళ్ళిపోయాడు నర్సింహాలు....



"నంగమెడితే సద్దికూడా దొరుకుద్దా....అయ్యగోరి కాళ్ళ మీదడతాను ఇంకోసారి"

అనుకున్నాడు రావులు.

○ ○ ○ ○


"మాటతప్పే వాళ్ళంటే నాకు చిరాకు" అన్నారు చక్రవర్తిగారు.

"ప్రకుర్తి శీతకన్నేస్తే పేదోల్లం మాట తప్ప కేటిసేస్తాం బాబూ! అయివేజు కట్టలేనన్నాను. కట్టనన్నేదు మారాజా.... వొచ్చే సంకురాంతికి మొత్తంబాకీ గింజలు తీరుత్తాను—" రావులు వేడుకొన్నాడు, చేతులుజోడించాడు.

"ఇస్తావురా—ఇవ్వలేవని నేనన్నానా! సత్యం వద....ధర్మం చర అన్నారు. సత్యమునే పలుకవలెను. ధర్మమునే ఆచరించవలెను. అదీ పెద్దలు చెప్పినమాట, ఏదీ మాటమీద నిలబడ్డావా? గాలి వానొచ్చి పంట పాడైందని చెప్పి అయివేజు ఎగగొట్టి మాట తప్పావు-అందుకే తప్పుకోమంటున్నాను కౌలునించి," ఇహం పరం రెంటి విలువల్నీ తత్వాలనీ కలనేసి అందమైన రసగుళికలాంటి పదాల్తో చిలక్కి చెప్పినట్లు చెప్పారు చక్రివర్తిగారు.

"బాబ్బాబు మీ పెద్దలికి నా పెద్దల్నీ.... మీకునన్నూ కలిపిన నేలతల్లి బాబూ అది. ఆ రెండకరాల మడిచెక్కకి నేను బిడ్డని, దాన్ని నమ్ముకుని ఇద్దరు బిడ్డల్ని కన్నాను, అల్లకి రేపో మాపో పెల్లిల్లు సేసేస్తే ఇల్లు కలకల లాడద్దని ఇదవుతున్నాను. ఇప్పుడు నన్ను ఈ కౌలునించి తప్పిస్తే ఆల్లు నక నక లాడిపోతారు శ్రీకర్తిబాబూ...." అంటూ చక్రివర్తిగారి కాళ్ళమీద పడబోయాడు రావులు.

"పవిటాం ఆచారవ, అసింటా.... అసింటా...." అంటూ ఒక ఘోర కలిని జరగకుండా అరిచి ఆపేసింది పార్వతమ్మ! ఈ వ్యవహారం నలిగింది ఇక చాలు. ఇక తెంపెయ్యాల్సిందే అనే కృతనిశ్చయంతో విసురుగా వచ్చిందావిడ.



"ఏనా గంటనించీ అలా నాన్చుతారే గాని వ్యవహారం తేల్చరేం. ఉన్నమాట సూటిగా చెప్పెయ్యండి. ఏం? తలకొట్టి మొలేస్తాడా?" అని చక్రవర్తిగార్ని ఓ దులుపు దులిపేసింది వస్తూనే.

చక్రవర్తిగారు కంఠం సవరించు కొన్నారు— "ఆ పొలంమీద....ఆ ఊరి వాడే....వెంకన్న....మరో రెండు బస్తాలు ఎక్కువిస్తానన్నాడు. వాడికి రాసేస్తున్నా కౌలు చీటీ....ఆ రెండు బస్తాలూ నువ్విస్తావా సరి....లేకపోతే...."

"వెంకన్న పెద్దరైతే....తుఫానొచ్చినా వరదొచ్చినా మీ అయివేజు మీకిత్తాడు....రైతే బాబూ....కానీ ఇన్నేళ్ళ నాశ్రమ ముందు ఆడిచ్చే రెండు బత్తాలే మీకు ఆత్తదా....ఇసారించండి...." అన్నాడు రావులు దీనంగా.

"ఇచ్చుకోలేకపోతే తప్పుకో...." చక్రవర్తిగారి ముఖం ఎర్రబారింది.

తగూ బాగానలిగి తెగిం తరవాత మరి రావులుకి ఆశ చచ్చిపోయింది. వెళుతూ వెళుతూ ఆ ఇంటికేసి చూశాడు. తన కొడుకుల్ని చూసుకున్నట్లు అనిపించలేదు ఈసారి.

"రేపు పూరెళ్ళి కౌలుకి చెల్లు చీటీ రాయించుకు రండి, కరణం మునసబులకి నాలుగు డబ్బులు పారేస్తే వాళ్ళేరాసేస్తారు," అంది పార్వతమ్మ గుంభనగా.

"నాకు తెలుసులేవే" అన్నారు చక్రవర్తిగారు జనాంతికంగా.

"అమ్మయ్య సమస్య విడింది" అని నిట్టూర్చారు ఇద్దరూ.

"ఇక లేవండి భోజనానికి" అంటూ పార్వతమ్మ వంటింట్లోకి దారి తీసింది.


జనవరి ఎండ అప్పటికి తీక్షణమై చక్రవర్తిగారి కడుపుని హింసించడం ప్రారంభించింది.

హింస ఆయనకు గిట్టదు. వెంటనే కడుపుని నింపదలుచుకుని "ఒస్తున్నా" అని కేకేశారు.

చదువుతున్న "ప్రగతి పథంలో పల్లెసీమలు" వ్యాసాన్ని మధ్యలో ఆపేసి పత్రికమడిచి కళ్ళజోడు సర్దుకుని కుర్చీలోంచి లేచి ఇంట్లోకి దారి తీసారు చక్రవర్తిగారు.

ఆయన కాలికింద పడినలిగి పోయింది కలుగులోకి ఆహారాన్ని ఈడ్చుకెడుతున్న నల్లటి కండచీమ! ❋

జ్యోతి కథల పోటీలో ప్రత్యేక బహుమతి రు. 116 పొందిన కథ!



ఆయన ఆ కాగితం తీసి కూడబలుక్కుంటూ చదువుకుని కొయ్యబారిపోయారు. అందులో ఇలా వుంది.

"నీ పేరు కాంతం అని చెప్పేడు తమ్ముడు. వాడిని ఆలోచించుకోవటానికి వ్యవధన్నా ఈయకుండా గుళ్ళో పసుపుకొమ్ము కట్టించుకున్నావట. నన్నడిగితే అది వాడి తప్పు కాదు. ఆడదానివై వుండి తొందరపడటం నీది తప్పు. ఏది ఏమైనా వాడు బాధ్యుడు కాడు. ఎవరూ బాధ్యులు కారు—నాకు నువ్వే బాధ్యురాలివి. నా తమ్ముడికి అక్కడనుంచి వచ్చిన నాలుగు రోజులకే మా మేనత్త కూతురితో వైభవంగా పెద్దల సమక్షంలో వివాహమయింది. నీవు ఇక్కడకి వచ్చి ఏదేనా గొడవ చేస్తే వూరుకొనేది లేదు. మొండితనంగా వస్తే దాని పర్యవసానం ఎలా వుంటుందో చెప్పక్కర లేదను కుంటాను.

"ఈ అడ్రసు నా తమ్ముడు ప్రకాశమే ఇచ్చేడు"

అది ఆయన పెద్దన్న రాసిన ఉత్తరం-కాదనటానికి వీలులేదు.

"అన్నయ్యకి ఎలా తెలిసింది? ఒక్క శాంతకేగా తను చెప్పింది! దానికి కూడా అడ్రస్ తెలియదే!"

ఆయన తలెత్తి తప్పుచేసిన వాడిలా-బాధగా కాంతమ్మకేసి చూశారు.

"ఇప్పుడేమంటారు" అన్నట్లున్నాయి కాంతమ్మ చూపులు.

విజయ్ కాంతమ్మని అనుకుని ప్రకాశంగారిని వింతగా చూస్తున్నాడు.

"నిజంగా ఈ అడ్రస్ నేను ఇవ్వలేదు. అసలు నా చెల్లెలికి తప్పితే ఎవరికీ తెలియదు. ఒకవేళ...."

"ఇప్పుడెవరూ సంజాయిషీ అడగటంలేదు—ఇంక వెళ్ళచ్చు" కఠినంగా అంది కాంతమ్మ.

"మీరా......"

"మీరా" ఆవిడకి మళ్ళీ దుఃఖం వుప్పెనలా వచ్చింది.

"వెళ్ళండి! మీరా రాకముందే వెళ్ళిపొండి. ఇదుగో-దాని పాపం-వెళ్ళండి. ఇంక వాగే ఓపిక నాకు లేదు. అది ఇంటికి రాకముందే వెళ్ళిపొండి. అది మిమ్మల్ని చూడ్డానికి వీల్లేదు.... అది వచ్చేలోపు మీరు వెళ్ళకపోతే తల బద్దలు కొట్టుకుని చస్తాను-వెళ్ళండి" ఏడుస్తూ అరిచింది కాంతమ్మ.

ఆయన దగ్గరికి రాబోతూ ఏదో చెప్పబోయారు.

"నాకేం చెప్పద్దు-వెళ్ళండి. ఒక్క క్షణం ఇక్కడ వున్నారంటే నా శవం తోటే మీరు మాట్లాడేది."

ప్రకాశంగారికి భయమేసింది. వెర్రి దుఃఖమొచ్చింది. తను అక్కడే వుంటే కాంతమ్మకి ఏమవుతుందో-ఆ ఆవేశంలో మళ్లీ ఫిట్సు వస్తే అని ఖంగారు పడి వెంటనే ఇవతలకి వచ్చేశారు.

కాంతమ్మ నుంచున్న చోటునే తప్పలా కూలిపోయింది.

దోసిట్లో ముఖం దాచుకుని వెక్కి వెక్కి ఏడవసాగింది.

విజయ్‌కి భయమేసిందిలా వుంది. వాడు రాగం అందుకున్నాడు.

వాడిని దగ్గరికి తీసుకుని ఒళ్ళో కూర్చోపెట్టుకుని మౌనంగా ఏడుస్తూ కూర్చుంది.

కొంతసేపటికి కాంతమ్మ సర్దుకుంది. విజయ్‌కి రెండు బిస్కెట్లు వాడి ముందు పడేసి మంచంలో కూలబడింది.

ఓ అర్థగంటకి మీరా వచ్చింది.

"తలుపు గడియ వేసుకోలేదా" అంటూ తల్లి మంచం దగ్గర కొచ్చింది.


"అమ్మా!" తల్లి పక్కలో కూర్చుంటూ పిల్చింది.

కాంతమ్మ మాట్లాడలేదు.

తల్లి ఒంటిమీద చేయి వేస్తూ "అమ్మా! ఒకసారి ఇటు చూడు" ప్రేమగా, జాలిగా అంది.

కాంతమ్మ కళ్ళమ్మట నీళ్లు ధారలు కడుతున్నాయి. కళ్ళు తెరవలేదు.

"అమ్మా! నేను నిన్ను చాలా బాధపెట్టేను. ఒప్పుకుంటున్నాను. నేనేం చేస్తే నీకు సంతోషంగా వుంటుందో చెప్పు! విజయ్‌ని.... విజయ్‌ని ఏ అనాథ శరణాలయంలోనన్నా ఇచ్చేయమంటావా?... మీరా గొంతుక్కి ఏదో అడ్డుపడగా



ఆగిపోయింది.

ఈసారి గట్టిగా ఏడ్చేసింది కాంతమ్మ.

"నన్నేం చేయమంటావో చెప్పు! నీ మనసులో మాట చెప్పమ్మా! నువ్విలా ఏడుస్తూ కూర్చుంటే భరించలేకుండా వున్నాను."

కాంతమ్మ కూతుర్ని కావలించుకుని భోరుమంది. మీరా అతి ప్రయత్నం మీద ఏడుపు ఆపుకొంటోంది. అంతలా ఎందుకేడుస్తోందో అర్థం కాలేదు.

"మీరా! నామీద నీకు కోపం లేదే? అసహ్యం లేదే? ఎప్పుడేనా ఒక్క దెబ్బ వేసి ఎరుగుదునే-పాపిష్టిదాన్ని-నా చేతులు ఎందుకు విరిగిపోలేదే!" ఏడుస్తూ అంది.

తల్లి తనని కొట్టినందుకే చాలా బాధపడుతోందని గ్రహించింది మీరా. మనసు కొంత తేలిక పడినట్లయింది. "అమ్మా! అదేం నువ్వు మనసులో పెట్టుకోవద్దు. నాకు నువ్వు చెప్పకపోతే ఎవరు చెప్తారమ్మా! నువ్వంటే నా కెప్పుడూ కోపం లేదు. నిజం, ఒట్టమ్మా! నా మాట నమ్మవా, అమ్మా."

ఆవిడ మాట్లాడలేదు. కూ తు ర్ని వదల్లేదు. ఎన్నాళ్ళకో చూసినట్లు ఆప్యాయంగా అక్కున జేర్చుకున్నట్లుగా వుంది ఆవిడకి.

తల్లి కాస్సేపు అలాగే దగ్గరగా వుంచుకుంటే బాగుండుననుకుంది మీరా. సేద తీరినట్టుగా వుంది మీరాకి.

తల్లి కౌగిలిలో వున్న మీరాకి విజయ్ చప్పుడు లేదేమా అని చూసింది.

"విజయ్" అని పిల్చింది తల్లి చేతులు తప్పించుకుంటూ.

ఎడం చేత్తో పొట్టని చక్కెర డబ్బా పట్టుకుని వంటింట్లోంచి వచ్చేడు విజయ్. మూతంతా చక్కెర—గుత్తి నిండా చక్కెర. మీరాకి నవ్వు ఆగ లేదు. నవ్వు ఆపుకుంటూ, "అక్కడ పెట్టు" కళ్లెర్ర జేసింది.

తర్వాత "అమ్మా! ఈ మందు తాగు. డాక్టరుగారు నిన్ను తీసుకురమ్మ న్నారు. నువ్వు రాలేకపోతే పోనీ ఇంటికి తీసుకు వస్తాను" అంది.

కాంతమ్మ కూతురి చేతిలో మందు అందుకుని వేసుకుంది.

"అమ్మా కొంచెం కాఫీ తాగు. నాకు నీరసంగా వుంది. నేను నీర సంగా వున్నా నాకు ఫరవాలేదా?" తల్లి వడిలో తలపెట్టుకుని అంది.

కాంతమ్మ మౌనంగా కూతురు జుట్టు నిమర సాగింది.

కొద్దిసేపు మీరా తల్లి ఒడిలో తల పెట్టుకుని అలాగే కూర్చుంది.

తర్వాత మీరా లేచి కాఫీ కాచి తల్లికి యిచ్చింది. కాంతమ్మ మారు మాట్లాడకుండా అందుకుంది. "నీ కేదీ? నువ్వూ తెచ్చుకో!" అంది.

మీరా తల్లి యింత తొందరగా తేరుకుంటుందని అనుకోలేదు. ఏనుగంత బలం వచ్చింది మీరాకి. తనూ వెళ్ళి కాఫీ తెచ్చుకుని తల్లి పక్కలో కూర్చుంది.

o o o o

కాంతమ్మ ఇంటి నుండి బయట కొచ్చిన ప్రకాశంగారు. మతిపోయి నట్టు తిరిగారు. ఆయనకి ఇంటి కెళ్ళాలనిపించలేదు.

"తను వాళ్ళ గురించి ఎంత బాధపడ్డాడు—ఎన్ని ప్రదేశాలు వెదికేడు. కాంతం మగపిల్ల వాడిని కన్నదో, ఆడపిల్లని కన్నదో కూడా తెలియక—ఎక్క డుందో ఏం తిప్పలు పడుతుందో తెలియక తనెంత కుమిలి పోయాడో కాంతానికి తెలిస్తే ఎంత బాగుండేది! అసలు తననేదేనా చెప్పని స్తేగా! అసలు అన్నయ్యకి ఎలా తెలిసింది? శాంతతో చెప్తోంటే విన్నాడా? డైరీ కూడా చూసి వుంటాడు— అంతకన్న తెలియడానికి వాడికి అవకాశం లేదు. ఇది తెలిసే తను రెండు, మూడు సార్లు ప్రయాణం అయినప్పుడు ఆపేశాడు — అప్పుడు తను కాంతానికి రాసేదే! అవి కాంతానికి అందలేదా?

ప్రకాశంగారు ఆలోచించుకుంటూ వూరు దాటేశారు. ఒకళ్ళిద్దరు తెలు సున్నవాళ్ళు పలకరించేరు. ముభావంగా వాళ్ళకి సమాధానమిచ్చి వంతెనకి దిగు వుగా కూర్చుని విశ్వలంగా పారే కాలవలో నీటిని తదేకంగా చూడసాగారు.

అలా ఆయన చీకటి పడేవరకూ అక్కడే కూర్చున్నారు. ఆయన కసలు కదలాలని లేదు.

శేఖరం కారు వంతెన దాటి రోడ్డు మలుపు తిరిగింది.

కారు కాస్త ఎదరకి వెళ్ళి ఆగిపోయింది. "మావయ్యలా వున్నాడే!



"కర్కశంగా, గరుకుగా ఉండే
పళ్ళపొడులు మీ పళ్ళకు,
చిగుళ్ళకు
హానికలిగించవచ్చు..."

కోల్గేట్ టూత్ పౌడర్‌తో మీ చిగుళ్ళను, చెడుశ్వాసను కూడా అరికట్టండి పళ్ళను కాపాడుకోండి.





కోల్గేట్ టూత్ పౌడర్ ఎంతో మెత్తగా ఉండే తెల్లని పౌడర్. అది అతి మృదువుగా మీ చిగుళ్ళను తోముతుంది. అంతేగాకుండా దానిలో ఉండే సున్నితమైన మెరుగునిచ్చే పదార్థం మీ పళ్ళ మీది పాచిపొరలను తొలగిస్తుంది. మీ పళ్ళను శుభ్రపరచి తెల్లగా చేస్తుంది. కోల్గేట్‌లోని పుష్కలమైన నురుగునిచ్చే చర్య పళ్ళ సందులలోనికి చొచ్చుకుపోయి చెడు వాసనను దంతక్షయకారకములైన సూక్ష్మ క్రిములను తొలగిస్తుంది.

మీ కుటుంబానికి కోల్గేట్ టూత్ పౌడర్‌తో అధునాతనమైన తీరులో దంతరక్షణ సమకూర్చండి. దానియొక్క చల్లని, పిప్పర్‌మెంట్ రుచిని వారంతా మెచ్చుకుంటారు.

TP.G. 30 TL

ఇక్కడ కూర్చున్నాడేమిటీ?" అనుకుని కారు దిగేడు శేఖరం.

ప్రకాశంగారి దగ్గరగా వచ్చి భుజంమీద చేయి వేశాడు. "మావయ్యా! ఇక్కడ కూర్చున్నావేమిటీ!" అని అడిగాడు.

శేఖరం చెయ్యి పడేసరికి ఉలిక్కిపడ్డారు. "నువ్వా!" అన్నారు.

"ఇక్కడ కూర్చున్నావేం? చీకటి పడింది. రా, వెడదాం" అన్నాడు.

ఆయన నెమ్మదిగా లేచి శేఖరంవెంట మౌనంగా వచ్చి శేఖరం పక్కన కూర్చున్నారు.

కారు స్టార్టయింది.

శేఖరం మేనమామకేసి చూసి, "ఏం మామయ్యా, అలావున్నావ్! ఒంట్లో కులాసాగా లేదా? లేకపోతే ఇందిర గురించి దిగులు పడుతున్నావా? ఇందిర గురించి ఏం బెంగపెట్టుకోకు మావయ్యా! మేమంతా లేమూ? మంచిరోజు చూడు. మనిద్దరం వెళ్ళి తీసుకొద్దాం" ఆయన అలా వుండడానికి కారణం ఇందిర పురిటి గురించే అనుకున్నాడు శేఖరం.

"మీ మనసులు నాకు తెలుసురా! అందుకే అంత ధైర్యంగా ఇక్కడ కొచ్చేను" ఆయన గొంతు భారంగా వుంది.

"మరి ఇంకెందుకు దిగులు? ఇక్కడ కయితే వాళ్ళు పంపరా?"

"ఇందిర గురించి కాదురా" ఆయన గొంతు వణికింది.

ప్రకాశంగారికేసి కొద్దిగా తల తిప్పి "మరి ఇంక దేనికి అలా వున్నావు" అని అడిగాడు. ఇందిర గురించి కాకపోతే ఆయనకి సమస్యలేముంటాయి. ఇందిర అత్తవారు కాస్త పేచీకోర్లు అని విన్నాడు. ఇందిర గురించి కాదంటు న్నాడు.

ఆయన సీటుకి వెనక్కి జార్లబడ్డాడు. ఒకసారి కళ్ళు మూసుకుని తెరి చారు. "మీరా ఎవరో కాదురా శేఖరం—మీరా నా బిడ్డ—నేను చేసిన పిరికి పనికే వాళ్ళ జీవితాలు అలా అయినాయి" ఆయన మాట పూర్తి కాకుండానే కారు సడన్ బ్రేకుతో ఆగిపోయింది.


"వాట్ !!? మీరా....మీరా నీ కూతురా?" పూర్తిగా ప్రకాశంగారికేసి తిరిగి నమ్మలేనంత ఆశ్చర్యంగా అడిగాడు శేఖరం.

"అవునురా! పొద్దున్న మీరా అని ఆ పేరు వినగానే ఉలిక్కిపడ్డాను. మీరాని చూస్తూనే ఆశ్చర్యపడ్డాను. మీరా అచ్చం తల్లి పోలికే! కాంతం...." ఆయన ఆగిపోయారు.

"ఎలా?" ఇంకెలా అడగాలో శేఖరానికి అర్థం కాలేదు.

ఆయన చెప్పడం మొదలు పెట్టేరు—

"నేను రాజమండ్రిలో టీచరుగా చేస్తున్నప్పుడు — అసలు నేను టీచరు ఉద్యోగం చేయటం ఎవరికీ యిష్టం వుండేది కాదు. ఆ పొలం పనులే చూసుకో



కూడదా అనేవారు. నేను ఇంకో స్నేహితుడు రెండు గదులు అద్దెకి తీసుకుని వండుకునే వాళ్ళం. దొడ్డి వెనకాల అవధాన్లుగారని వుండే వారు. వాళ్ళకి నీళ్ళు కావాలంటే మేముండే ఇంట్లోకే రావలసి వచ్చేది. దొడ్లోంచి దొడ్లోకి దోవ వుండేది.

“అవధాన్లుగారి మేనకోడలు కాంతం. తల్లీదండ్రీ ఎవరూ లేని నిర్భాగ్యురాలు. ఇంట్లో అంత చాకిరీ ఆ అమ్మాయే చేస్తుందని లేకపోతే మేనత్త చంపేస్తుందని మేమున్న ఇంటి ముసలమ్మగారు అంటూండేది. మేము కూడా చూసినప్పుడల్లా నీళ్ళు తోడుతూనో, బట్టలు పిండుతూనో—పిల్లలకి నీళ్ళు పోస్తూనో కనపడేది. ఎవరితోటి ఎక్కువగా మాట్లాడేది కాదు. పద్దెనిమిది ఏళ్ళు వచ్చినా పీలగా పధ్నాలుగేళ్ళ పిల్లలా వుండేది. ఆ చాకిరితోనే కృంగిపోతోందని ముసలమ్మగారు అంటూ వుండేది. నాకూ నా స్నేహితుడికీ ఆ అమ్మాయిని చూస్తే చాలా జాలేసేది. కాని మేమేం చేయగలం ?

“ఆ మేనత్తకి ఏటేటా పురుళ్లు. అంత చాకిరీ ఈ అమ్మాయే చేయాలి. అప్పుడప్పుడు ఆవిడ కాంతంమీద చేయి కూడా చేసుకొనేదిట. ముసలమ్మగారే చెప్పి బాధపడేది. అలాంటి రోజుల్లోనే నా మనసులో ఓ అభిప్రాయం మొలకెత్తింది. కాని ఇంట్లో ఒప్పుకుంటారో లేదో! అప్పటికే ఇంట్లో వున్న మా మేనత్త కూతుర్ని నా పెళ్లాం అంటూండేవారు. అయినా పల్లెటూళ్ళల్లో పెద్దమనిషి

అవకుండానే అప్పుడు పెళ్ళిళ్ళు చేస్తున్నారు. అందులో తాతయ్య చండశాసనుడు. ఆయన్ని ఎదిరించి ఏ పనీ ఎవరూ చేయ సాహసించేవారు కాదు. స్కూల్లో పరీక్షలయాక ఇంటికెళ్ళినప్పుడు అమ్మకి చెప్పొచ్చు అనుకున్నాను. ఒకరోజు కాంతం గురించి ఆలోచిస్తూ కూర్చున్నాను. పుస్తకం చదువుదామన్నా చదవబుద్ధి కాలేదు. నా స్నేహితుడు నిద్రపోతున్నాడు. కొంతసేపటికి లైటు ఆర్పి నేను కూడా పడుకున్నాను. ఓ పదినిమిషాల తర్వాత ఎవరో సన్నగా రోదిస్తున్న శబ్దం వినపడింది. నేను వెంటనే లేచి కూర్చున్నాను. కాంతం గురించి ఆలోచిస్తున్నానేమో ఆ ఏడుపు కాంతందే అనిపించింది. మెల్లగా తలుపు తీసుకుని బయటికి వచ్చేను. నా వూహ అబద్ధం కాదు. బామ్మగారి గదిదగ్గర అరుగు మీద మోకాళ్ళమీద తల పెట్టుకుని ఏడుస్తోంది కాంతం. నా మనసు ఏమిటోలా అయిపోయింది. ధైర్యంచేసి నెమ్మదిగా వెళ్ళి "కాంతం" అని మెల్లగా పిల్చేను. ఉలిక్కిపడి తలెత్తింది ఒక్క ఉదుటున లేచి నిలబడింది. కంగారుగా చూసింది నాకేసి. వెళ్ళబోయింది. నేను చప్పున కాంతం చేయి అంది పుచ్చుకున్నాను. ఏదో చెప్పబోయను. కాని నామాట వినిపించుకోకుండానే చేయి లాక్కుని పరుగులాంటి నడకతో వెళ్ళిపోయింది. నేను అలా చేయి పట్టుకోవటంతో భయపడిందో ఏమో!

"వారం రోజులు గడిచిపోయినాయి. నేను కాంతం విషయంలో ఒక నిర్ణయానికి వచ్చేశాను. కాంతం ఒకసారి కనిపిస్తే నా అభిప్రాయం చెప్పేయాలని ఎదురు చూశాను. కాని కాంతం నన్ను చూస్తూనే భయపడ్డట్టు పారిపోయేది. ఇంక నా అభిప్రాయం ఎలా చెప్పాలో అర్థం కాలేదు. అంతక్రితం రోజునే నా స్నేహితుడు వాళ్ళ నాన్నకి ఒంట్లో బాగుండలేదని ఉత్తరం వస్తే నాలుగు రోజులుండి వచ్చేస్తానని వెళ్ళేడు.

వాడు అటు వెళ్ళేకా ఇంటి ముసలమ్మగారు "చూశావా నాయనా! భగవంతుడికి ఆ పిల్లమీద ఎంత దయలేదో" అంది. ఆవిడ మాట్లాడేది కాంతంగురించేనని నాకు అర్థమయిపోయింది. ఏమిటోనని భయమేసింది. "ఏమిటి మామ్మగారూ! ఎవరి గురించి" అన్నాను ఏమీ తెలియనట్లు. ఆవిడ నిట్టూర్చింది. "ఇంకెవర్ని గురించి నాయనా! అవధాన్లు కాంతానికి పెళ్ళి కుదుర్చుకు వచ్చేడు" అంది. నా నోటివెంట మాట రాలేదు.

"ఎలాంటి సంబంధమని అడగవేం" ఆవిడే అంది మళ్ళీ. "చెప్పండి" అన్నాను నీరసంగా. "రెండో పెళ్ళివాట్ట-నలభై ఆరేళ్లట. ఆరుగురు పిల్లలుట-పక్షవాతప్పు అత్తగారూ, చిన్నప్పుడే పుట్టింట స్థిరనివాసం ఏర్పరచుకున్న ఆడబిడ్డా—" ఇంకా ఆవిడ ఏదో చెప్తోంది.

"ఆ అమ్మాయి వప్పుకుందా మామ్మగారూ" అని అడిగాను. "ఒకటే ఏడుస్తోంది నాయనా! నాకసలు పెళ్ళేవద్దు. ఇలాగే మీకు చాకిరీ చేసుకు బ్రతుకు

డెట్ బిళ్ల వాడండి, తెలుపును పొందండి

ఇపుడు ముందుకంటే
ఎంతో ఎక్కువ మంది
డెట్ బిళ్ల యొక్క
ఉజ్వలమైన ఉతుకును
ఇష్టపడుతున్నారు;
వారంటారు,
ఇది మిరమిట్ల తెలుపును,
ఎంతో ఎక్కువగా
పొదుపును ఇస్తుంది.



డెట్ బిళ్ల

Shilpi-DM-41 A/80 Tel.

తాను అని ఏడుస్తోంది. వాళ్ళకి బాగా డబ్బుందిట. రెండువేలు అవధాన్లుకి ఇస్తున్నారు. రేపే చిన్న తిరుపతి వెళ్తున్నారట నాయనా! అక్కడే పెళ్ళిట. మేము ఇది మంచిది కాదని చెప్పేము. అది కూడా మా ఎదురుగానే-నేనా పెళ్ళి చేసుకోనని మేనమామ కాళ్లు పట్టుకుని ఏడ్చింది-దాన్తో దాన్ని బయటకి రానీయటంలేదు"

"మూడు రోజులుగా కాంతం కనిపించటంలేదు ఇందుకా అనుకున్నాను. ఏదేనా సలహా అడగడానికి సమయానికి నా స్నేహితుడు కూడా ఊళ్ళో లేడు. నాకేం చేయటానికీ పాలుపోవటం లేదు.

రాత్రి పన్నెండు గంటలు దాటివుంటుంది. కిటికీ దగ్గరగా పడక్కుర్చీ వేసుకుని పడుకున్నాను. కాంతం గురించే నా ఆలోచన. కాంతాన్ని బయటికి రానీయకపోవటంవల్ల నాకు కాంతంతో మాట్లాడ్డానికి కుదరలేదు. అయినా అన్నీ నిర్ణయించుకున్నాక నేనేం చేయగల్ను అనుకున్నాను. అలా ఆలోచిస్తున్న నాకు వున్నట్టుండి గాజుల చిరు శబ్దం అయింది. ఉలిక్కిపడి లేచి నిలబడ్డాను. కిటికీగుండా బయటికి చూశాను-నూతి పళ్ళెం మీద ఎవరో నుంచున్నట్టుగా కనపడింది. నా గుండెలు కొట్టుకున్నాయి. ఎవరా అని కళ్లు చికిలించుకుని చూశాను. సందేహం లేదు. కాంతమే! నేను చప్పున శబ్దం గాకుండా నెమ్మదిగా తలుపు తెరుచుకుని బయట కొచ్చేను.

కాంతం బావి గట్టుమీద ఓ కాలు వేసింది. గిలక దుంగని కుడిచేత్తో పట్టుకుంది. రెండో పాదం ఎత్తబోయింది-నేను మెరుపులా వెళ్ళి రెండు చేతులతో పట్టుకున్నాను. కెవ్వున అరవబోయింది. నేను నోరు నొక్కేశాను. రెండు చేతులతో ఎత్తి నా గదిలోకి తీసుకొచ్చేను. మనిషి వణికిపోతోంది. ఆ విశాలమైన కళ్లు భయంతో ఇంకా విశాలమయినాయి. గ్లాసుతో నీళ్ళు తీసుకెళ్ళి ఇచ్చేను. అందుకోలేదు. వాళ్ళవాళ్ళకి చెప్తానని భయపడిందో ఏమో! "మీ వాళ్ళకి చెప్పను. ముందు ఈ నీళ్ళు తాగు" అన్నాను. నాకేసి అలాగే చూస్తూ వణికే చేతుల్తో గ్లాసు అందుకుని అన్ని నీళ్లూ తాగేసింది. ఆ గ్లాసు గూట్లో పెట్టి కాంతంపక్కన కూర్చున్నాను. నాకేసి భయంగా చూసి, దూరంగా జరిగింది.

"ఏం భయపడకు కాంతం, చాలా రోజులుగా నీతో ఓ మాట చెప్పాలనుకుంటున్నాను. నన్ను చూస్తూనే నువు భయపడినట్టు పారిపోతున్నావు" అన్నాను. ఈసారి ఆ కళ్ళల్లో "ఏమిటా" అన్న ఆశ్చర్యం తొంగి చూసింది. "ఇలాంటి పని ఎందుకు చేయబోయావు?" అని అడిగాను. నాకేసి భయంగా చూసింది. "మీ మావయ్య నీకు పెళ్ళి కుదిర్చేట్టగా!" అని అడిగాను. కాంతం కళ్ళు నీళ్ళతో నిండుకున్నాయి. అక్కడవించి తప్పించుకు వెళ్ళిపోవటానికి ప్రయత్నిస్తున్నదానిలా కనపడింది నాకు.

"నేనంటే నీకు ఇష్టమేనా?" అని అడిగాను. అర్థం కానట్టు చూసింది. "నువ్విలాంటి పని ఎందుకు తలపెట్టావో తెలుసు. నీకు ఇష్టమైతే నేను నిన్ను



పెళ్ళి చేసుకుంటాను. మీ మావయ్యతో చెప్తాను" అన్నాను. మొదట నా మాటలకి తెల్లబోయినట్టు చూసినా వాళ్ళ మావయ్య పేరు ఎత్తేసరికి వణికిపోయింది.

"నేను ఇన్ని మాట్లాడుతున్నాను, నువ్వొక్కటీ మాట్లాడవేం?" అన్నాను. నాకేం సమాధానం చెప్పకుండా లేచి నిలబడింది. "ఎక్కడకి?" అన్నాను నేనూ లేస్తూ. "ఇంట్లోకి" అంది మెల్లగా. "నేనంటే నీకు ఇష్టమేనా?" అని అడిగాను. "ఇష్టమే" అన్నట్టు తల వూపింది. "మీ మావయ్యతో చెప్పనా" అన్నాను. "వద్దు" అంది. "ఏం?" అని అడిగాను. "చంపేస్తాడు" అంది. "నేను చెప్తాను" అన్నాను. కొద్దిసేపు మౌనంగా వుంది. ఉన్నట్టుండి నాకేసి సూటిగా చూసింది. "నిజంగా నేనంటే మీకిష్టమా!" అని అడిగింది. అంతక్రితం మాటలు రానట్టుండే కాంతం అంత సూటిగా అడిగేసరికి కొంచెం ఆశ్చర్యపడ్డాను. "ఇష్టమే" అన్నాను. "అయితే నన్ను పెళ్ళి చేసుకుంటారా?" అంది. "చేసుకుంటాను...."ఇంకా ఏదో చెప్పబోతున్నాను. మధ్యలోనే కాంతం అంది. "మీకు నిజంగా నన్ను పెళ్ళి చేసుకోవాలనే వుంటే నా మెళ్ళో పసుపుకొమ్ము కట్టి మా మావయ్య వాళ్ళ కళ్ళపడకుండా ఎక్కడకయినా తీసుకుపోండి. లేదంటే నా తల్లిదండ్రుల దగ్గరికి నన్ను వెళ్ళనీయండి" కాంతం ఏడ్చింది. "రేపే తిరుపతి ప్రయాణం. వాళ్ళు మా మావయ్యకి రెండువేలిస్తార్ట. ఎవరు చెప్పినా మావయ్య వినడు. దయచేసి నా దారికి అడ్డు రాకండి. మీ కాళ్ళు పట్టుకుంటాను"

అంటూ కాళ్ళకి చుట్టేసుకుని ఏడ్చేసింది. నా గుండె తరుక్కుపోయింది. కాంతాన్ని లేవనెత్తాను-కళ్లు తుడిచాను. "ఇంత హఠాత్తుగా ఎలా? నామీద నమ్మకం లేదా? మీ మావయ్యతో నేను మాట్లాడతాను" అన్నాను.

"వద్దు! ఈ పెళ్ళి వద్దు అంటేనే చాంతాడుతో వాతలు పడేట్టు కొట్టేడు. మీకు నిజంగా నన్ను చేసుకోవాలని వుంటే పసుపుకొమ్ము కట్టండి. తెల్లవారే లోగా నన్నెక్కడన్నా దాచండి. నాకు మీ చల్లని మనసే ముఖ్యం! మంచీ చెడ్డతో నాకు పనిలేదు" అంది.

నాకు దిక్కుతోచలేదు. తెల్లవారేలోగా ఎక్కడ దాచను? నాకు అంత పరిచయస్తులు ఎవరూలేరు. అదేమాట కాంతంతో అన్నాను.


"మీకు అభ్యంతరం లేకపోతే కొవ్వూరులో ఒకావిడ వుంది—మాకు బంధువులు కాదు కానీ, నాజీవితం ఇలా ఒడ్డుని పడిందంటే ఆవిడ చాలా సంతోషిస్తుంది" అంది. "అలాగయితే అక్కడ వుండు. ఆవిడ సమక్షంలోనే —ఆవిడ చేతిమీదుగా వివాహం జరిపిస్తుంది" అన్నాను. కాంతం ఒప్పుకోలేదు. వాళ్ళ మావయ్యకి తెలిస్తే వచ్చిలాక్కుపోతాడు. అప్పుడేమీ అనడానికి వుండదు. ఆ అడ్డుతీరిపోతే నాకు ధైర్యంగా వుంటుంది, అలా అయితేనే అక్కడ వుంటానంది.

నాగదిలోనే—నాస్నేహితుడికి కాస్త భక్తి ఎక్కువ. వాడు దేవుడి ఫొటోలూ కేలండర్లు చాలానే తగిలేచ్చేడు. ఆ దేవుళ్ళ సాక్షిగా మేమిద్దరం భార్యాభర్తలమయినాము. కాంతం సంతోషం ఏమని వర్ణించను? టాక్సీ తీసుకుని కాంతం చెప్పినావిడ—మీరాబాయమ్మ—యింటికెళ్లాము. ఆవిడ నిండు మనసుతో ఆదరించింది.

o o o o

ఈ సంగతి ఇంటి దగ్గర ఎలా చెప్పాలా అన్నదే సమస్య. కాంతంతో చెప్పి దానిచేత చెప్పించవచ్చని ధైర్యంగా వున్నాను.

కాంతం మేనమామ యింట్లో నానా గొడవా పడ్డారు. చిన్నప్పటినించీ పెంచి పెద్దచేసిన విశ్వాసం లేదని వాళ్ళత్తయ్య నానా గొడవా చేసింది. ఇలాంటి ముదనష్టపు పిల్లని నాకొంపకి తీసుకొచ్చి నా నెత్తికెక్కించేరంటూ మొగుడు మీద విరుచుకు పడింది. వచ్చే రెండువేలూ పోయాయని వాళ్ళకి చాలా బాధగా వుంది. ఎటొచ్చీ ఆయన పైకి తేలలేదు, ఆవిడ బయట పడిపోయింది. మేనత్త "ఎప్పటి కయినా ఎక్కడన్నా కనపడక పోతుందా? వూరికే వదిలిపెడతానా" అంటూ పెద్దగా కేకలు పెట్టింది. నాస్నేహితుడు వూరునించి వచ్చేకా "ఏమిట్రా ఇదీ" అన్నాడు. నేను జరిగిన సంగతంతా చెప్పాను. "నువ్వు ఆవేశంలో తొందర పడలేదుకదా?" అన్నాడు, "లేద"ని చెప్పేను. అవధాన్లుగారు దూరపు బంధువులకి ఉత్తరాలు రాసి, దగ్గరలో వున్న బంధువుల ఇళ్ళకి కాస్త ఏమాత్రం పరి



చయం ఉన్నా—గాలించి—వచ్చేడు.

నేను రోజూ వెళ్ళి కాంతాన్ని చూసి, ఇక్కడి సంగతులన్నీ చెప్పేవాణ్ని.

"మీ వాళ్ళకి తెలిపారా?" అని అడిగింది. "లేదు. పరీక్షలవగానే స్వయంగా వెళ్ళి చెప్తాను" అని చెప్పేను. అలా నేను అన్నప్పుడు ఒక్కొక్కసారి భయంగా—అపనమ్మకంగా కనిపించేది, "నాకేం భయంలేదు. వాళ్ళేమీ అనరు—నన్ను నమ్ము" అని దగ్గరకి తీసుకోగానే—చాలా ధైర్యంగా, సంతోషంగా వుండేది. నేను ఎప్పుడు వెళ్ళినా మీరాబాయమ్మగారు ఏమీ అభ్యంతరం చెప్పేదికాదు. నామీద ఆవిడకి ప్రత్యేకమైన అభిమానం వుండేది. నాకు అన్నం పెడుతూ ఒక్కొక్కసారి అభిమానం నిండిన స్వరంతో అనేది "ఎంతో పుణ్యం చేసుకుంది నాయనా, కాంతం! లేకపోతే ఇన్నాళ్లగా ఆ చెరనుండి ఎవరు విడిపించగలిగేరు? ఈ విషయం మీవాళ్ళకి తొందరగా చెప్పటమే మంచిది బాబూ!"

నెలరోజులు గడిచి పోయాయి. నా స్నేహితుడు రోజూ గొడవ చేస్తుండేవాడు. "ఇంటికి ఉత్తరం రాయటానికి భయపడినవాడివి—ఎందుకంత తొందర పడ్డావ్" అంటూ. ఇంటి దగ్గర నాన్న పద్ధతి చెప్పినా వాడికి అర్థంకాదు.

"నువ్వనుకున్నంత మూర్ఖుణ్ని కానురా! నాన్న ఒప్పుకోకపోయినా నేను కాంతానికి అన్యాయం చేయను."

పరీక్షలు దగ్గరకొచ్చేయి. నేను మధ్యలో రెండు రోజులు కాంతం దగ్గరకి



ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి



ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య

ఉగాది ఉషోదయం
తెలుగునాట శుభోదయం

ఉగాది నూతన సంవత్సరం తెలుగు ప్రజలలో
నూతన ఆశలను చిగురింపజేస్తూ
కొత్త విజయాలకు నాంది పలుకుతుంది.

వైభవ ప్రాభవాలతో వెలుగులు విరజిమ్మిన సుసంపన్నమైన
నిరంతర స్రవంతి మన తెలుగు సంస్కృతి సమైక్యతా
పునాదులపై నిర్మించబడింది.

పురాణ, ఇతిహాసాలతో విరాజిల్లుతూ దాక్షారామం, శ్రీశైలం, కాళేశ్వరం, త్రిలింగాల మధ్య వెలసిన ఆంధ్రప్రదేశ్ సౌభాగ్య సంపదల మార్గంలో ముందడుగు వేస్తోంది.

రాష్ట్రంలో ప్రజలకు మరింత ఎక్కువ ఉపాధి సౌకర్యాలు సమకూరుస్తూ పారిశ్రామికీకరణ వేగాన్ని పుంజుకుంటోంది.

రైతులు తమ ఉత్పత్తులకు ఇప్పుడు గిట్టుబాటు ధర పొందుతున్నారు. పంటల భీమా పథకం, ప్రకృతి వైపరీత్యాలవల్ల కలిగే నష్టాల నుంచి వారిని ఆదుకుంటుంది.

తెలుగునాడు కళలకు కాణాచి. అనాది నుంచి ఇక్కడ సాహిత్యం, లలిత కళలు మూడు పూవులు-ఆరు కాయలుగా విలసిల్లాయి.

సౌందర్య విలసితమైన శిల్పకళ నిర్మాణ కౌశలం తెలుగు సంస్కృతిని విశిష్ట రీతిలో తీర్చిదిద్ది ప్రత్యేకతను సంతరింపజేస్తూ మనస్సులను ఆకట్టుకుంటాయి.

ఈ పవిత్ర శుభ సమయంలో ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికీ మనమంతా పునరంకితమవుదాం.

ఆనందదాయకమైన ఉగాది పండుగ మీకు
సంతోష, సౌభాగ్య సంపదలను సమకూర్చాలి.

సమాచార, పౌరసంబంధ శాఖ, ఆంధ్రప్రదేశ్

నెం. 17

వెళ్ళలేదు. తర్వాత నేను వెళ్ళేసరికి నన్ను వాటేసుకుని చంటిపిల్లలా ఏడ్చేసింది. బ్రతిమాలగా బ్రతిమాలగా వూరుకుంది. ఎప్పుడేనా రాలేకపోతే ఇలా కంగారు పడి ఏడుస్తూ కూర్చోవద్దని చెప్పి, ధైర్యంగా వుంటానని మాటియ్యమని, మాట తీసుకున్నాను. తర్వాత నేను ఒకటి రెండుసార్లు పైకి తేలకపోయినా అన్నం తినేదికాదుట. దిగులుగా కూర్చునేదిట. నేను వెళ్ళినప్పుడు మీరాబాయమ్మగారు చెప్పేది. "రెండు రోజులయింది నాయనా-మూడురోజులయింది నాయనా కాంతం నవ్వి" అంటూ.

పరీక్షలయిపోయినాయి. రెండురోజులు కాంతం దగ్గరుండి వెళ్దామని వచ్చేను. కాంతానికి ఒంట్లో బాగుండలేదు. పడుకుంది. "ఏమిటి సుస్తీ?" అని కంగారుగా అడిగాను. "ఏమీ లేదు" అని నవ్వింది. "డాక్టరుకి చూపించు కున్నావా?" అని అడిగాను. "లేదని" తలూపింది. "ఎన్నాళ్ళమట్టీ" అని కోపంగా అడిగాను. నేను వారం రోజులుగా వెళ్ళనందుకు దిగులుపడి చూపించు కోలేదనుకున్నాను. "ఎందుకంత భయం-ఏం లేదు" సిగ్గుగా నవ్వింది. అది నేనేం గుర్తించలేదు. ఇంతలో మీరా బాయమ్మగారు కాఫీ గ్లాసుతో అక్కడికి వచ్చింది. ఆవిడని అడిగాను "మీరన్నా కాంతాన్ని కేకలేసి చూపించద్దా" అని. ఆవిడ నవ్వుతూ "ఏం కంగారు లేదు నాయనా! ఈ టైములో అలాగేవుంటారు" అంది. నాకు అర్థం కాలేదు. "నువు తండ్రివి కాబోతున్నావు...."

నేను బయలుదేరేముందు నాన్నగారి దగ్గరనుండి రిజిష్టరు కవరు వచ్చింది. ఇదే టెలిగ్రాంగా భావించి వున్నపళంగా రమ్మని. ఏమిటో అర్థం కాలేదు.

కాంతానికి ధైర్యం చెప్పి నాలుగు రోజుల్లో వస్తానని చెప్పి వూరు వచ్చేను.

ఇంటిముందు పెద్ద పందిరి. ఇంటినిండా చుట్టాలు, ఇంటి ముందు పందిరి చూశాక భయమైతే తగ్గింది కాని, పెళ్ళి ఎవరిదీ? వర్ధని పెళ్ళా! అనుకుంటూ లోపలికి అడుగు పెట్టేను.

"అదుగో పెళ్ళికొడుకూ! మాటల్లోనే వచ్చేడు" అన్నారు ఇద్దరు ముగ్గురు. నావెనక ఎవరేనా వున్నారా అని తిరిగి చూశాను. ఎవరూ లేరు. వాళ్ళన్నది నన్ను చూసే—నాగుండె ఝల్లుమంది. వెంటనే నా నోటివెంట మాట రాలేదు. తర్వాత తేరుకుని—ధైర్యం తెచ్చుకుంటూ "ఎవరికి పెళ్ళి?" అన్నాను.

"ఇంకెవరికోయ్! నీకే" సింహఘర్జనే.

"నాకా!?"

"లేకపోతే నాకా?"

అదివరకు నేను వర్ధనిని చేసుకోనని ఓసారి అనేసరికి నానా గొడవా అయింది. అమ్మ నన్ను లోపలికి తీసుకెళ్ళింది. "ఏమిటమ్మా ఇదీ?" అని అడిగాను. అమ్మ ఏదో చెప్పబోతోంటే వెనకాలే వున్న నాన్నగారు "నీకూ వర్ధనికి ఎల్లుండే పెళ్ళి. ఇంక నోరుఎత్తటానికి వీలులేదు" అన్నారు. (సశేషం)

అంతర్జాతీయ మేధావుల ఆలోచనా మధనం!

చేతవెన్నముద్ద

—'వాకాటి'

చీకటి దారిన వెలుగురేఖ
మార్టిన్ లూథర్ కింగ్

ఆ పిల్లల పేర్లు క్రిస్టీనా, మార్టిన్.

వాళ్ళిద్దరూ ఉదయాన్నే లేచి ఆటలకు పరుగెత్తేవాళ్ళు. వాళ్ళ వీధిలోని దుకాణం వున్న ఇంటిముందు నిల్చుని-"టాం! పీటర్! మేం వెళుతున్నాం-" అని అరచే వాళ్ళు.



టాం, పీటర్ బయటికొచ్చేవాళ్ళు. నలుగురూ కలిసి మైదానానికి వెళ్ళి తనివితీరా ఆటలాడి ఏ మధ్యాహ్నమో అలసి ఇళ్ళకు వచ్చేవారు.

క్రిస్టీనా, మార్టిన్‌లను బడిలో చేర్పించారు. టామ్‌నూ, పీటర్‌నూ కూడా చేర్పించారు గాని, వేరే బడిలో!

బడినుంచి వచ్చాక మొదటిరోజు మధ్యాహ్నం క్రిస్టీనా, మార్టిన్‌లు దుకాణం దగ్గర కెళ్ళి ఎలుగెత్తి అరిచారు. టామ్, పీటర్ బయటికొచ్చారు కాని కదలలేదు. "ఇక మీదట మీతోబాటు కలిసి ఆడుకోవద్దంది మా అమ్మ-" అన్నారు.

"ఎందుకు" అని ఆశ్చర్యంతో అడిగారు క్రిస్టీనా మార్టిన్లు.

"మీరు 'నల్ల'వారు గనుక!" అని జవాబు వచ్చింది!!

పాదాలక్రింది నేల హఠాత్తుగా మాయమయితే ఎట్లా వుంటుంది?

ఆ ఏడాది చివర బడి ఉపాధ్యాయుడు పిల్లలను విహారయాత్రకు తీసుకెళ్ళాడు.



ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి



ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య

ఆంధ్రప్రదేశ్‌లో చేనేతకు చేయూత

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం క్రింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము చేనేత పనివారలకు అన్ని విధాల సహాయం అందజేస్తోంది.

- 1975-76 సంవత్సరంలో 1024 ప్రాథమిక చేనేత పనివారల సహకార సంఘాలు ఉండగా, అవి 1,338కు పెరిగాయి. ఈ సంఘాలలోని సభ్యులసంఖ్య 2.25 లక్షల నుంచి 3.40 లక్షలకు పెరిగింది.
- చెల్లించబడిన వాటా ధనం రూ. 1.26 కోట్ల నుంచి రూ. 5.56 కోట్లకు పెరిగింది. కార్యనిర్వాహక పెట్టుబడిధనం రూ. 1.50 కోట్ల నుంచి రూ. 7.86 కోట్లకు పెరిగింది.
- వస్త్రాల ఉత్పత్తి విలువ రూ. 11.30 కోట్ల నుంచి రూ. 33.00 కోట్లకు 300 శాతం పెరిగింది.
- కొత్తగా చేపట్టిన జనతా వస్త్రాల ఉత్పత్తి 3.00 కోట్ల మీటర్ల స్థాయికి చేరుకుంది.

- ఎపెక్స్ నేత పనివారల సంఘాల వాటా ధనం రూ. 105 లక్షల నుంచి రూ. 606 లక్షలకు, కార్యనిర్వాహక పెట్టుబడి రూ. 1.95 కోట్ల నుంచి రూ. 12.50 కోట్లకు పెరిగింది.
- వస్త్రాల విక్రయాల విలువ 1975-76లో రూ. 7.75 కోట్లు ఉండగా 1980-81లో రూ. 30.00 కోట్లకు పెరిగింది.
- 129 కొత్త విక్రయ కేంద్రాలు 3 కొత్త చేనేత విక్రయ శాలలు, 2 ఎగుమతి కేంద్రాలతోసహా మొత్తం 437 విక్రయ కేంద్రాలు పని చేస్తున్నాయి. వాటిలో చాలా వాటికి ప్రభుత్వ సహాయం లభిస్తోంది.
- నేతకు ముందు, ఆ తర్వాత కావలసిన ప్రాథమిక సౌకర్యాలను కూడా కల్పించారు.
- రాష్ట్రప్రభుత్వం రూ. 21.00 లక్షల పెట్టుబడితో **5 ఆధునిక** అద్దకం యూనిట్లు, రు. 345 లక్షల ఖర్చుతో 50, 000 నుంచి **60, 000** మీటర్ల నూలు దారం, దాదాపు 20, 000 మిశ్రమ లేదా కృత్రిమ దారం ప్రాసెస్ చేసే శక్తి గల మూడు పోస్ట్‌లూమ్ యూనిట్లు నెలకొల్పారు.
- 4 సలాలు చీలువల మెర్సిరైజ్ యూనిట్లు, 6 స్క్రీన్ ప్రింటింగ్ యూనిట్లు, 2 మినీ పోస్టులూమ్ ప్రాసెసింగ్ యూనిట్లు నెలకొల్పే కొత్త పథకాలను రూపొందించారు.
- రాష్ట్రంలో జవుళి పరిశ్రమలోని ప్రభుత్వ రంగ సంస్థలు, సహకార సంస్థలు విదేశాలకు రూ. 257 లక్షల విలువ చేసే దుస్తులు, వస్త్రాలు ఎగుమతి చేశాయి.
- సహకార నూలు మిల్లులు దారం ఉత్పత్తిని వార్షికంగా 25,000 బేళ్ళ నుంచి 45,000 బేళ్ళు పెంచాయి. కొత్తగా మరో 6 సహకార నూలు మిల్లులు ఏర్పాటు చేయడం ద్వారా ప్రస్తుత ఉత్పత్తి స్థాయిని రెండు రెట్లు పెంచాలని ప్రతిపాదించారు.
- రాష్ట్రంలో ప్రప్రథమంగా చిత్తూరు జిల్లాలోని సత్యవేడులోని సహకార రంగంలో పోలిస్టర్ దారం తయారీ యూనిట్టును ఏర్పాటు చేస్తున్నారు.
- ఉత్పత్తిని విస్తరింపజేసి, నేత పనివారలకు మరింత లాభసాటిగా అయిన వేతనాలను లభింపజేసే లక్ష్యంతో ప్రభుత్వ సహాయంతో రూ. 102.00 లక్షల పెట్టుబడితో మగ్గాల ఆధునికరణ కార్యక్రమాన్ని అమలు జరిపారు.
- గత 5 నుంచి 6 సంవత్సరాల కాలంలో యీ పరిశ్రమకు ప్రభుత్వ సహాయం 12 రెట్లు పెరిగింది. 1975-76 చేనేత పరిశ్రమ అభివృద్ధికి ఒక కోటి రూపాయలకు తక్కువగా పెట్టుబడి వుండగా 1980-81 సంవత్సరంలో యీ మొత్తం 12 కోట్ల రూపాయిలకు పెరిగింది.

ఈ విధంగా ఆంధ్రప్రదేశ్‌లోని చేనేత పనివారలకు ప్రభుత్వం సర్వ విధాలా గరిష్ట స్థాయిలో తోడ్పాటు, సహాయం అందజేస్తోంది.

సమాచార, పౌరసంబంధ శాఖ, ఆంధ్రప్రదేశ్

నెం. 20

ఆ నీగ్రో పిల్లలందరూ పిచ్చుకలవలె, జింకల వలె హాయిగా ఎగురుతూ గెంతుతూ రోజంతా గడిపారు. సాయంకాలం బస్సులో ఇంటికొస్తున్నారు. పిల్లలంతా కులాసాగా పాడుతున్నారు. ఒక స్టాప్‌లో కొందరు తెల్లవారు బస్సులోకి ఎక్కారు. కాని అన్ని సీట్లూ నిండి వున్నాయి. నల్లవారు లేచి నిల్చుని తెల్లవారిని కూర్చోనివ్వాలని బస్సుడ్రైవర్ ఆజ్ఞాపించాడు. ఉపాధ్యాయుడు, ముగ్గురు విద్యార్థులు లేచి నిల్చున్నారు. కాని మార్టిన్‌కు అతడి మిత్రులకు చాల కోపం వచ్చింది. వాళ్లు తమ సీట్ల నుండి లేవలేదు. మళ్ళీ డ్రైవర్ అరిచాడు. "ఏయ్ నల్ల కుక్కల్లారా! లేవమంటే లేవరేం?" ఉపాధ్యాయుడు మార్టిన్ భుజం తట్టి— "అది చట్టం; చట్టాన్ని మనం అనుసరించాలి." అన్నాడు.

పెరిగి పెద్దయినాక ఆ సంఘటన గుంచి- "మేములేచి నిల్చున్నాం. అట్లాంటా దాక 90 మైళ్ళ దూరమూ నిలబడే వున్నాము. ఆ సాయంత్రం నా మనసులో చెలరేగిన అవమానం, ఉక్రోషం — నేనెన్నటికీ మరవలేను—" అని రాశాడు మార్టిన్ లూథర్ కింగ్.

పారిజాతం మీద ఇనుప పాదం ముద్ర ఎలా వుంటుంది.

మార్టిన్‌కు ఎనిమిదేళ్ళ వయసులో— ఒక సంఘటన జరిగింది. సుప్రసిద్ధ నీగ్రో గాయకురాలు యిన్‌బెస్సీస్మిత్ ఒక ప్రమాదానికి గురి—అయింది. వెంటనే అంబులెన్సులో ఆమెనా దగ్గర్లో వున్న ఆస్పత్రికి తీసుకువెళే — అది తెల్లవారి కోసం ప్రత్యేకించినదని ఆమెను లోపలికి రానివ్వలేదు. ఆ మిసిసిపీ ప్రాంతంలోవున్న ఆస్పత్రిలన్నీ అలాటివే అయినందున ఆ గాయపడిన వ్యక్తికి వైద్య సహాయం — అందలేదు. సకాలంలో రక్తం ఎక్కించ నందున బెస్సీస్మిత్ స్ట్రెచర్ మీదే మరణించింది!

— ఆమెకు కావలసివచ్చి, దొరకక పోయిన రక్తం రంగేమిటి? నలుపా తెలుపా?

o o o o

'ఇంద్రనీలము నల్పు, ఇంద్రాచలము నల్పు
యమునా నదియు నల్పు, యముడు నల్పు
సామజంబు నల్పు, రామచంద్రుడు నల్పు
రతివల్లభుడు నల్పు, రాత్రి నల్పు
ఆవేశమది నల్పు, హరుని కంఠము నల్పు—"

అని తెలుగు పద్యకారుడు నలుపు నాణ్యతను ఎంత వర్ణించినా ఆమెరికాలోని నీగ్రోల తది తరతరాల శాపమై, రౌరవ నరకమై తాండవం చేస్తున్నది.


అబ్రహాం లింకన్ పుట్టిన ఆ నేలలో, రాల్ఫ్‌వాల్డో ఎమర్సన్ పలికిన ఆ భూమిలో, అల్లంత ఎత్తున చేతిలో వెలుగు దివ్వెలో, అందరి సమానతనూ ఆశీర్వదిస్తున్న అభయహస్తపు 'స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ' నిలబడిన దేశంలో, ఇరవైయవ శతాబ్దపు పట్టపగలే ఈ అమవసి నిసి!

'Man's in humanity to man makes Countless thou sand mourn—" అన్న కవి రాబర్ట్ బర్న్స మాట ఎన్నటికి అబద్ధం అయ్యేను!

బాధల క్రూర మృగాలు విశృంఖలంగా విహరించే అటవీ నాగరికత మధ్య పావురాలూ, పశువులూ, లేళ్ళూ, లేగ దూడలూ బ్రతకగల గతం కోసం, తమ జీవితాలను ధారపోసిన ఎందరో మహానుభావులలోని ముందరి వరసలో వాడు మార్టిన్ లూథర్ కింగ్!

1929 జనవరి 15 న పుట్టిన కింగ్ 1968 ఏప్రిలు 4 న ఒక హంతకుడి తుపాకి గుండుకు ఎర అయ్యే లోగా అమెరికాలోని నీగ్రోలను నిద్ర లేపి, మట్టికి ప్రాణంపోసి, బొగ్గును నిప్పుగా రగిల్చిన విప్లవ మూర్తి.

నీగ్రోలకు ఓటింగ్ హక్కు కూడా రాదన్న దిన పత్రికకు వ్యతిరేకంగా ఉద్యమం నడిపిన వాడు. బళ్ళల్లో తెల్లవారయినా, నల్లవారయినా ఉపాధ్యాయు



లందరికీ జీతాలు సమానంగా వుండాలని పోరాడినవాడు తండ్రి. ఆగట్టి చెట్టునపుట్టిన పట్టుగొమ్మ 'మైకేల్' లూథర్ కింగ్. అతగాడి ఆరవ యేట తండ్రి అతడి పేరును ప్రొటస్టెంటు మత విప్లవ కారుడికి గుర్తుగా 'మార్టిన్ లూథర్' కింగ్‌గా మార్చివేశాడు! థోరో రాసిన "సివిల్ డిస్ ఒబీ డియన్స్" వ్యాసాన్ని 1944లో చదవగానే తన దారి తెలిసినట్లయింది కింగ్‌కు.

—తనలో రగులుతున్న ఆకాంక్షలకు స్వరూపం యివ్వడానికి మాతాచార్య పదవియే మంచిదారి అని నమ్మిన మార్టిన్ లూథర్ కింగ్ 1955లో చదువు ముగించి మాంట్ గోమరీ చర్చిలో ఆచార్య పదవి నలంకరించాడు. అదే సంవత్సరంలో చక్కని పాట కత్తె అయిన కొరెట్టాని చేపట్టాడు. అదే సంవత్సరం డిసెంబర్ మొదటి తేదీన బస్సులోనించోవడానికిప మాత్రమూ ఓపికలేని ఒక నీగ్రో వనిత తెల్లవారికోసం లేచి నిల్చోడానికి నిరాకరించింది. ఆమెను అరెస్టు చేసి, పది డాలర్లు జరిమానా విధించడంతో నీగ్రోలు అగ్గి దగ్గ మహాగ్రహులయ్యారు.

అప్పుడు వారి ఎదుట నిలిచాడు మార్టిన్ లూథర్ కింగ్. 'హింస కాదు, అహింస మన ఆయుధం' అన్నాడు. వారికి ముందుగా నిలబడి, వారిని ముందుకు నడిపించ సాగాడు.

అతడి నాయకత్వం క్రింద నీగ్రోలు బస్సులు ఎక్కడం మానివేశారు. వర్షాకాలం మొదలయింది. అయినా నీగ్రోలు నడుస్తూనే వున్నారు. ప్రయాణీకులు లేనందున బస్సుల కంపెనీకి 40 మిలియన్ డాలర్లు (సుమారు 32 కోట్ల రూపాయలు) నష్టం వచ్చింది. తెల్లవారి ఆధిపత్యంక్రింద వున్న కౌన్సిలు కఠిన చర్యలు తీసుకుంది. కింగ్‌ని అరెస్టు చేశారు. కొట్టారు. అవమానించారు. కాని "ఆ చీకటి క్షణంలో తలను

మేజామీద పెట్టి మనసారా ప్రార్థించాను. దైవసన్నిధిలో వున్నట్టి అపూర్వమైన అనుభూతి నాకు కల్గింది. 'సత్యంకోసం, న్యాయంకోసం పోరాడు! దేవుడు నీ ప్రక్కనే వుంటాడు' అని నాలోపల ఎవరో పలికినట్లయింది. నాలోని సందేహం, భయం ఎగిరిపోయాయి. బయట పరిస్థితులన్నీ అలాగే వున్నాయి. కాని నాలోపల దేవు డుదయించాడు-" అంటాడు కింగ్.

అతడి ఇంటిమీదకు బాంబులు విసిరారు. మళ్ళీ ఇంకోసారి అరెస్టు చేశారు. స్థానిక కోర్టులో తెల్ల జడ్జీద్వారా నల్లవారికి వ్యతిరేకంగా తీర్పు నిప్పించారు. కాని కింగ్ సుప్రీంకోర్టుకు వెళ్ళాడు. 1956 నవంబర్ 13న-"బస్సులలో వర్ణ వివక్షత రాజ్యాంగ చట్ట విరుద్ధం!-" అని సుప్రీం కోర్టు తీర్పు నివ్వడంతో, తరతరాలుగా గులాములుగా తలవంచిన నీగ్రోజాతి నిటారుగా తల ఎత్తి నిలబడింది. అదేరోజున మార్టిన్ లూథర్ కింగ్, ఇతర నీగ్రోలు కలసి తెల్లవారితో సమానంగా బస్సులెక్కి ప్రయాణించారు.

నీగ్రోలను విద్యావంతులు చేసి, వారిని అభిమానంగల చైతన్య దీపాలుగా వెల్గించే నిమిత్తం కింగ్ ఒక సంస్థను స్థాపించాడు. క్రమంగా వేలాది కార్యకర్తలను తయారు చేసి దేశం నలుమూలలకు పంపసాగాడు. 340 సంవత్సరాలపాటు సర్వావమానాలూ సహించిన నిగ్రో లందరూ సమాన హక్కులకై శాంతియుతంగా పోరాడేలా చేశాడు.


"క్రైస్తవ మతాశయాలు నాకు సంయమనం నేర్పితే — గాంధీజీ నా కార్య నిర్వహణకు దారి చూపాడు!" అన్న మార్టిన్ ఒకసారి గాంధీజీ గురించి ఉపన్యాసము విని ముగ్ధుడై గాంధీ మీద, అహింసాయుత విప్లవంమీద ఉన్న పుస్తకాలన్నీ చదివి జీర్ణించుకున్నాడు. 1959లో కింగ్ భారతదేశానికి వచ్చినప్పుడు—" అపకారికి ఉపకారం చేద్దాం. చెడుకు మంచితో స్వాగతం చెబుదాం. శత్రువులను ప్రేమిద్దాం. క్రైస్తు దారి చూపించాడు; గాంధీ ఆదారి గమ్యానికి చేర్చగలనని ఋజువు చేశాడు" అన్నాడు.

అందుకనే 'న్యూయార్క్ టైమ్స్' పత్రిక 1961 కింగ్‌ను గురించి రాస్తూ—" అతడిలో అహంకారంగాని, కృత్రిమమైన మేధో విన్యాసంగాని కన్పించవు. తన్ను యాతన పెట్టిన తెల్లవారిమీద అతడిలో ద్వేషభావం లేదు అని పేర్కొంది.

1863 జనవరి ఒకటవ తారీకున అబ్రహాం లింకన్— "నేటి నుండి బానిస లందరికీ సంపూర్ణ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ప్రకటిస్తున్నాను—" అన్నాడు. 1963లో ఆ ప్రకటన శతజయంతి సందర్భంగా నల్లవారికి అన్నిచోట్ల, అన్ని రంగాలలో సమానత్వం సంపాదించే ఉద్యమం మొదలు పెట్టదలిచాడు. క్లబ్‌లలో, హోటళ్ళలో, ఆఫీసుల్లో, ఆస్పత్రులలో, దుకాణాలలో నల్లవారు ప్రవేశించి తెల్లవారితో సమానంగా కూర్చునే ఉద్యమం మొదలు పెట్టారు.

దాంతో మళ్ళీ తెల్లవారి ఆగడం మొదలయింది. అరెస్టులు, అల్లర్లు మొదలయ్యాయి. 3000 మంది నీగ్రోలతోబాటు కింక్ నుని అరెస్టు చేశారు. అతడిని ఎక్కడికి తీసుకువెళ్ళారో తెలియక మూడురోజులు తల్లడిల్లిన అతడిభార్య కొరెట్టా అమెరికా అధ్యక్షుడయిన కెనెడీకి ఫోన్ చేసింది. ఆయన అప్పుడులేడు. ఆ మరుసటి ఉదయం కెనెడీ ఆమెకు స్వయంగా ఫోన్‌చేసి, క్షమాపణలు చెప్పి కింగ్ అతి త్వరలో ఆమెను కలుసుకుంటాడని చెప్పాడు. నాలుగు రోజుల తర్వాత కింగ్ విడుదల అయ్యాడు—వెంటనే ఉద్యమమూ మొదలయింది.

1964 నోబెల్ శాంతి బహుమతిని 35 సంవత్సరాల మార్టిన్ లూథర్ కింగ్‌కిచ్చారు. అతడు — 'సమాన హక్కులు పోరాటానికి కానుకగా' ప్రపంచం ఇచ్చిన



గుర్తింపుగా దానిని స్వీకరించి ఆ డబ్బు మొత్తాన్ని నీగ్రోల సంక్షేమ నిధికిచ్చి వేశాడు.

నోబెల్ పురసా అందుకుంటూ— ఒకనాడీ ప్రపంచంలో యుద్ధం బదులు శాంతి, రక్తం బదులు ప్రేమ నిలుస్తాయని నమ్మడానికి సాహసిస్తున్నాను. సింహము, గొర్రె పిల్లా కలిసి ఎట్టి భయమూ లేకుండా జీవిస్తాయని ఆశిస్తున్నాను. ఆ రోజుకూ మనకూ మధ్య ఎన్నో అవరోధాలున్నప్పటికీ, వాటన్నిటినీ దాటి తీరుతాము—" అని ఎలుగెత్తి చాటిన మార్టిన్ లూథర్ కింగ్ గొంతు రాబోయే యుగాలకు భూపాల రాగం.

ఇంకా ఉద్యమం నడుపుతుండగానే '68లో ఏప్రిలు 4న ఒక హంతకుడు పేల్చిన తుపాకి గుండు కింగ్ శరీరాన్ని చంపింది. కాని అతడి ఆత్మశక్తి దివ్యంగా వెలుగుతూనే వుంది.

ప్రహ్లాదుడిని హిరణ్యకసిపుడు హింసించాడు. సీతమ్మతల్లిని రావణుడు చెరపట్టాడు. అబ్రహాం లింకన్‌ను, గాంధీని, కెనడీని ఆధునిక యుగపు రాక్షసులు కాల్చి చంపారు. మనిషిని చంపగలరుగాని మనిషిలోని రేపటి యుగాల వెలుగును చంపలేరు. అది చిరంజీవి.

అందుకనే కోటి కోటి చీకట్లను దాటుకుని మానవ జాతి వెలుగుల ధనుష్కోటి వైపే నడుస్తుంటుంది. "బాగా చీకటిగా వున్నప్పుడే నక్షత్రాలు కనపడతాయి—" "ఏది సత్యం, ఏదసత్యం—" అన్న చీకటి ఆవరించినప్పుడెల్లా దారి చూపే ధ్రువ తారలు గాంధీలు, మార్టిన్ లూథర్ కింగ్‌లు!

★

మినీ కథ

మగవాడి మనసు

సి. వి. ప్రభ

చెవి దగ్గర రేడియో పెట్టుకుని క్రికెట్ కామెంటరీ వింటూ, హడావిడిగా ఇంట్లోకి ప్రవేశించేడు రవికుమార్. అప్పటిదాకా స్నేహితులతో బాతాఖానీ వేసివచ్చాడేమో భోజనం వేళ దాటిపోయింది కూడా........ ఆత్మారాముడు అదేపనిగా ఘోషిస్తున్నాడు.

రజని దేవుడిదగ్గర దీపం వెలిగిస్తోంది– బూట్లకాళ్ళతో వచ్చిన అన్నను చూసి, "ఏయ్ .... ఏయ్.... ఏమిటిది .... ముందు బయటికినడు కళ్ళు పోతాయి" అని కంగారెత్తేలా కేకలు పెట్టేసింది.

దేవుడి గదిలో నుంచీ అప్రయత్నంగానే ఒక అడుగు వెనక్కి వేసి,

"నాన్సెన్స్....దేవుడూలేడు, దయ్యమూలేదు....కన్పించిన పటానికల్లా దేవుడంటూ మొక్కుతూ లేకపోతే మీ ఆడవాళ్ళకు వేరేపని లేదు....నాకెందుకుగ్గానీ ఆకలి మండిపోతుంది....అమ్మఏదీ ?"

"ఇప్పటికి అమ్మా, ఇల్లూ గుర్తుకు వచ్చేయా నాయనా నీకు ? అమ్మ ఇప్పుడే పడుకుందిగానీ పద, నేను అన్నంపెడతా"

సుష్టుగా భోజనం కానిచ్చి, మళ్ళీ వెక్కడకో తయారవుతున్న రవిని, "మళ్ళీ ఎక్కడికి అన్నయ్యా ఇంత ఎండలో ?" అని అడిగింది రజని.

"ఛ....ఎప్పుడూ వెధవ ఆరాలు.... ఎక్కడికైతే నీకెందుకు....సెలవులేగా.... కాసేపు ఫ్రెండ్స్‌తో గడిపితే నీకు సంజాయిషీలు చెప్పాలా ?"

"అదికాదురా అన్నయ్యా ! నాకూ్కడా బోర్ కొడుతోంది.... అందుకని..." గోముగా స్వరం మార్చి పలుతున్న చెల్లెల్ని కనుబొమ్మలు ముడివేసి చూసేడు రవికుమార్.

"అందుకని....అందుకని నన్నేం చెయ్యమన్నావు ? నీ ఎదురుగా నిలబడి డాన్స్ చెయ్యమంటావా ?"

"ఎప్పుడూ అలా కసురుకుంటావేమిట్రా అన్నయ్యా....బోర్‌గా ఉంది....ఇంట్లో ఒక్కదానికీ ఏం తోచడ లేదు....ఈ మధ్య ఇందిరా పార్కు ఎదురుగా కొత్తగా కట్టేరట .... రామకృష్ణమఠం — చాలా బాగుందట.... చూ
వెళదాం రా నే ...


"ఆహా ఏం" గొప్ప కోరిక ... నాతల్లీ ? ఏతమీతోచ ... చదువుకో .... లేకపోతే నీ ఫ్రెండ్స్‌తో సినిమాకు పో....సుదర్శనలో ... సినిమా వచ్చింది కూడా."

రజని ముఖం చిన్నబోయింది.

"నిన్నెవడూ సలహాలు ఇవ్వమన్లేదు గానీ వెళ్ళు." అంది కోపంగా....

అసలు ఎప్పుడడిగినా ఇంతే....చక్కగా అన్నయ్యవు వున్నావని ఎక్కడికైనా తీసికెళ్ళమని అడిగితే అంత విసుగు ఎందుకూ?"

"ఎందుకా? నిన్ను నేను బయటకు తీసికెళ్ళానంటే అక్కడ నా డ్యూటి ఏమిటో తెలుసా? బాడీగార్డు పని! రకరకాల రోగ్స్ అందరితో—సినిమాలో హీరోలా—నేను స్టంటు చేయాల్సి వస్తుంది. నామాట విని, బుద్ధిగా ఇంట్లో కూర్చుని పుస్తకాలు చదువుకో....ఆ ఇందిరాపార్కు దగ్గర అమ్మాయిల్ని చూడటానికే కాపు వేస్తారు గాలి వెధవలు....ఇప్పుడు అది చూడకపోతే కొం



వలు మునిగిపోవుగాని." అనేసి గబగబా బయటకు వెళ్ళిపోయాడు రవికుమార్.

o o o o

మరునాడు నాన్నగారి ఫామిలీ ఫ్రెండ్ వాసుదేవరావుగారి ఇంటికి పనిమీద నాన్న పంపిస్తే వెళ్ళేడు రవికుమార్.

"మా డాడీ లేరండీ...బయటకువెళ్ళేరు ఆయన కోసమే నేను చూస్తున్నా" అంది లాయరు వాసుదేవరావుగారి అమ్మాయి బయటకువచ్చి.

ఆమె చేతిలో చిన్న పూలబుట్ట.... అందులో కొబ్బరికాయ....పూలు....పళ్ళు! రవి ఆమె వైపు చూసేడు.

జరీపువ్వులున్న నీలం రంగు పట్టుచీర కట్టుకుని....చెవులకు జుంకాలతో....అందమైన ముస్తాబులో మెరిసి పోతోంది ఆ అమ్మాయి.

"గుడికి వెళ్తున్నారా?" అడిగేడు అప్రయత్నంగా.

"అవునండీ....ఏం....మీరు వస్తారా?"

తత్తరపడ్డాడు రవి.

ఎదురుచూడని ఆహ్వానం....అందమైన అమ్మాయితో చల్లని సాయంత్రం వేళ....షికారుగా నడుచుకుంటూ....

"ఏమిటి ఆలోచిస్తున్నారు? నాన్నగారు వస్తారేమో అని చూస్తున్నానండీ.... ఇవ్వాళ నా పుట్టిన రోజు....కాని ఒక్కదాన్ని వెళ్ళాలంటే...."

ఆ అమ్మాయి మాట పూర్తి కాకముందే, "నేను వస్తాను....పదండి." అన్నాడు.

"అరె....అన్నట్టు మీరు దేవుడ్ని నమ్మరని గుర్తు....మరి గుడికి...." అంతలో అంది ఆ అమ్మాయి సందేహంగా.

పర్లేదు....పర్లేదు....పదండి....మీకు తోడుగా వస్తున్నానని అనుకోండి."

అతనికేంతో హాయిగా వుంది....గొప్పగా, థ్రిల్లింగ్‌గా ఉంది. ఒక అమ్మాయి....అందునా అందమైన ఆడపిల్ల తనని అడిగి.... తోడు తీసికెళ్తున్నందుకు!

ఆ రాత్రి పదిగంటలయేక....

రజని తల్లితో అంటోంది—

"అమ్మా! నీ కొడుకు మొన్న నన్ను బయటికి తీసికెళ్ళరా అంటే వెయ్యి శ్రీరంగనీతులు వల్లించేడు....మరి ఇవ్వాళ ఈ నాస్తికులుంగారు గుళ్ళో రాళ్ళని పూజించడానికి వెళ్ళాడో....రత్నంలాంటి అమ్మాయిని ఆరాధించడానికి వెళ్ళేడో అడుగు!"

క్రీగంట అన్న పడుకున్న మంచవైపు చూసింది నవ్వుదాచుకుంటూ.

'అమ్మరాక్షసీ....నువ్వెప్పుడు చూసేవే?' తిట్టుకుంటూ, దుప్పటి ముసుగు ఇంకాస్త పైకి లాక్కుని గురక పెట్టటం ప్రారంభించేడు రవికుమార్. విననట్టుగా!

★

కొత్త పుస్తకంతో కొంతసేపు

ఆంధ్ర సాహిత్య ప్రపంచంలోకి వేమన అడుగు పెట్టటానికి అనుమతిస్తూ, అదునా ఆయన్ని ప్రజాకవిగా అంగీకరిస్తూ, ఆయనమీద పరిశోధనకి ఓం ప్రథమంగా ఒక తెలుగు విశ్వవిద్యాలయం డాక్టరేట్ పట్టా యిచ్చింది. ఇది వేమన కీర్తిప్రతిష్ఠలకేమీ కిరీటం కాదుగాని, మన తెలుగు విశ్వవిద్యాలయాల్లోని తెలుగు శాఖల పరిణామ చరిత్రలో ఒక సువర్ణ ఘట్టం.

ఆంధ్ర భారతానికి కవిత్రయంలాగ, తెలుగు సాహిత్య క్షేత్రంలో చల్లటి ఫల వృక్షంగా వేమనని పాదుకొల్పి, నేటి విస్తృత పరిశోధనలకి కారకులయిన వారు ముగ్గురు—రాళ్ళపల్లి వారు, నార్ల, శ్రీశ్రీ. రాళ్ళపల్లి వారు స్వయంగా ఆచార్యులు. డా॥ కట్టమంచి యిచ్చిన స్ఫూర్తినందుకుని, కట్టుకథల్లోని రాజభోగాల వేమన పగటి వేషాన్ని వదిలించి, సాధారణ సంపన్న కాపు వంశస్థుడిగా, ఆనాటి మనుషుల దగుల్బాజీ తనాన్ని చూసి కుపితుడైన ఉద్రేకిగా, ఎట్లా అయినా తన వారి మూర్ఖత్వాన్ని వదిలించి వాళ్ళ జీవితాల్లో ఆనందజ్యోతులు వెలిగించాలని తపనపడ్డ దయాళువుగా, లోతైన జీవితానుభవం అందించిన హాస్యం, పరిహాసం ద్వారా అశేష జనావళిని ఆకర్షించిన బోధకుడిగా, నిస్సంగిగా వేమన మూర్తిని మన కళ్ళకు కట్టారు రాళ్ళపల్లి వారు. అట్లాంటి వేమన సూక్తుల్లో జీవన సారం కాక ఏముంటుంది, మనుషుల్ని కడిగిన



డా॥ ఎన్. గోపి పరిశోధనా గ్రంథం

ప్రజాకవి వేమన

కవిత్వధార లేకుండా ఎట్లా వుంటుంది? అని ప్రశ్నించారు రాళ్ళపల్లి.

నార్లవారు మేధావి, పాత్రికేయులు, రచయిత. మానవతా ప్రవక్తగా వేమనని దర్శించి, ఈ తెలుగు ప్రవక్తని మిగతా భారతజాతికి పరిచయం చేశారు. కేంద్ర సాహిత్య అకాడమి ద్వారా వీరు ప్రచురించిన 'వేమన' అన్న చిన్న పుస్తకంతో భారత సాహిత్యకారుల పరంపరలో వేమనని సుప్రతిష్టించారు. స్వయంగా వేమననించి స్ఫూర్తి పొంది, ఆయన చెప్పిన ఆటవెలది పద్యాల్లోనే ఆరువందలకు పైగా సూక్తుల్ని తాముకూడ చెప్పి వేమన రుణాన్ని కొంతవరకు తీర్చుకున్నామన్నారు.

ఇహ శ్రీశ్రీ, వెయ్యేళ్ళ తెలుగు సాహిత్యంలో (తానుకాక) ముగ్గురే ముగ్గురు నికార్సయిన కవులని అవిరళంగా ప్రచారం చేశాడు-తిక్కన, గురజాడ, వేమన ఆ కవిత్రయం.

ఇది ప్రజా కవిత్వ యుగం. స్వయంగా ప్రజాకవి అయిన శ్రీశ్రీకి తన జెండా మీద నిలపవలసిన వీర మూర్ధన్యుల్ని ఎన్నుకోవలసిన అవసరం వున్నది. ఈ సందర్భంగానే ప్రజకి యింకా యింకా చేరువుగా ఎట్లా వెళ్ళాలనే తపన వున్న ఈనాటి యువకవులందరూ వేమనని అధ్యయనం చేస్తున్నారు.

ఈ పరిశోధక గ్రంథ రచయిత డా. గోపి కూడ కవి. తన కవి హృదయాన్ని ఎంతగానో ఆరాటపరిచిన వేమన ఆయనకి పూర్తిగా పట్టాడు. ఆవహించాడు. దీర్ఘరోగానికి చేదుమందు లిచ్చే వైద్యుడిగా, తీరాన్ని గానం చేసే నావికుడిగా వేమన ఆయనకి సాక్షాత్కరించాడు. ఈ సంరంభంలో తనది ప్రజాకవిగా వేమన మీద పరిశోధన వ్యాసం అన్న సంగతి వదిలేశాడు. ఇంతవరకూ ఎవరూ చూడనన్ని ముద్రిత, అముద్రిత, తాళపత్ర

ప్రజాకవి వేమన

(పరిశోధక వ్యాసం)

రచన : డా॥ ఎన్. గోపి

ప్రచురణ :

చైతన్య ప్రచురణలు

హైదరాబాదు

పేజీలు సుమారు 500 పేజీలు

వెల రు. 35/-


ప్రతులకు : **ఎన్. అరుణ**


ఇం. నెం. 1-9-34/1/2, రాంనగర్

హైదరాబాదు-500 043

ప్రతుల్ని వెతికి చూశాడు. ఆరేళ్ళు నిరంతర శ్రమ చేశాడు. ఇప్పటివరకూ వేమనని గురించి వచ్చిన చర్చనంతా అవపోశన పట్టాడు. ఆఖరికి వేమనమీద ప్రశంసా పద్యాలు రాసినవాళ్ళ పట్టిక దగ్గరనుంచి, ఆధార సూచీ గ్రంథాలు, వేమన పద్య సంకలనాలు, నామపద సూచిక (ఇండెక్సు) వరకూ ఒక వేమన సర్వస్వమే తయారు చేశాడు.

అట్లా అని ఈ పుస్తకం చదవటానికి పాఠకులు వెరవనక్కర లేదు. వేమన్న మీద కథలు జనరంజకంగా వుంటాయి. మధ్యమధ్యలో తారసపడే వేమన పద్యాలు రసగుళికలు. ఒక విషయ పరిశోధనలో వచ్చే సమస్యలు ఉత్కంఠతని కలిగిస్తాయి. మన యుగపు ప్రజాకవి అంటే మన తరపు యువకవి కనపరిచే భక్తి మిమ్ములను కదిలించి వేస్తుంది.


లక్ష్మీ జనరల్ స్టోర్సు
గవర్నరు పేట విజయవాడ.2
గ్యారంటీ వెండిజరీ
కంచి
ఆరణి
ధర్మవరం
టెస్టెడ్ జరీ
బెంగుళూరు
బెనారస్
పట్టుచీరలకు
టెరీన్ సూటింగులు
షర్టింగులకు
Hema



వేమన ఏ కులస్తుడు? ఏ మతస్తుడు?

ఉదాహరణకి ఈ పద్యం చూడండి :

అల్పబుద్ధి వాని కధికార మిచ్చిన
దొడ్డవార నెల్ల దొలగగొట్టు
చెప్పు తిన్న కుక్క చెరకు తీపెరుగునా
విశ్వదాభిరామ వినర వేమ.

అల్పబుద్ధివాడిని వేమన నోరారా కసిదీరా చెప్పుతిన్న కుక్క అని తిట్టాడు. దానిజన్మకి చెరుకుతీపి తెలియదని ఈసడించాడు. ఇక్కడ పాయింటు అది కాదు. ఈపద్యంలో మొదటిపంక్తిని యిట్లా తిరగరాశామకోండి.

అల్పజాతి వాని కధికార మిచ్చిన
....

అర్థం, సందర్భం మారిపోయింది. వేమన పద్యాలు పేరుతోనే వున్న కొన్ని ప్రతులలో మొదటి పంక్తి మరి ఈవిధంగా వుంది. అసలు వేమన ఏమిరాసి వుంటాడు? అతనికి అల్పజాతి, అగ్రజాతి అనే కులతత్వం వుందా? ఇందులో ఏది వేమన పద్యాలుగా నిర్ధారించటం? సుమారు అయిదువేల పద్యాలు వేమనవిగా చలామణి అవుతున్న వాటిలో ఏవి ఆయనవి, ఏవి స్వార్థపరులు సృష్టించినవి? అసలు వేమనకి తన వంటూ కొన్ని మత నమ్మకాలో, సిద్ధాంతాలో స్పష్టంగా వున్నాయా? మన కళ్ళముందు చాలాకాలం బతికి మొన్న మొన్ననే కన్ను మూసిన గూడిపాటి వెంకటచలం గారి విషయంలోనే ఎన్నో సిద్ధాంత రాద్ధాంతాలు జరిగాయి. అటువంటప్పుడు ఏ 300 ఏళ్ళ నాటివాడో అయిన వేమన విషయంలో ఎన్నో తర్క, వితర్క, కుతర్కాలకు అవకాశం వుందిగదా! ఇవన్నీ పరిశోధనకి సంబంధించిన ఆసక్తి కరమైన ప్రశ్నలు.

ఒకమనిషి జీవితకాలంలో అతని అభిప్రాయాలు మారుతూవచ్చే అవకాశంవుంది. కాని అతను కవిత్వం చెప్పే శైలిలో అంత

"మతం"

ఈ మొక్క
ఏనాడు ఉద్భవించిందో గాని,
నేడు వృక్షమై-
ఊడలు బాచి
మనిషి మస్తిష్కాన్ని కప్పి,
మానవతకే శిక్షగా మారింది-
మనసుల మధ్య
మమతల మధ్య
మంచి, చెడుల మధ్య

సి. హెచ్. కె. నాగేశ్వరరావు

ఎక్కువ మార్పు రాదు. (అయితే ఈ రూలుకు మాట మినహాయింపులుంటాయి. శ్రీశ్రీ మొదటరాసిన "ప్రభవ" లో కవిత్వానికి, ప్రాసక్రీడకి పోలికే వేరు) స్థూలంగా ఈ సిద్ధాంతం పెట్టుకుని ఇప్పటి వరకు వేమన మీద కృషిచేసిన పరిశోధకులు, కవులు, సాహిత్య విమర్శకులు ప్రత్యేకంగా ఈపని మీద కూడి ఏపద్యాలు నిర్ద్వంద్వంగా వేమనవే అయి వుంటాయి, ఏవి ఖచ్చితంగా ఆయనవి కావు, ఏవి అనుమానాస్పదం అని మూడు పద్దులకింద వేమన పద్యాలను నిర్ధారించటం అంతకష్టంకాదు. ఈపని నిజానికి అర్జంటుకూడ. రాళ్ళపల్లివారు పోనే పోయారు. ఇంకా కాలహరణం జరగకుండా వేమన మీద ఆశక్తి వున్న డా॥ గోపీ వంటి నిజాయితీ, చిత్తశుద్ధీ, శక్తి సామర్థ్యాలూ వున్న వారే ఇటువంటి పనికి పూనుకోవాలి.

ఇక వేమన మతవిశ్వాసాల సంగతి చూస్తే — ఎంతో శ్రమ కోర్చి వేమన పద్యాల మొదటి అచ్చుప్రతిని సుమారు 250 ఏళ్ళ క్రితం వేసిన సి. పి. బ్రౌన్ గారేమో అతను 'జంగమ' అయివుండొచ్చునన్నారు. వేమన్న మతం అద్వైతమని అభిప్రాయ పడ్డారు రాళ్ళపల్లి. శైవుడన్నంతవరకు చెప్పవచ్చునని బండారు తమ్మయ్యగారు అన్నారు. ఇక ఆరుద్ర గారు ఆయన భౌతికవాది, అందులో 'లోకాయతులు' ముఠాకు చెందినవాడు అని ఇంతకు ముందు ఎవరూ అనని మాట అన్నారు. ఇవన్నీ ఒకటి రుజువు చేస్తాయి, గీతకి వ్యాఖ్యాలులాగ, ఎవరికి కావలసిన మతంవారు వేమన నించి పిండుకోవటానికి ఆధారాలు దొరుకుతాయి. వేమన ఒక చోటనుంచుని ఒకమతం అంటూ ప్రవచించి ఒక గ్రంథం రాయకుండా, దేశాలవెంట తిరుగుతూ తనకున్న అపార లోకానుభవంతో ఏప్రాంతంలో ఏదురాచారం కంట బడితే దాన్ని హేళన చేస్తూ, దాదాపు అందరి లోభులను మాత్రం దూషిస్తూ, జనాన్ని కవ్విస్తూ నవ్విస్తూ కవనం చెప్పటం వల్ల ఈ పరస్థితి ఏర్పడింది.

మతాతీత, మానవతా ప్రవక్త

నిజానికి వేమనకు వేదాలుకూడ ప్రమాణం కావు. హిందూ దేవుళ్ళను చులకన చెయ్యటానికి వెనకాడలేదు.

"వేదవిద్యలెల్ల వేశ్యల వంటివి"
"కనకమృగము భువిని కలదు
లేదనడయ్యె
రాముడంత వెర్రి రాజు గలడె
పురము దప్పిపోవ బుద్ధులు నిలవవు"

విగ్రహారాధన అంటే ఒంటికాలిమీద లేచాడు:

శిలను ప్రతిమను జేసి చీకటింటను బెట్టి
మొక్కవలదు వెర్రి మూఢులార
....
జీవులందె కాక శిలల నేమున్నది
యుల్ల మందు బ్రహ్మముండుట
తెలియరు

పుణ్యక్షేత్రాలకు పోవటం దండగన్నాడు. మక్కాకు పోవటం, కాశీకి పోవటం ఆయనకు కుదరదు. అట్లాగే ఆయా మతాల్లో, కులాల్లో, వర్గాల్లో వున్న మూఢాచారాల్ని పరిహసించాడు.


శ్రీ క్రాంతి చిత్ర
న్యాయం కావాలి
నిర్మాత: క్రాంతికుమార్
దర్శకత్వం: ఎ.కోదండరామిరెడ్డి
RAKAPRABHU ADS

దేవుడిని ఎక్కడో వెతకటం కాదు, మనిషి లోనే, మనిషి మనసులోనే చూడమన్నాడు.

కులాన్ని తెగనాడాడు. అందరిదీ ఒకే మాంసం అన్నాడు.

ఆ మాటకొస్తే, మన్మథుడు విజృంభించి, కులాన్ని చెరిచాడు, ఒక్క కులం సజావుగా లేదన్నాడు:

"శశిముఖుల అధర మాంసము
కుసుమాస్త్రుడు బెట్టి చెరిచె
కులముల వేమా"

వావి వరసలకి మాత్రం అర్థం ఏముందన్నాడు. మేనమామ కూతురు అరవల్లో చెల్లెలు వరస అవుతుందట.

అందుకే సాహసంగా నేనొక మాట అంటాను. మానవ వర్గాల్ని, విభజనల్ని యీసడించి, మనిషే ముఖ్యమన్న వేమనకి ఏదో మతమో కులమో అంటగట్టటం అసంబద్ధం, అనవసరం కూడా. మనిషి ప్రతి దురాచారానికీ, మౌఢ్యానికి తిరగబడ్డవాడు. అందుకే ఒక పాశ్చాత్యుడు వేమనని "తిరుగుబాటు కవి" అనికూడా అన్నాడు.

వేమనకో ఫిడ్జ్ గెరాల్డు

ఈ ఆధునిక యుగంలో మనం వేమనను ఒక తెలుగు కవిగా, భారతదేశ కవిగా ప్రపంచానికి చూపవలసింది—ఒక మతాతీత మానవతా ప్రవక్తగా. లోకవృత్తం తుణ్ణంగా తెలిసి, తన లోకానుభవాన్ని గడుసుగా, సూటిగా తన ప్రజకి పంచిన ఉపదేశకుడిగా. ప్రాంతీయతా, కుల, మత వాసనలు లేకుండా విశాల మానవ కుటుంబానికే అతను నేర్పిన పాఠాలు అల్పమైనవి కావు.

ఇల్లాంటి అపురూపమయిన కవిని మనం తెలుగునాడు నాలుగు చెరుగుల్లోనే బంధించామనిపిస్తుంది. పర్షియా దేశపు ఉమర్ ఖయ్యాంలాగ లోకానికేనాడో మిరుమిట్లుగొలప వలసిన కవి మనకి వుండికూడ, ఎవరీ తెలుగువాళ్ళు అంటే అని పరాయి రాష్ట్రంవారో, దేశం వారో అడిగితే బిక్కమొగం పెట్ట వలసిన స్థితిలోనే వున్నాం. పాశ్చాత్య భాషల్లోకి, కనీసం ఇంగ్లీషులోకి వేమన పద్యాల్ని కమ్మగా అనువదించగలిగిననాడు తెలుగుబావుటా విశ్వవీధుల్లో ఎగురుతుందనటం అత్యాశ కాదు. ఉమర్ ఖయ్యాంకి ఓ ఫిడ్జ్ గెరాల్డు లభించినట్టు—వేమనకి అంత భాష్యంతుడు ఎప్పుడు దొరుకుతాడో!

డా॥ ఎన్. గోపి పరిశ్రమ ఫలితంగా వెలువడిన ఈ అపురూప గ్రంథంలో ఇంత వరకూ వెలుగులోకిరాని ఆసక్తికరమైన అంశాలు కొన్నివున్నాయి. అక్షరం ముక్క వచ్చిన ప్రతివాడూ అవశ్యం చదవదగిన పుస్తకం ఇది.

—సి. ధర్మారావు.


National నిప్పో స్పెషల్



నిప్పో స్పెషల్ ఎప్పుడూ సరికొత్తగా టాప్ సీల్ తో నాణ్యతకి సంబంధించిన ISI చిహ్నంతో వస్తుంది. టాప్ సీల్ వున్న మొట్టమొదటి పేపర్ క్లాట్ బ్యాటరీ నిప్పో స్పెషల్. ప్రపంచ ప్రసిద్ధిచెందిన నేషనల్ కంపెనీ (జపాన్) సాంకేతిక విధానంతో తయారుచేయబడింది.

అత్యుత్తమంగా పనిచేస్తుంది.

దీర్ఘకాలం మన్నుతుంది. టార్చి లైట్లకి మరియు ట్రాన్సిస్టర్లకి అనువైన బ్యాటరీ నిప్పో స్పెషల్.



National నిప్పో స్పెషల్

ప్రపంచ ప్రసిద్ధిచెందిన జపాన్‌లోని నేషనల్ కంపెనీ సాంకేతిక విధానంతో తయారుచేయబడింది.

INL-2470

ఎందుకిట్లాగ జరిగింది!



శేఖర్ నిద్రలేవటం చూసి లలిత వంట గదిలో కాఫీ కోసం పాలు వేడిచేస్తోంది. శేఖర్ మొహం తుడుచుకుని గుమ్మందగ్గర నిలబడి "ఇవేళ మమతస్తోంది. సాయంత్రం మమతని చూడటానికి పెళ్ళివారొస్తారు ఇల్లు సర్ది ఉంచు." అనేసి డ్రాయింగ్ రూమ్‌లోకి వెళ్ళిపోయాడు. ఎంతో అవసరం ఉంటే తప్ప అతడు లలితతో మాట్లాడడు. మమత వస్తోందని మొన్న అతడు ట్రంకాల్ చేస్తుంటే వినటం వలన తెలిసింది కానీ, పెళ్ళివారు వస్తారని తెలీదు. మమతకి పెళ్ళి!

అతడు ఎవరో ఎట్లా ఉంటాడో తెలీదు. తల్లికి తెలియకుండానే కూతురి పెళ్ళి ఏర్పాట్లన్నీ అయిపోతున్నాయి, తనవంటి దౌర్భాగ్యపుతల్లి ఇంకెవరూ ఉండరేమో! మమత ఎంతో తెలివైనపిల్ల. అన్ని పరీక్షలలోనూ ఫస్ట్ క్లాసులో పాసైంది. వందమైళ్ళ దూరపు ఊళ్ళో ఉద్యోగం చేస్తోంది.

మమత వస్తుందంటే....చూస్తానుకదా. అని సంతోషంగానే ఉంటుంది కానీ.... అంతకంటే బాధే ఎక్కువ. రాగానే "హలో మమ్మీ, బాగున్నావా?" అంటుంది.

అంతే, తన సమాధానంకోసం ఎదురు చూడకుండానే వెళ్ళిపోతుంది.

సుళ్ళు తిరుగుతున్న ఏడుపుని కళ్ళలోకి

జ్యోతి కథల పోటీలో ప్రత్యేక బహుమతి రు. 116 పొందిన కథ!

అర వింద



రాకుండా గుండె అట్టడుగు పొరల్లో అదిమి పెడుతుంది తను. మమత రాకుండా ఉంటేనే బాగుంటుంది అనిపిస్తుంది.

తండ్రీ కూతురూ సంతోషంగా కబుర్లు చెప్పుకుంటుంటే, నవ్వుకుంటుంటే, సినిమాకి వెళ్ళివస్తుంటే ఏం సంబంధం లేని దాన్లా ఇంట్లో ఒంటరిగా ఒక మూల నిలబడిపోతుంది అంతే.

శేఖర్ తను దూరమవటమేకాదు, తన నించి కూతుర్ని కూడా దూరం చేశాడు. అంతా సహిస్తూ తను ఇట్లాగ బ్రతుకుతోంది.

శేఖర్ కాఫీ తాగి కారు తీసుకుని వెళ్ళిపోయాడు.

లలిత ఇల్లు సర్దటం మొదలు పెట్టింది. అతడికి ఎంత హోదా ఉన్నా అది అనుభవించే గీత లేదు. తమ ఇద్దరి మధ్య" జరిగే పోట్లాటలు అంతర్యుద్ధాలూ ఎవరి కళ్ళ ఎదుటా పడకూడదనే ఉద్దేశంతో లలిత పని మనుషుల్ని తీసేసింది. గిన్నెలు తోమి, గదులు ఊడ్చి వెళ్ళిపోతుంది ఒక పనిమనిషి మిగిలిన పనులన్నీ లలితే చేసుకుంటుంది.

కారు ఉన్నా ఎక్కడికీ వెళ్ళదు. అతడు రమ్మనడు—లలితా వెళ్ళదు.

చుట్టుపక్కల వాళ్ళకి ఆ ఇంట్లో ఏం జరుగుతోందో, ఆ భార్యా భర్తల మధ్య ఎటువంటి సంబంధం ఉందో అర్థంకాదు.

"అతడు ఇల్లు సర్దు అనేసి వెళ్ళి

పోయాడు. నేనెందుకు ఇల్లు సర్దాలి ?" అనుకుంది లలిత. మనసులో కల్లోలం రేగుతోంది.

సర్దుతున్న పని వదిలేసివచ్చి వరండాలో కుర్చీలో కూర్చుంది.

మమతకి పెళ్ళి !

తను వివాహం చేసుకుని, దెబ్బతిని, ఫలితాన్ని ఇంతచేదుగా అనుభవిస్తున్నా కూడా మమతకి త్వరగా పెళ్ళి చేస్తే బాగుంటుంది అనుకుంది.

శేఖర్ కి చదువుకున్న భార్య అంటే ద్వేషమైనా కూతుర్ని చదివించాడు. పెళ్ళికి తొందర పడకుండా ఉద్యోగం చేయనిచ్చాడు.

ఇప్పుడు ఈ 'ఎరేంజ్డ్ మారేజ్'లో మమత సుఖపడుతుందా ?

ప్రేమ వివాహం చేసుకుని కూడా తను సుఖపడలేక పోయింది.

చిన్నప్పుడు, ఏమీ తెలియని వయసులో పెళ్ళి ఐపోతేనే సుఖమేమో !

ఐనా మమత ఎప్పుడూ తండ్రి మాటని కాదనదు.

వాళ్ళిద్దరికీ అంత సఖ్యత, అంత ప్రేమ. మమత మాటనికూడా అతడు కాదనడు. ఏది కోరితే అది వెంటనే తెచ్చిపెడతాడు.

శేఖర్ ఎటువంటి అబ్బాయిని నిర్ణయించాడో మమతకోసం !

ఎంత నిర్లిప్తంగా ఉందామనుకున్నా కుతూహలం రేగుతోంది.

ఆపిన పని పూర్తి చెయ్యాలని లోపలకి వెళ్ళింది లలిత. షోకేస్ మీద ఉన్న ఫోటో మీద దృష్టి నిలిచి పోయింది. ఆ ఫోటో శేఖర్ ది. ఇప్పుడు బట్టతల, చిక్కిపోయిన మొహం, గుంటలుపడిన కళ్ళు, అనారోగ్యంగా కనిపిస్తున్నాడు కానీ అప్పుడు ఆరోగ్యంగా, తెల్లగా, పొడుగ్గా, అందంగా ఉండేవాడు.

o o o

'ఇతడు తనని ప్రేమిస్తే!'

'ఇతడు తనను పెళ్ళి చేసుకుంటే!'

'చాలు. తన జీవితం ధన్యమైపోతుంది' అనుకుంది అప్పుడు.

చంద్రశేఖర్ తన స్నేహితురాలు స్వప్నకి అన్నయ్య. తను బి. ఎ. చదువుతూండేది. వాళ్ళింటికి వెడితే కల్పించుకుని మాట్లాడేవాడు. రెండు సార్లు ముగ్గురూ కలిసి సినిమాకి వెళ్ళారు. వాళ్ళింట్లో కబుర్లు చెప్తూ కూచుంటే బాగా ఆలశ్యమైపోయింది. ఒక రోజు సాయంత్రం అతడు ఇంటి దాకా వచ్చాడు సాయం.

అతడి చూపుల్లో, మాటల్లో అతడికి తనంటే బాగా యిష్టం అని తెలిసిపోతోంది.

అతడు ఇంజనీరింగ్ పాసయి ఉద్యోగంలో వున్నాడు.

చూడటానికి బాగుంటాడు. తనంటే యిష్టపడుతున్నాడు. మంచి కుటుంబం. ఇంకేం కావాలి!

అతడిపై ప్రేమని పెంచుకుంది.

"ఇంత కంటే మంచిసంబంధమే వస్తుంది" అన్నారు అన్నయ్యలు, తండ్రి.

ఐనా లలిత ఒప్పుకోలేదు. అతడినే చేసుకుంటాను అంది.

"తామిద్దరూ ప్రేమించుతున్నారు. అంతకంటే ఎక్కువ ఏం కావాలి!" అని అడిగింది.

"సరే! నీ యిష్టం" అన్నారు. పెళ్ళి చేసేశారు తల్లిదండ్రులు.

తనది 'ప్రేమ వివాహం' అని గర్వంగా వుండేది లలితకి.

రెండేళ్ళు తెలియకుండానే ఆనందంగా గడచిపోయాయి.

"అజంతా శిల్ప సుందరివి నువ్వు" అనేవారు.

ఏ మాత్రం ఎడబాటును కూడా సహించలేక పోయేవాడు.

ఒకరి కోసం ఒకరు తహతహలాడిపోయేవాడు.

యవ్వన మెంత మధురమైందో అంత చేదు కూడా తినిపిస్తుంది. అనిపించేది ఏ కారణం చేతనైనా అతడికి దూరంగా వుండాల్సి వస్తే. మమత పుట్టినప్పుడు అతడి

"కార్యదీక్ష"

జీవితములో గొప్ప గొప్ప కార్యములను సంపాదించిన గొప్ప వ్యక్తులెవరు? మహా ప్రతిభావంతులా? గొప్ప విజ్ఞానవంతులా? లేక అమితమైన ఐశ్వర్యములను కలిగినవారా? వీరెవ్వరూ కాదు. ఎటువంటి క్లిష్టపరిస్థితులలో కూడ, పట్టు విడువక ఏకరీతిగా, తమ విద్యుక్త ధర్మాన్ని నెరవేర్చినవారే గొప్ప వ్యక్తులు. గాలి ఎటు విసిరితే, అటు ఊగిపోక, విమర్శలని విసుగక, నిందలని నిరాశ చెందక, అపజయాలని అలమటించక తాము చేయ బూనిన కార్యములపై పట్టుదల విడువక, విజయం సాధించగలిగినవారే గొప్ప వ్యక్తులు.

తోటి మానవులమీద ప్రేమలేక, ఏ పనులు జరుగవు. దేవుని పనులు అసలే జరుగవు. ప్రేమ అనగా ఓర్పు, సహనము. ఈ ఓర్పు సహనము లేక ఏ పని జరుగదు. ఈనాడు ఆఫ్రికా దేశపు ప్రజలు ఈమాత్రపు నాగరికత కలిగియున్నారంటే, దానికోసం ఎంత మంది త్యాగం చేసారో, ఎంతమంది ప్రాణాలు కోల్పోయారో మీకు తెలుసా? ఈ నాగరిక ప్రపంచం అందించే సమస్త సౌఖ్యములను, ఆనందములను ప్రక్కకు నెట్టి దేవుని ప్రేమచే కట్టబడి తోటి మానవులమీద కనికరముచేత వారిని బాగుపరచుటకు ఎంతోమంది ప్రాణాలు కోల్పోవుటకుకూడ సిద్ధపడ్డారు.

మానవులవైపుగాని, వారియొక్క స్వంత బలహీనత వైపుగాని దృష్టి యుంచ కుండ, సమస్తము సాధ్యపరిచే ఆ దేవుని అద్వితీయ శక్తిలో విశ్వాసముంచి "మానవులను నమ్ముకొనుటకంటె దేవుని నమ్ముకొనుట మేలు. రాజులను నమ్ముకొనుటకన్న క్రీస్తు ప్రభువును నమ్ముకొనుట మేలు" అని ముందుకు సాగుతూ గొప్పగొప్ప కార్యములను సాధించినారు.

ఆ సత్యదేవుని అద్వితీయ శక్తి యీ జీవితములో పనిచేస్తున్నదా? మీరుకూడ తోటి మానవులను బాగుపరచుటకు గొప్ప కార్యములను చేయుటకు ఇష్టపడుచున్నారా?

-చదలవాడ చంద్రమతీదేవి

విడిచి ఐదు నెలలు పుట్టింటిలో వుండక తప్ప లేదు. అప్పుడే అతడికి దూరపు ఊళ్ళో కం పెనీ ఉద్యోగం వచ్చింది—బంగళా ఇల్లు, కారూ, హోదా పెరిగింది.

కంపెనీ వాళ్ళు అతడిని ఫారిన్ పంపిం చారు. అతడు అక్కడ ఏడాది వుండి ఇండి యాకి తిరిగి వచ్చాడు. కానీ చాలా మారి పోయాడు.

పరిసరాలు, పరిస్థితులు మనుషుల్ని కొంత వరకు మాత్రమే మార్చగలవుగానీ స్వభా వాన్ని మార్చలేవు. బలహీనమైన మనసు కల వాళ్ళు, ఉదాత్తమైన భావాలు లేని వాళ్ళూ గాలి వాటంగా మారిపోతారు.

అమెరికాలో తాగటం నేర్చుకున్న అత డు భార్యని ఒక మనిషిగా ఆదరించాలని ఆమె హక్కుల్ని గౌరవించాలని ఎందుకు తెలుసుకోలేదో!

క్లబ్‌లో పరిచయమైన 'మృణాళి'ని ఆకర్షణలో పడిపోయాడు.

దోవ తప్పాడు.

"మీ ఆయన్ని అదుపులో పెట్టుకో!" అన్నారు స్నేహితులు.

"ఒక ఆడపిల్లతో స్నేహం వున్నంత మాత్రాన అసూయపడే మామూలు ఆడ దాన్ని కాదు నేను" అంది లలిత.

కానీ ఒక రోజు అతడు తాగిన మైకం లో తనని కౌగలించుకుని "మృణా" అం టూ ముద్దు పెట్టుకుంటుంటే భరించలేక పోయింది. అతడిని విదిలించుకుని వేరే గది లోకి పారిపోయి తలుపులు వేసుకుంది.

అతడు తనని ప్రేమించాడనుకుని పెళ్ళి చేసుకుంది అతణ్ణి.

తన యవ్వనం అనుభవించాక, కూతురు పుట్టాక అతడికి తన ప్రేమ అవసరం లేక పోయింది. అజంతా శిల్పం విరిగి, ముక్క లయింది.

ఇది తన ప్రేమకి, యవ్వనానికి, వ్యక్తి త్వానికి అవమానం! అవమానంతో బాటు అసూయా, ద్వేషం దహించివేస్తున్నాయి.

అతడు పిలిచినా గదిలోకి వెళ్ళటం మానేసింది.

వంట చేసేది. మిగతా పనులన్నీ చేసేది.

తనకి హక్కు వున్నట్లు, ఆ హక్కు వదులు కోవటం యిష్టం లేనట్లు రాత్రి పిలిచేవాడు. లలిత వెళ్ళేది కాదు. కోపంతో వచ్చి కొట్టాడు.

ఐనా లలిత లొంగ లేదు. అతడి గదిలో అడుగు పెట్టేదికాదు.

అతడిలో సంస్కారం లేదని ఆలశ్యంగా అర్థమయింది.

కొన్నాళ్ళు అట్లా గడిచాక అతడిప్రియు రాలు అతణ్ణి రావద్దంది.

ఆవిడకి పెళ్ళి అయింది. భర్త అభ్యంతర పెట్టాడుట.

లలితకి పెళ్ళిలో ఇచ్చిన నెక్లెస్‌ని ఆవిడకి కానుకగా ఇచ్చాడు.

లలిత చూస్తూ ఊరుకుంది.

మృణాళిని ఇతడిని వదిలేసినప్పటి నుంచీ ఇతడికి తాగుడు ఎక్కువైంది.

లలిత ఇంక ఊరుకోలేక పోయింది. ఎప్పుడూ తాగి గదిలోపడి ఉండేవాడు.

భార్యగా తన కర్తవ్యం గుర్తువచ్చింది. తనంతటతనే అతడి గదిలో అడుగుపెట్టి అడు చెప్పింది.

"నా మనసు ఏనాడో చచ్చిపోయింది. ఈశరీరం మీఇష్టం వచ్చినట్లు చేసుకోండి. తాగుడు మాత్రం మానెయ్యండి !" అంది సీసా దాచేస్తూ.

"నువ్వు ఆలశ్యంగా వచ్చావు లలితా. నీకు ప్రేమలేదు అహం ఉంది.

నీకేకాదు నాకూ పౌరుషం ఉంది. నాకు మందుచాలు, నువ్వూవద్దు, నీ శరీరమూ వద్దు." అన్నాడు.

లలితకి ఏడుపు వచ్చింది. అహం అసూయ, ద్వేషం కరిగిపోయాయి.

"మీరు నన్ను చంపినా సరే. నేను మిమ్మల్ని తాగనివ్వను. అయిపోయిందేదో అయిపోయింది. పునర్జన్మ ఎత్తుదాం." అంది.

"బాటిల్ ఇయ్యి!" అన్నాడు శేఖర్

తల అడ్డంగా ఊపింది లలిత.

శేఖర్ లేచివచ్చి బలవంతగా సీసా లాక్కుని, లలితని విసురుగా తోసేశాడు.

సీసాతెరిచి తాగుతూ లలితనిచూసి నవ్వాడు.

లలిత మాట్లాడకుండా ఇవతలకి వచ్చేసింది.

కూతురు పెద్దదవుతోంది. అన్నీ గమనిస్తోంది.

అందరి అమ్మలూ నాన్నలతో బజారుకి వెడతారు, క్లబ్ కి వెడతారు నాన్న తనని అన్నిచోట్లకీ తీసికెడతారు కానీ అమ్మని రమ్మనరు.

"అమ్మా నువ్వుకూడా క్లబ్ కి రా. పిక్చర్ ఉంది. నువ్వెందుకురావూ! అందరి మమ్మీలు వస్తారు." అనడిగింది ఒకసారి మమత.

"మీఅమ్మ ఏ అగ్రహారంలోనో పుట్టి పెరగాల్సిన పశువు. పొరపాటున నాదగ్గరికి వచ్చిపడింది." అన్నాడు.

ప్రతినెలా లిస్టురాసి పంపిస్తే, సామాన్లు ఇంటికి వస్తాయి షాప్ నించి.

తనఖర్చులన్నీ తగ్గించేసుకుంది చాలా వరకు.

భోజనం ఖర్చులు కాక బ్యూటీ ఎయిడ్, బోర్నవిటా, కేర్ ఫ్రీ, వారపత్రికలు నవలలు, చిట్ ఫండ్, పార్టీలు.... మొదలైన అలవాట్లు ఉన్నాయి. ఎంత తగ్గించుకుందామనుకున్నా మనిషిగా బ్రతకాలంటే కొన్ని అవసరాలు తీరాలి. ఈ ఇల్లు అతడిది. ఇంటిని చక్కబెడుతున్నందుకు అతడు ఇస్తున్న జీతంగా భావించవచ్చు అనుకుంది.

వంటచేసి టేబుల్ మీద అమర్చితే తినేవాడు శేఖరు. లలిత పడుకుంటే తనే వెళ్ళి వంట చేసుకుని తినివెళ్ళేవాడు. అంతే ఎందుకు చెయ్యలేదని ప్రశ్నించటం, చెయ్యమని అడగంకానీ లేవు.

ఎట్లాగ తెలుస్తాయో! ఇరుగు పొరుగు వారికీ, స్నేహితులకీ తను దాంపత్య జీవిత రహస్యాలు తెలిసిపోయాయి.



రచయిత్రి పరిచయం

నా కథని ప్రత్యేక బహుమతి కథలలో ఎన్నుకున్నందుకు సంతోషం.

ఈ సృష్టిలో మానవుడి చరిత్రని చూస్తూ ఆశ్చర్యపడటం, బాధపడటమే నాలో నిజమైన చైతన్యం. ఆ స్పందనలో ఎప్పుడో తీరిక చేసుకుని ఒక కథ రాస్తుంటాను.

ఇప్పుడు తెలుగు భాషలో ఏరుకుంటే చాలా మంచి కథలే దొరుకుతున్నాయని నా అభిప్రాయం.

అందరి మొహాల్లో జాలి, ఎగతాళి. తన బ్రతుకు కొందరికి కథా కాలక్షేపం.

ఎవరింటికీ వెళ్ళటం మానేసింది. ఎవరినీ రమ్మనటంలేదు.

స్నేహితులు తగ్గిపోయారు. అదీనయమే ఎవరైనా వస్తే అతడికి విసుగూ కోపం ఎక్కువయ్యేవి. అందిన వస్తువుల్ని విసిరేసేవాడు.

మమత స్కూల్లో చేరింది.

కూతురికి సాయంత్రం చదువు చెప్పటం

మొదలు పెట్టింది లలిత.

హోమ్‌వర్క్ చేయించేది. తనకు తెలిసిన పిల్లల కథలన్నీ చెప్పేది.

అతడికి ఏం బుద్ధి పుట్టిందో మమతని తన దగ్గిరికి పిలవటం మొదలు పెట్టాడు. బజారుకి తీసికెళ్ళి అడిగిన వస్తువులన్నీ కొనిపెట్టేవాడు. తనే చదువు చెప్పేవాడు. మమత లలితదగ్గరికి రావటం మానేసింది.

చివరికి లలితకి ఆతృప్తికూడా లేకుండా పోయింది.

ఒకరోజురాత్రి తాగి తన గదిలోకి వచ్చాడు దొంగలాగ. బలవంతంచేశాడు. సహించలేక అరిచింది. కేకలుపెట్టింది.

పక్కింటాయన వచ్చాడు ఏమైంది అంటూ.

"ఎవరో గోడదూకి కిటికీదగ్గిరికి వచ్చారు కేకలువిని పారిపోయారు" అని చెప్పి తనని సమర్థించుకుంది.

ఆయన వెళ్ళిపోయాక లలితని గొడ్డుని బాదినట్లు బాదాడు.

తనకథ ఎవరూ నమ్మలేదు. భార్యాభర్తలకి పడటంలేదని తెలిసిపోయింది వాళ్ళకి.

అతను వచ్చేటప్పటికి గేటు తీసి ఉండాలి. కారు ఆపటం అతడికి చిరాకు. సరాసరి గారేజ్‌లోకి వెళ్ళిపోవాలి.

ఇంట్లో లలిత తప్ప ఎవరూ లేక పోయినా.

"తిని కూచునేవాళ్ళేకానీ ఇంట్లో ఎవరూ పనిచెయ్యరు" అంటుంటాడు.

తనమీద తనకే అసహ్యం వేసేది. వీధి గేటు ఎప్పుడూ తెరిచి ఉంచేది.

వీధిన పోయే మేకలు, గేదెలూ లోపలికి జొరబడి పూలమొక్కలు తిని వెళ్ళిపోతుంటే లలితకి చెట్లమీద శ్రద్ధ కూడా పోయింది.

మమతకి గులాబ్‌జామ్ ఇష్టం.

"మమ్మీ గులాబ్‌జామ్ చెయ్యవూ" అని అడిగింది ఒకసారి.

ఆ స్వీట్ ఇంట్లో ఉన్న వస్తువులతో తయారవదు. కోవా, నెయ్యి, పంచదార కావాలి. అతడిని అడగలేదు. లెక్క చెప్పడం ఇష్టం లేదు. ఏం చెయ్యటం?

"మీ అమ్మకి చేతకాదు. మనం హోటల్‌కి వెడదాం పద" అని మమతని హోటల్‌కి తీసికెళ్ళాడు శేఖర్. తరచు తీసికెళ్ళేవాడు.

కూతురికి అతడు చాలా మంచివాడయ్యాడు. అమ్మకి బద్ధకం, ఏ వంటలూ రావు. తనంటే ప్రేమ లేదు. నాన్నకికూడా సుఖం లేదు. అమ్మ మంచిదికాదు అన్న అభిప్రాయం ఏర్పడిపోయింది మమతకి.

ఆ అభిప్రాయంతోటే పెరిగి పెద్దదై, ఉద్యోగస్తురాలై బయటి ఊరికి వెళ్ళి పోయింది మమత.

తనకి అందం ఉంది. చదువుంది. యవ్వనం వుంది. తెలివితేటలున్నాయి. జీవించాలన్న కాంక్ష వుంది. అందుకే పెళ్ళి చేసుకుంది....ప్రేమించి. కానీ అతను మారిపోయాడు. మేకతోలు తీసి పులి బయట పడ్డట్టు.

ఇప్పుడు తనేం చెయ్యాలి!

ఉద్యోగం చేస్తే!

భార్యాభర్తలమధ్య ఉండాల్సిన ఇచ్చిపుచ్చుకోవడం లేకపోయాక అతడి డబ్బు తనెందుకు తినాలి!

ప్రయత్నాలు చేసింది. స్కూల్లో ఉద్యోగం దొరికింది. అతను వద్దు అనలేదు. స్కూల్‌కి వెళ్ళి వస్తోంది. పదిరోజులు గడిచాయి.

ఆరోజు రాత్రి తాగటం అయ్యాక వచ్చి తన గది తలుపు తట్టాడు శేఖర్.

లలితకి ధైర్యం వచ్చింది. దేనికైనా ఎదుర్కోటానికి సిద్ధపడింది. శరీరాన్ని కోరినా సరే. అతడికి హక్కు ఉంది. అతడేమైనా చేసుకోనీ.

లొంగిపోవటానికీ,రాజీపడటానికి సిద్ధంగా ఉంది.

తలుపు తెరిచింది.

జుట్టు పట్టుకున్నాడు.

"ఎవడితోచే మాట్లాడుతున్నావ్! చాలాస్టయిల్‌గా ఉన్నాడు. కూలింగ్ గ్లాసెస్, సైడ్ బర్న్స్....ప్రేమికుణ్ణి వెతుక్కున్నావా? నాభార్యవి అని మరిచిపోకు ఇంకా నీకు విడాకులు ఇవ్వలేదు. ఎవరితోనైనా మాట్లాడావా నాచేత దెబ్బలు తప్పవు." అని కొట్టి వెళ్ళిపోయాడు.

వాతలు చూసుకుంటూ ఉండిపోయింది.

ఇతడిని తనెందుకు వదిలి పెట్టడం లేదూ!

ఏనాటికైనా మారతాడని ఆశపడుతోందా?

తన సుఖం అతడి దగ్గరే ఉందని నమ్మకమా!

ఉద్యోగం రెండు నెలలు కూడా చేయలేకపోయింది.

అతడు తనమనసులో ఊహించుకున్నవన్నీ ఆరోపించేవాడు.

"వాడితో సినిమాకి వెళ్ళావు!"

"నీ స్నేహితులతో నేను నపుంసకుణ్ణి అని చెప్పావ్."

"అంతమంచి చీరలు కట్టుకుని ముస్తాబవుతున్నావ్, ఎవడికోసం!"

రకరకాల సాధింపులు....వేధింపులు.

అకస్మాత్తుగా అతడిమీద కోపంపోయింది జాలివేసింది.

అతడు మనసులో ఎంతనరకం అనుభవిస్తున్నాడో అనిపించింది.

అసలిట్లా ఎందుకు జరిగింది! తప్పెవరిది? ఎక్కడుంది?

తను బాధ పడినా, జాలిపడినా పనిపించుకునే స్థితిలోలేడు శేఖర్.

ఉద్యోగం మానేసింది.

నిజమే. తన అందమూ యవ్వనవంతమైన శరీరమూ ప్రియుణ్ణి కోరుకునే అవస్థలోనే ఉండవలసింది. కానీ తన మనసు!

ఎన్నో పుస్తకాలు చదివింది. చదువుతోంది తను. వివిధ దేశాలలో, కాలాలలో స్త్రీపురుష సంబధాలు, మార్పులు గురించి వింటూనేఉంది. తెలుసుకుంటోంది.

ఐనా తనమనసులో బాధతప్ప, శరీరంలో కోరిక పుట్టటంలేదు.

అతడు....తనభర్త మంచివాడు కావాలన్న ఆవేదన, ఎందుకు మారడు అన్న తపనతప్ప ఇంకొకడువచ్చి తనని ఆనందంలో ముంచెత్తాలని కోరిక తలెత్తటంలేదసలు.

మార్పుకోసం ఎక్కడికైనా వెళ్ళాలనిపించింది.

తల్లి ఆరోగ్యం బాగుండలేదని ఉత్తరం వస్తే చూడటానికి వెళ్ళింది పుట్టింటికి. అక్కడ పరిస్థితులుచూసింది. అన్నయ్యలూ, వదినలూ బాగానే ఉన్నారుకానీ వాళ్ళ సమస్యలు, అవసరాలు, ఇబ్బందులు వాళ్ళకి ఉన్నాయి.

తన బరువు వాళ్ళమీద పడకూడదు. పుట్టింటికి వెళ్ళటం పరిష్కారం కాదు. తిరిగి వచ్చేసింది.

తిరిగి ఇక్కడికి రాకుండా ఎక్కడికేనా వెడితే బాగుండేది. కానీ ఎక్కడికి వెడుతుంది? ఆ స్థలం ఏది?

o o o

కారు చప్పుడు విని ఉలికిపడింది లలిత.

కారు సరాసరి గారేజ్‌లోకి వెళ్ళింది. మమత తండ్రితో కబుర్లు చెప్తూ నవ్వుతూ లోపలికి వచ్చింది. ఇద్దరూ కలిసి టేబుల్ మీద పెట్టి ఉన్న ఫలహారం తిన్నారు.

"మధ్యాహ్నం భోజనానికి వచ్చినప్పుడు నీకొక ముఖ్యమైన సంగతి చెప్తాను బేబీ. ఇప్పుడు టైమ్ లేదు" అంటూ హడావిడిగా వెళ్ళిపోయాడతడు.

"మమత తన గదిలోకి వెళ్ళింది. రికార్డ్ మ్యూజిక్ వినిపిస్తోంది. పుస్తకాలు చదువుకుంటూ, పాటలు వింటూ ఆ గది వదిలి రాదు మమత—తండ్రి వచ్చేదాకా.

లలిత వంట చెయ్యటానికి కిచెన్‌లోకి వెళ్ళింది. కూరలు తీసిపెట్టింది.

"నేను కూరలు తరగనా మమ్మీ"

సమాధిలోంచి ప్రేయసి కోసం..

చూస్తున్నావా ప్రియా!
శిలమైన నా సమాధిని ....
ఏం చేయ్యమంటావ్?
పైన పారిజాతాలు కూడా
పడకుండా గాలి కెగిరిపోతున్నాయ్
పిచ్చి కుక్క ....
బహుశా నా లాటిదేనేమో
ఒక్కతే రాత్రంతా
నా మీద .... సింహాసనం మీద
రాజులా ఠీవిగా కూర్చుని
అరుస్తో వుంటుంది.
ఒంటినిండా బ్రహ్మజెముడు ముళ్లు
అవును .... నేనింకా లోపల
బతికే ఉన్నాను
పిచ్చి కుక్కతో బాటు
నీ చూపులకోసం .... అలాగే
భూమి పొరలకింద
మట్టిలో కల్సిపోతూ .... పోతూ ....
ఎముకల రంధ్రాలనిండా
నీ పేర్మిమనాటి గాలి బ్రమని
నింపుకుని ...
వాస్తావుకదూ!
పిచ్చికుక్క చచ్చేలోపోసారి.

తనికెళ్ళ భరణి

మమత గుమ్మంలో నిలబడి నవ్వుతోంది. లలిత ఆశ్చర్యంగా చూస్తూ ఉండి పోయింది. మమత కూరలూ, చాకు తీసి కెళ్ళి టేబుల్ మీద కూచుని తరగటం మొదలుపెట్టింది.

"ఇప్పుడు నేనూ, ఫ్రెండ్సూ కలసి ఒక ఇల్లు తీసుకున్నాం. వంట మేమే చేసుకుంటాం తెలుసా........"

మమత చెబుతున్న కబుర్లు లలిత తలకి ఎక్కటంలేదు. లలిత ఆశ్చర్యంలోంచి ఇంకా తేరుకోలేదు. ఇది మమతేనా అనుకుంటోంది.

"మనిద్దరం పిక్చర్ కి వెళదాం. మాటినీ పోకి వెడదాం మళ్ళీ నేను సాయంత్రం ట్రెయిన్ కి వెళ్ళిపోవాలి." అంది మమత.

కెరటం వెనక కెరటం వచ్చి తడిపి నట్లు మళ్ళీ ఆశ్చర్యం. ఈసారి త్వరగా తేరుకుని "మీ డాడీ వస్తారు ఆయనతో వెళ్ళు మమతా" అంది లలిత.

"నీకు నామీద కోపంకదూ-ఔను. తప్ప కుండా కోపం ఉంటుంది. నాకు ఇన్ని రోజులూ తెలీదు. ఆడది ఏమిటో! భార్యాభర్తల సంబంధాలు ఏమిటో! ఏమీ తెలీక నిన్ను దూరం చేసుకున్నాను. డాడీకి నేనంటే ప్రేమ అనుకున్నాను. నిన్నేంత బాధ పెట్టానో ఇప్పుడు ఊహించ గలుగుతున్నాను...."

ఎండిన నేలమీద వాన చినుకుల్లాగ ఎక్కడనించో సంతోషం తన ఆరిపోయిన మనసు మీద బిందువుల్లా రాలి ఇంకి పోతోంది. మాట్లాడలేక పోతోంది లలిత.

"డాడీతో వద్దు, మనిద్దరం వెడదాం రావూ...." మళ్ళీ అడిగింది మమత. మరిగి మరిగి నీళ్ళు పైకి ఎగసి మూతని తోసేసి నట్లు దుఃఖం మనసుని ఛేదించివచ్చి కళ్ళని తడిపేసింది.

మమత లేచి వచ్చి తల్లి చీరచెంగు తీసుకుని కళ్ళుతుడిచి, సిగ్గుపడుతున్న లలిత బుగ్గమీద ముద్దు పెట్టుకుంది.

o o o o

"హి ఈజ్ ది బ్రైటెస్ట్ బోయ్ ఇన్ ఆంధ్రప్రదేశ్. స్టేట్స్ వెళ్ళివచ్చాడు. నాలుగు వేలుజీతం. బాంబేలోఫ్లాట్ లో ఉంటున్నాడు. సాయంత్రం మనింటికి వస్తారు. నీకు తప్పకుండా నచ్చుతాడు. ఏ



"ఎర్రమల్లెలు"లో సాయిచంద్, రంగనాథ్, పుష్పకుమారి

సినిమాహీరోకి తీసిపోని పర్సనాలిటీ,కట్నం వద్దన్నారు. వాళ్ళకి చాదస్తాలులేవు. మీ ఇంటికి కావలసిన సామాను కారుతో సహా అన్నీ ఇస్తానన్నాను నేను...."

శేఖర్ భోజనం చేస్తూ మమతకి చెప్తున్నాడు.

"మీరే అన్నీ డిసైడ్ చేశారా డాడీ." నవ్వుతూ అంది మమత.

"అఫ్‌కోర్స్ నీకు అబ్బాయి నచ్చాలనుకో. అదిమాత్రం నీకే వదిలేశాను. ఐనా నీకు నచ్చుతడని నాకు తెలుసు." అతడి కళ్ళలో, గర్వం, సంతోషం. "మీరు అనవసరంగా శ్రమపడ్డారు డాడీ." స్పష్టంగా నవ్వుతూనే అంది మమత.

"నేను పెళ్ళి చేసుకోను డాడీ. చేసుకున్నా ఎరేంజ్డ్ మారేజ్ చేసుకోను." అంది. శేఖర్ కోపాన్ని అదుపులో పెట్టుకోలేక పోతున్నాడు. ఐనా నిగ్రహించుకుని "ఎందుకు పెళ్ళి చేసుకోవూ! ఈ సంబంధంలో నీకు నచ్చని విషయమేముంది.... ఎరేంజ్డ్ ఐతే మాత్రం లోటు ఉంటేకదా .... చూడకుండానే కాదనకు బేబీ". అన్నాడు.

"చూడ నవసరంలేదు డాడీ. డబ్బు మనుషులని తెలుస్తూనే ఉంది. డబ్బు మనుషులకి [illegible] తెలీదు. వాళ్ళకి జీవితపు విలువలు తెలియవు. వస్తువులు కొనగలరుకానీ ఆనందాన్ని అనుభవించటం తెలీదు వాళ్ళకి.

ఎరేంజ్డ్ మారేజ్ అనగానే నేను మన సంప్రదాయాన్ననుసరించి నడుస్తానను కుంటారు డాడీ. అంటే అత్తమామలు ఇల్‌ట్రీట్ చేసినా పడిఉంటానని, భర్త ఎంతటి వ్యసనపరుడైనా దాసోహమంటానని, తిండి తింటూ పిల్లల్ని కంటూ అట్లా ఉండలేను డాడీ నేను. అట్లాపడి ఉండాల్సిన అవసరంలేదు నాకు. నాకు ఇష్టమైతేనే, ఇష్టమైనంతమంది పిల్లల్నే కంటాను నేను. నా జాబ్‌లో పైకి వెళ్ళగల అవకాశాల్ని వదులుకోను నేను. నాకు సోషల్ సర్వీస్ చెయ్యాలనిపిస్తే కుటుంబ బంధాలు అడ్డురాకూడదు. వీటన్నిటికీ ఇష్టపడే వాడు దొరికితేనే నేను పెళ్ళి చేసుకుంటాను. అంతవరకూ ఎదురు చూస్తాను. లేకపోతే పెళ్ళి కాకపోయినా ఫరవా లేదు—" అంది.

మమత మొహంలో భావప్రకటనలో మార్పులేదు. అదేనవ్వు.

శేఖర్ తింటున్న కంచాన్ని విసురుగా తోసేశాడు. ఖళ్ళుమని చప్పుడైంది. చెయ్యి కడుక్కుని కారుఎక్కి వెళ్ళిపోయాడు.

లలిత నిశ్చేష్టురాలైంది. స్త్రీ మనసు భయంతో వణుకుతోంది.

"ఫరవాలేదు మమ్మీ. ఏం కాదు. నువ్వు భోజనం చేసి రా." అని మమత తన గదిలోకి వెళ్ళిపోయింది.

లలిత భోజనమైంది అనిపించుకున్నట్లు తిని, గన్నెలుసర్ది మమత గదిలోకి వెళ్ళింది. మమత ఏదో ఆలోచిస్తూ నవ్వింది.

కూతురి పక్కన కూర్చుంది లలిత. ఎన్నో మాట్లాడాలి, ఎన్నో చెప్పాలని ఆరాటం "భార్యాభర్తలుకలిసి ఆనందంగా బ్రతకలేక పోవటమంత దురదృష్టం వేరొకటిలేదు. కానీ పెళ్ళి చేసుకోను అంటే ఆ బ్రతుక్కి అర్థంలేదు బేబీ.

ఆడదానికి ఉద్యోగం ముఖ్యంకాదు. భర్త, పిల్లలూ! లోకంలో మగవాళ్ళంతా దుర్మార్గులు కారు." అంది.

"ఆ నీతులు ఈకాలానికి వర్తించవు మమ్మీ. ఆ సంప్రదాయానికి బూజుపట్టేసింది. ఆ ప్రకారం స్త్రీ జీవితానందం భర్త ప్రవర్తనమీద, దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి ఉంది. భర్త మంచివాడు కాక పోతే ఆ స్త్రీకి జీవితమంతా నరకమే.

మంచివాడంటే ఏమిటి? స్త్రీ స్వంత ఆలోచనా వ్యక్తిత్వం లేకుండా, భర్త ఆలోచన ప్రకారం. భర్తకి అనుగుణంగా ప్రవర్తిస్తేనే కాస్త సుఖంగా ఉంటోంది. చదువు, వ్యక్తిత్వం ఉన్న స్త్రీ ఈ నాటి వ్యవస్థలో సుఖపడలేక పోతోంది. తన శక్తికి మించిన పోరాటాన్ని సాగిస్తోంది. ఓడిపోతోంది. ఎందుకు,

పురుషుడి అహంకారం కారణం! పురుషుడు ఎక్కువ, స్త్రీ తక్కువ, అనే భావం బలంగా పాతుకు పోవటమే కారణం.

స్త్రీ ఇంకొకరి దయాదాక్షిణ్యాల మీద ఎందుకు ఆధారపడాలి!

తనజీవితం తను దిద్దుకోవాలి. తన ఆనందం తను సాధించుకోవాలి."

"కానీ ఎట్లాగ?" తల్లి కూతుర్ని ప్రశ్నించింది.

"అది ఒక పోరాటం. ఒక తపస్సు." మమత మొహంలో అదేనవ్వు, కళ్ళలో సరికొత్తగా చేరిన కాంతి. చూపులు భవిష్యత్తులో ఒక సుందరదృశ్యాన్ని చూస్తు న్నాయి. రెండు నిముషాలు మౌనాన్ని ఛేదిస్తూ "నువ్వెవరినైనా ప్రేమించావా మమతా." అని అడిగింది లలిత. కంఠంలో ఆర్ద్రతని నింపుతూ.

"ప్రేమించటం అంత తేలిక కాదు మమ్మీ. విశ్వాసపాత్రుడైన వ్యక్తి కావాలి. జీవితం పట్ల, ఇంకా అనేక ప్రాపంచిక విషయాల పట్ల ఇద్దరినమ్మకాలూ ఒకటి కావాలి. మీకాలంవాళ్ళ ప్రేమకథలు వింటే నవ్వు వస్తుంది. వయసులో శారీరికాకర్షణని ప్రేమగా భ్రమపడి పెళ్ళి చేసుకునేవారు.

తరవాత మనవ్యవస్థలో ఉన్న పురుషాధిక్యతని సహించలేక భర్తని చెడ్డవాడిగా; తాముత్యాగం చేసిన బాధా జీవులుగా ఊహించుకుని ఎవరికీ తృప్తి లేకుండా జీవిస్తున్నారు. ఆవిలువలు మారి పోవాలి.

"అంటే!"


"పురుషుడి ఆధిక్యతని అంగీకరించిన ఆ వ్యవస్థలో స్త్రీ సుఖపడటానికి అవకాశం లేదు. వ్యక్తిత్వాన్ని, ఆనందాన్ని కోరుకోవటం నేతి బీరకాయలోంచి నేతిని తియ్యటంలాంటిది. స్త్రీ సుఖపడాలంటే స్త్రీ పురుషులిద్దరూ సమానులే అనే ప్రాతిపదిక మీద మన వ్యవస్థ ఏర్పడాలి,

ఇన్నాళ్ళలాగ స్త్రీ ఇంట్లో తిని కోర్చోవటం సాగదు. తన వ్యక్తిత్వాన్ని, స్వతంత్రాన్ని ఆనందాన్ని రక్షించుకోవటంకోసం నిరంతరం శ్రమిస్తూ పోరాటం సాగించాలి.

పెళ్ళి, భర్తతప్ప స్త్రీకి గత్యంతరంలేదు అని నమ్మిననాళ్ళూ స్త్రీకి విముక్తి లేదు. స్త్రీకి పురుషుడెంత అవసరమో, పురుషుడికి స్త్రీ కూడా అంత అవసరం ఉంది.



పూర్ణోదయా మూవీ క్రియేషన్స్ "సీతాకోక చిలక" చిత్రంలో మురళి-అరుణ



"ఇల్లాలు" చిత్ర నిర్మాత బాబును సత్కరిస్తున్న లక్ష్మీచిత్ర హరికృష్ణ

స్త్రీకి శీలం ప్రాణంకంటె ఎక్కువ అని చెప్పి, సంఘం పురుషుడి తప్పుకి స్త్రీకి శిక్ష వేసినన్నాళ్ళూ స్త్రీకి విముక్తిలేదు, జీవితంలో సుఖపడే యోగంలేదు. స్త్రీ ఒక తల్లిగా భార్యగా మాత్రమే కాకుండా తను ఒక పరిపూర్ణ వ్యక్తిగా జీవించాలని కోరుకున్నప్పుడే, ఆపాత విలువలలోంచి బయటికి వస్తేనే సుఖపడగలదు....ధైర్యం కావాలి....అంతులేని ధైర్యం ఉండాలి."

ఈ విషయాలే మాట్లాడి మాట్లాడి సాయంత్రం వెళ్ళిపోయింది మమత.

సురక్షితమైన ఇల్లు వదిలి తుఫానులోకి నిబిడ గాడాంధకారంలోకి తన మమత వెళ్ళిపోయినట్లు బాధ, అనుభూతి లలితలో.

శేఖర్ ఇంటికి రాలేదు. వేళదాటి అతడెక్కడికి వెళ్ళాడు? ఏం చేస్తున్నాడో? ఆ పెళ్ళి వారికి క్షమార్పణ చెప్పుకోవాలి, అతడి అహంకారం దెబ్బతింది. ఏ అఘాయిత్యమూ చెయ్యడు కదా! అతడు ఇంటికి వస్తేబాగుండును.

మమత పెళ్ళి చేసుకుంటుందా ? లేదా? తను కోరుకున్నటువంటి పురుషుడు ఉంటాడా అని అడిగి నవ్వింది. ఏం చేస్తుందో! ఏమౌతుందో! ఇళ్ళు ఎందుకిట్లా కూలిపోతున్నాయి, కాలిపోతున్నాయి. కారణం ఎవరు ? లోపం ఎక్కడుంది ? సవరించేవారులేరా..?]

మమత చెప్పినదే సత్యమా ? స్త్రీ పరిపూర్ణ వ్యక్తిత్వం కోరుకుంటే....వివాహం తరవాతే వస్తుంది....శీలానికి ప్రాముఖ్యత నశిస్తుంది. జీవితానందమే ముఖ్యమౌతుంది. విలువలు మారిపోతాయి, ఐతే లోకం తలక్రిందులవుతుందా!

లలితకి భయం వేసింది. ఎదురుగా శేఖర్ నిలబడి ఉన్నాడు ఎప్పుడో వచ్చాడో! అతడి కళ్ళు ఎర్రగా ఉండి భయం కలిగిస్తున్నాయ్—పిడికిలి బిగించి ఉంది. కోపంతో ఊగిపోతూ

"దానికి నువ్వేం నేర్పించావ్ ! ఏం చెప్పావ్ ! నామాట కాదంది" అన్నాడు

తాగివచ్చాడని తెలిసిపోయింది. అతడికి తెలిసినమార్గం అదొకటే....జీవితాన్ని

...దుర్కొటానికి! లలితకి అసహ్యం వేసింది, తెగింపు వచ్చింది.

ఈలోకం ఏమీ ఐపోదు ఎన్ని అక్రమాల్ని ఘోరాలని చూసిందో ఇప్పటిదాకా!

అతడిని తిరస్కారంగా చూస్తూ అంది.

“దానికీ నేనేం నేర్పించలేదు, దానికి నేనేం నేర్పించగలను!

అదే నాకు నేర్పించి వెళ్ళింది. నాకళ్ళు తెరిపించి వెళ్ళింది.

అది నాలాగ ఏడుస్తూ బానిస బతుకు బ్రతకదు.

ఆడది అంటే మనిషే నన్న జ్ఞానం ఉన్నవాడినే భర్తగా ఎన్నుకుంటుంది.

అట్లాగ ప్రవర్తిస్తేనే కాపరం చేస్తుంది. నాలాగ కుక్కబ్రతుకు బ్రతకదు. నాది ప్రేమవివాహం అని చెప్పుకోవటం ప్రేమకే అవమానం.

జీవితంలో ఏం మిగిలింది, ఏంచేశానూ అంటే జవాబులు ఉండాలి

నేనేం చేశాను? ఎవరికోసం బ్రతికాను?

నాకోసం బ్రతలేదు.

మీకోసంమూకాదు మీకు నేనే అవసరం లేదు. కూతురి కోసమూకాదు. మరి ఎవరి కోసం! ఏడటంకోసమా!

ఇన్నాళ్ళూ నాశక్తిని, ఒర్పుని ఒకడి నిష్ప్రయోజనమైన అహాన్ని పోషించటానికి ధారపోశాను. తలుచుకుంటే ఇప్పుడు నాకే ఆశ్చర్యంగా ఉంది. అంతకంటే అనాధలకి సేవచేసినా నయమే. పిల్లలకి పాఠాలుచెప్పినా, భక్తిమార్గంలోపడినా మంచిదే. జీవితానికి సమాధానం దొరుకుతుంది. సమాధానం లేనిది ప్రేమించలేని మగవాడికి భార్య కావటం.

మమత ఎందుకు పెళ్ళి చేసుకోనంది? మీమాట కాదంది? అన్యోన్యత, అవగాహన ఉన్న తల్లిదండ్రుల్ని కలిగి ఉన్న పిల్లలెవ్వరూ అట్లాగ అనరు. మమత అట్లాగనటానికి కారణం తల్లిదండ్రుల జీవితంలో ఏర్పడిన అపశృతి.

అహంకారంతో నిండిన పురుషుడు తనకి ఆనందం ఇవ్వలేడని తెలుసుకుని వెళ్ళిపోయింది. తన ఆనందం తనే వెదుక్కోవాలని ఈ ఇల్లు విడిచి ప్రపంచంలోకి పోరాటం సాగించటానికి వెళ్ళిపోయింది.

బాధని, ఏడుపునీ నిగ్రహించుకుంటూ ఒక క్షణం ఆగింది లలిత.

శేఖర్ లలితనే చూస్తున్నాడు. అతడి గుప్పిడి పట్టు సడలిపోతోంది.

లలిత అతడిని తీక్షణంగా చూస్తూ అంది.

“చెప్పండి. నౌ ఆర్ నెవర్. నేనొక నిర్ణయానికి వచ్చేశాను. మీకు నేను కావాలో అక్కర్లేదో తేల్చి చెప్పెయ్యండి. భర్తననే అధికారంతో గాక హృదయమున్న మనిషిగా బ్రతకగలరో లేదో చెప్పండి. లేకపోతే వెళ్ళిపోతాను. ఎక్కడికి వెడతానో, ఏంచేస్తానో చెప్పడం అనవసరం. ఇన్నాళ్ళూ చేసిన తప్పుకి నిష్కృతి చేసుకుంటాను”

“వెళ్ళకు లలితా” అని అతడు ఒక్క మాట అంటే ఇరవై ఏళ్ళనుంచి పెరుగుతున్న తిరస్కారం తృటిలో కరిగిపోతుంది. లలిత అతడి మొహంలోకే చూస్తోంది.

అతడికి ఇంకా నమ్మకం కలగటంలేదు.

మమత తన అహంకారంమీద దెబ్బ కొట్టింది.

కానీ లలిత! పాతికేళ్ళనించీ పడి ఉన్న లలిత!

ఇంటిని విడిచి వెళుతుందంటే అతడు నమ్మలేకుండా ఉన్నాడు.

లలిత అతడినే చూస్తోంది. అతడి సమాధానం కోసం ఆగింది.


పురుషుడు ఇంకా అహంకారాన్ని వదలడా?

తను మానసికంగా పతనమై, భార్యాబిడ్డల్ని దుఃఖానికి గురిచేస్తూ, సుఖశాంతులకి దూరం చేస్తూ వివాహావ్యవస్థ విచ్ఛిత్తికి దారి తీస్తున్నాడు.

ఇప్పుడైనా తన అహంకారం వీడడా?

అతడి సమాధానం ఏమిటి?

లలిత అతడినే చూస్తోంది.



Edited & Published by V. Leelavathy Raghavaiah, at 1-8-4/1/1. Chikkadpalli, Hyderbad 20 & Printed by P. Ramakrishna at Raghava Printers, 1-8-4/1/1 Chikkadpalli, Hyderabad-500 020